*Issued on 14-6-61*

Volume. X

No. 5

2nd December, 1960
(Friday)
11th Agrahayana 1882 S.E.

# Andhra Pradesh Legislative Assembly Debates

## OFFICIAL REPORT

### Part II—Proceedings other than Questions and Answers

CONTENTS

| | Pages |
|---|---|
| Papers laid on the Table of the House .. | 224-225 |
| Amendments to the Madras Public Service Commission Regulations, 1950, as adapted in Andhra Pradesh | |
| Rules and Amendments made under Section 69 (i) of the Andra Pradesh Panchayat Samithis and Zilla Parishads Act, 1959 | |
| Rules made under clauses VI and VII of sub-section (4) of Section 126 of the Hyderabad Gram Panchayat Act, 1956. | |
| Presentation of the Third Report of the Committee on Subordinate Legislation. .. | 226 |
| Motion re: | |
| Extension of time for the presentation of the report of the Joint Select Committee on the Andhra Pradesh Village Panchayats Bill, 1959.—Adopted. | |
| Government Resolution: .. | 226-306 |
| re.: Allocation of waters of Krishna and Godavari Rivers (Discussion not concluded) | |

# THE
# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY
# DEBATES

[*Part II-Proceedings other than Questions and Answers*]

## OFFICIAL REPORT

---

*Fifth day of the Eleventh Session of the*

*Andhra Pradesh Legislative Assembly*

---

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

*Friday, the 2nd December, 1960*

The House met at Nine of the Clock

[*The Deputy Speaker in the Chair*]

QUESTIONS AND ANSWERS

(SEE PART I)

### PAPERS LAID ON THE TABLE OF THE HOUSE

*Amendments to the Madras Public Service Commission Regulations, 1950, as adapted in Andhra Pradesh*

**The Chief Minister (Sri D. Sanjivayya)* : Sir, I beg to lay on the Table:

(1) A copy of notification issued with G. O. Ms. No. 268, General Administration (Services-A) dated the 24th February, 1960, making an amendment to the Madras Public Service Commission Regulations, 1950, as adapted in Andhra Pradesh in accordance with clause (5) of Article 320 of the Constitution.

(2) A copy of Notification issued with G O.Ms. No. 1042, General Administration (Services-A), dated the 12th July, 1960, making an amendment to the Madras Public Service Commission Regulations, 1950, as adapted in Andhra Pradesh in accordance with clause (5) of Article 320 of the Constitution.

*The Deputy Speaker* . Papers laid on the Table.

*Rules and Amendments made under Section 69 (1) of the Andhra Pradesh Panchayat Samithis and Zilla Parishads Act, 1959*

**The Minister for Planning (Sri P. Ranga Reddy):* Sir, I beg to lay on the Table under sub-section (2) of section 69 of the Andhra Pradesh Panchayat Samithis and Zilla Parishads Act, 1959, a copy of the Rules and Amendments made in exercise of the powers conferred by sub-section (1) of section 69 of the said Act and notified in Rules Supplement to Part-1 of the Andhra Pradesh Gazette, dated the 14th April, 1960, 19th May, 1960, 9th June, 1960, 23rd June, 1960, 7th July, 1960, 1st September, 1960, 1st September, 1960, 15th September 1960, and in the Andhra Pradesh Gazette Rules Supplement to Part-1 Extraordinary dated the 1st July, 1960 and 22nd September, 1960.

*The Deputy Speaker* · Paper laid on the Table.

*Rules made under clauses (VI) and (VII) of sub-section (4) of section 126 of the Hyderabad Gram Panchayat Act, 1956.*

**Sri P. Ranga Reddy:* Sir, I beg to lay on the Table under sub-section (1) of section 126 of the Hyderabad Gram Panchayat Act, 1956, copies of the following Rules :

(i) The rules made in exercise of the powers conferred by clause (vi) of sub-section (4) of section 126 of the said Panchayat Act and notified in the Andhra Pradesh Gazette, Rules supplement to Part I, dated the 15th September 1960; and

(ii) The rules made in exercise of the powers conferred by clause (vii) of sub-section (4) of section 126 of the said Act and notified in the Andhra Pradesh Gazette, Rules Supplement to Part-I, dated the 11th August, 1960.

*The Deputy Speaker* : Papers laid on the Table.

*Presentation of the Third Report of the Committee on Subordinate Legislation*

**Sri R. Lakshminarasimha Dora (Tekkali)* · Sir, I beg to present to the House a copy of the Third Report of the Committee on Subordinate Legislation on the Madras Motor Vehicles Rules and Notifications.

*The Deputy Speaker :* Report presented to the House.

*Motion re : extension of time for the Presentation of the Report of the Joint Select Committee on the Andhra Pradesh Village Panchayats Bill, 1959*

**Sri P. Ranga Reddy* · Sir, I beg to move :

"That the time for the presentation of the Report of the Joint Select Committee on the Andhra Pradesh Village Panchayats Bill, 1959, be further extended upto 31st March, 1961."

*The Deputy Speaker :* The question is :

"That the time for the presentation of the report of the Joint Select Committee on the Andhra Pradesh Village Panchayats Bill, 1959, be further extended upto 31st March, 1961."

The motion was adopted.

## GOVERNMENT RESOLUTION

*re : Allocation of Waters of Krishna and Godavari Rivers*

*The Deputy Speaker* . Mr. Sundarayya will now continue his Speech.

*శ్రీ బసవ మానయ్య (అంధోల్) : అధ్యక్షా, ఈ రోజున Questions, answers సప్లై చేయబడలేదు. కారణమేమిటో తెలుపుతారాండి ?

డెప్యూటీ స్పీకర్ : నిన్న స్పీకరుగారు ఎసెంబ్లీలో announce చేసి వెళ్ళినారు.

*శ్రీ పి. సుందరయ్య : అధ్యక్షా, నిన్నటి నా ఉపన్యాసంలో "భాగీరథి" పత్రికలో వ్యాసం వ్రాసినది ఘోష్‌గారు అని చెప్పినాను. కాని అది. పొర

పాటు. ఆ వ్యాసం వ్రాసినవారు డి. మెహతాగారు అందుచేత నిన్నటి నా ఉపన్యాసంలో ఈ corrections carry out చేయమని కోర్తున్నాను.

నిన్న మన సమావేశం పూర్తయేప్పటికి ఏరీతిగా మైసూరు, మహారాష్ట్ర ప్రభుత్వాలయొక్క వాదనలు సరియైనవికావో, అసలు వారు దీనికంతకూ కీలకమైనటువంటి, ఆయా ప్రాంతాలలో ఆయా నదీజలాలు పారుదల అగుటకు ఎక్కువ ఉపయోగకరమైనటువంటి, లాభసాటిగా ఉండేసూత్రాన్ని దృష్టిలో నుంచుకోకుండానే, దానికికావలసిన facts కూడా ఇవ్వకుండానే వారివాదనలు చేసినసంగతి మనవిచేశాను. అందుచేత మనకు international చట్టప్రకారం కానివ్వండి, మన ఆంధ్రప్రాంతంలో ఉన్నటువంటి నీటిపారుదలనుబట్టి కానివ్వండి, సాగుఅయ్యే భూమిదృష్ట్యా చూసుకొన్నప్పటికి కూడా అది నూటికి 60 పాళ్ళు అని సుమారుగా అంచనా వేస్తున్నాము మనకు వాళ్ళు ఇస్తున్నటువంటి నీళ్ళు నూటికి 56 పాళ్ళు మాత్రమే అయి ఉంది, కాబట్టి మనకు అదనంగా ఇచ్చినదేమీ లేదనే వాదనను తెలియచేశాను. అయితే మైసూరు, మహారాష్ట్ర ప్రభుత్వాలు ఇంకొక వాదన చేశారు. వీరు 1951 ఒడంబడికలో ఈ కృష్ణా - గోదావరి నదులలో ప్రవహించే నీటి ప్రమాణము తక్కువ అంచనా వేసినారు అని ఇంకొక వాదనకూడా చేస్తున్నారు. ఆ విధంగా తక్కువ అంచనా వేయబడి మాకు రావలసిన నీరుకూడా రావడం లేదని చెప్పి వారు కొన్ని లెక్కలు చూపించారు. దానిలో ప్రధానముగా వారు ఆ లెక్కలు తీసుకొన్నప్పుడు ఇంకొక కొత్త formula adopt చేశారు. దాని ప్రకారం మద్రాస్ ఇంజనీర్లు చెప్పిన రీతిగా నూటికి 8 పాళ్ళు అదనంగా వస్తుందని చెప్పారు. ఆ విషయం మంత్రిగారే చెప్పారు. మన ఇంజనీరుకూడా ఒక సంవత్సరము వరకు experiment చేసి చెప్పారు. అదికూడా కొద్ది మోతాదులో experiment చేసి దానిని ఆధారంగా తీసుకొని formula కట్టడము సరియైనది కాదు. తరువాత మనం హైదరాబాదులో చేసినటువంటి ప్రయోగాలవల్ల ఆ formula సరియైనది కాదని తేలింది. అందుచేత నేనావిషయంలో ఎక్కువ లోతుగా పోవడంలేదు కాని మేము పైన వ్యవసాయచేస్తే భూములకు నీరు పారినా, ఆనీరు కొంత ఆవిరిఅయినా, కొంతనీరు కొంత భూమిలోనే ఇంకి మరల నదిలోకే వస్తుంది. కాబట్టి అదికూడా నీటిని ఇంకా అదనంగా పెంచుతుంది అన్నారు. అప్పుడు అది నూటికి ఒక దశలో నూటికి 40 పాళ్లు ఔతుందన్నారు, ఒకదశలో 25 పాళ్లు ఔతుందన్నారు. ఆఖరుకు కాగితంమీద పెట్టేటప్పటికి నూటికి 15 పాళ్ళయినా అదనముగా ఉంటుంది. అదనంగా వచ్చినదానిని క్రిందనున్నటువంటి మీరుపయోగించుకో

గలరు కాబట్టి దానిని ఆ దామాషాను మీకు తగ్గించి ఆ దామాషాను మాకు ఎక్కువ చేయాలని వారు అడుగుతున్నారు దానికికూడ మన ప్రభుత్వం మన ఇంజనీర్లు చెప్పినది సరియైనదేనని చెప్పవలసిఉంటుంది అసలు ఆ ప్రాజెక్టులన్నీ కట్టిన తరువాత నీరు 15 ఏండ్లు 20 ఏండ్లు పారుతూ ఉండేటప్పుడు ఎంతనీరు అదనంగా దీనిక్రింద వస్తుంది? దానినిబట్టి అపుడు కావాలంటే దానిని adjust చేసుకుంటాము కాని అది నూటికి 40 పాళ్ళనుంచి 15 పాళ్ళకు వచ్చింది 15 నుంచి 5 కి వస్తుందో లేకుంటే అసలు రాకుండా పోతుందో? అవన్నీ దృష్టిలో పెట్టుకొని అంచనా వేసుకోకుండా ఏదో 15 పాళ్ళయినా ఉంటుంది అని ఉజ్జాయింపులువేసి ప్రాజెక్టులు కట్టుకోవడమనేది న్యాయం కాదని కూడా మనము చెప్తున్నాము అంతేకాదు మన ప్రాజెక్టులు ఇదివరకు కట్టేటపుడు 86 సంవత్సరములు తక్కువ కాకుండా ఇంతనీరు గ్యారంటీగా పారుతుందని ఈ ప్రాజెక్టులను sanction చేస్తూ రావడం జరిగింది

ఇప్పుడు మైసూరు, మహారాష్ట్ర ప్రభుత్వాలు చెప్పేది ఏమిటంటే, వంద ఏళ్లలో 75 సంవత్సరాల నీరు ఎంతవస్తుందో చూస్తాము, దానిని ఆధారంగా చేసుకొని ప్రాజెక్టులు ఈ కేంద్ర జలవిద్యుచ్ఛక్తి సంఘము, Planning Commission అంగీకరిస్తున్నారు. కాబట్టి నూరుఏళ్లలో 86 ఏళ్ల పాలు తీసుకొని లెక్కకూడా, 100 ఏళ్లలో 75 సంవత్సరాలకు ఎంత పారుతుందో ఆ నీటిని తీసుకొని పంచాలి అని అంటున్నారు. అంతేకాదు, మైసూరు ప్రభుత్వము ఇంకొక వాదన కూడా తెస్తున్నది. నూరుపళ్ళలో 75 సంవత్సరాలు guarantee గా పారినందుకు Planning Commission ఆమోదించింది, మీరు 86 ఏళ్లు ఎందుకు గట్టిగా తీసుకొంటున్నారు, అసలు 4 ఏళ్ళకు, 3 ఏళ్లకు ఒక సంవత్సరం పండకపోయినా, అవసరమైతే నూరుఏళ్లలో 50 ఎళ్ల dependability తీసుకొని లెక్కకట్టినా కూడా నష్టంలేదు, ఒక సంవత్సరం పండక పోయినాకూడా, ఇంకొక సంవత్సరం పండేటట్లు ఉంటే కొంతకు కొంత ఉపయోగమే కదా అని వాదిస్తున్నారు, అది ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వముతో దెబ్బలాడవలసిన విషయంకాదు. ప్రాజెక్టులు కట్టేటప్పుడు నూరుసంవత్సరాలలో 86 సంవత్సరాలకు ఇంతనీరు ఉంటేనే దానికి తగిన మోతాదున ప్రాజెక్టుకు ఆమోదిస్తామని దానికి కావలసిన డబ్బు ఇస్తామని కేంద్రప్రభుత్వము ఎందుకని అంటుంది. ఒక సంవత్సర పండకపోయినా, ఇంకొక సంవత్సరం పండేటట్లు చేయాలి, అందుచేత 50 percent dependability పెడుతూ మీరు ప్రాజెక్టులు నిర్ధారణ చేయండి, దాంట్లో లాభముగాని నష్టంగాని చూచుకోకండి, ఎందు కంటె ప్రజలకు నీరు కావాలి, నష్టమైనాసరే కేంద్రప్రభుత్వము డబ్బుపెట్టి

కట్టాలని వాళ్ళను అంగీకరింపజేస్తే మాకు మటుకు ఎటువంటి అభ్యంతరంలేదు 1951 ఒడంబడిక ప్రకారం అంగీకరించిన నీటిని మనకు ఏమీ తగ్గకుండా, ఆ నీటిని నూటికి 75 పాళ్లు dependability పెట్టుకొని కొత్త ప్రాజెక్టులు కట్టుకొంటామా లేక 50 పెట్టుకొని అదనపు ప్రాజెక్టులు కట్టుకొంటామా అనేది వదలివేసి 50 percent మాత్రమే dependability పెట్టుకొని కేంద్రప్రభుత్వం డబ్బు ఇస్తే వాళ్ళు కట్టుకొని, మనకు ఆ ఒడంబడిక ప్రకారం రావలసిన నీరు ఇచ్చేసిన తరువాత మిగిలిననీటిని reservoirs లో పెట్టుకొనేదానికి మాకేమి అభ్యంతరం ఉండకూడదు అది కేంద్ర ప్రభుత్వాన్ని అడిగితే మంచిదిగాని, మనతో దెబ్బలాడి మన ప్రాజెక్టులకు నష్టంకలిగేరీతిగా "మేము పైన ప్రాజెక్టులు కట్టుకొంటాము, ఆ దామాషాప్రకారం మీరు తగ్గించుకోవాలి" అనడంమాత్రం న్యాయం కాదని వాళ్ళకు చెప్పవలసియుంటుంది 1951 ఒడంబడికలో కూడా ఆ రోజున మనకు ఇచ్చిననీరు కూడా అది న్యాయంగా ఇచ్చినారు తప్పితే అత్యధికంగా ఇచ్చిన దేమీలేదని రూఢి అవుతుంది అయితే ఇప్పుడు మైసూరు ప్రభుత్వమువాళ్లు 1951 లో మేము కోరింది అంతా ఇవ్వలేదు కాబట్టి ఆ నీరు అదనంగా ఇవ్వాలని పట్టుపడుతున్నారు. 1951 ఒడంబడిక వస్తే మాకు కొంచెము అదనంగా ఇవ్వండి, మాకు కొన్ని ఇబ్బందులు ఉన్నాయని, లేదా మాకు చాలా అన్యాయం జరిగింది, మా హక్కును ఎవరో బలవంతంగా తీసివేశారు, అందుచేత దానిని రద్దుచేయాలనే రకంగా వారు రావడం, ఆ వచ్చేదాని కోసం, మరల ఒకరకంగా బేరం చేయడం జరుగుతున్నది, ఎంత ఎక్కువగా అడిగితే ఆఖరుకు వెయ్యిశతకోటి ఘనపుటడుగులు అడిగితే కనీసం వంద అయినా ఇవ్వకుండాపోతారా కేంద్ర ప్రభుత్వం అని ఈ రీతిగా ప్రభుత్వాల మధ్య చర్చించుకొనడం న్యాయం కాదు. ఎందుకంటే వాళ్ళు కోరిన కోర్కెలు దానివలన వచ్చేనష్టాలు మనం గనుక జాగ్రత్తగా పరిశీలిస్తే, అసలు అటువంటి కోర్కెలు ఏ బాధ్యతాయుత ప్రభుత్వమైనా, ఏ బాధ్యతాయుత ప్రజా సేవకులైనా బాధ్యతతో కూడి పనులుచేసే ఏ సంస్థ అయినాగాని అటువంటి కోర్కెలు కోరడం న్యాయమా అనేది ఆలోచించవలసిందిగా వారిని నేను వినయపూర్వకముగా కోరుతున్నాను. ఇప్పుడు కృష్ణా నీటిని వాళ్ళు కోరేది చూడండి. మహారాష్ట్రీ వాళ్ళు ఏమో 675 శ ఘ. అ. నీరు కావాలని అంటున్నారు. మైసూరు ప్రభుత్వము ఏమో 1250 శ.ఘ.అ. కావాలని అంటున్నారు. ఈ రెండు కలిపితే 1925 శ. ఘ. అ. నీరు అవుతుంది. అసలు మన లెక్కల ప్రకారం కృష్ణలో 1750 శ.ఘ.అ. నీరే ఉంటే, వీరిద్దరు 1925 శ.ఘ.అ. నీరు కోరడం అంటె అర్థం ఏమిటి ? అయితే 1720 శ. ఘ. అ. నీరే ఉన్నదనే లెక్క ప్రకారమైతే, మేము 1250 కోరము, 657 కోరుతామని మైసూరు ప్రభు

త్వమువారు అంటున్నారు. పోనీ, 1750 శ. ఘ. అ. లను దృష్టిలో పెట్టుకొని అడిగితే, 657 మైసూరుకు, 675 మహారాష్ట్రకు ఈ రెండూ కలిపితె 1332 శ. ఘ. అ నీరు అవుతుంది ఇంతనీరు పోతే, ఇక ఆంధ్రప్రభుత్వానికి మిగిలేది 418 శ. ఘ అ మాత్రమే ఉంటుంది దానికి ఇదివరకే బెజవాడనుంచి వంద సంవత్సరాలుగా పారుతున్న కృష్ణా కాలువలో 200 శ. ఘ. అ నీరు పోతుంది. అదే రకంగా ఇదివరకే కర్నూలు-కడప canal క్రింద రాజోలిబండ క్రింద, తుంగభద్ర ఎగువ కాలవ వీటిక్రింద పారుతున్న నీరు పోతుంది ఏదో మూసీ నదివంటి చిన్నచిన్నవాటిమిద తప్పితే మిగిలినవాటిలో ఒక చుక్కకూడా మాకు దక్కదు దాని అర్థమేమిటంటె, వారు demand మనం అంగీకరిస్తే, ఇప్పుడు కట్టుతున్న శ్రీశైలం ప్రాజెక్టుకు ఖర్చుపెడుతున్న 40 కోట్లను వదలి వేసుకొని, దానిని మానుకోవాలి, నాగార్జునసాగర్‌ను మానుకోవాలి, తుంగభద్ర ఎగువకాలవ మానుకోవాలి అంతేకాదు 1951 ఒడంబడిక ప్రకారం, హైదరాబాదు ప్రభుత్వము తుంగభద్ర ఎడమ కాలవక్రింద గద్వాల, ఆలంపూర్ తాలూకాలో లక్ష 50 వేలు, లేక రెండు లక్షల ఎకరాలు కావడానికి నీరు ఏర్పాటు చేసినారు. కాని States Reorganisation వచ్చినప్పుడు, ఆ కాగితాలు ఏమికూడ ఇక్కడలేకుండా మైసూరు ప్రభుత్వానికి తీసుకొని పోయారు. అది ఏరీతిగా సాధ్యమైందో ఆశ్చర్యమవుతుంది. దానికోసం 4, 5 ఏళ్ళు క్రిందమీద పడితే, ఆఖరుకు ఆ కాగితాలు వచ్చాయి. ఇప్పుడు వారి వాదన ఏమిటంటే, ఇదివరకు మాకు నీరు తక్కువ ఇచ్చారు కాబట్టి, మేము ఆలంపూర్, గద్వాలకు నీరు ఇవ్వము. అంతేకాదు Upper Krishna, భీమా ప్రాజెక్టులక్రింద మహబూబ్‌నగర్ జిల్లాలో 2, 3, తాలూకాలకు మరొక లక్ష ఏభై వేలు, లేక 2 లక్షల ఎకరాలకు నీరు కావలసి యున్నదన్నమాట. ఆ ప్రాజెక్టులు నిర్మించుకొనేటప్పుడు, plan వేసేటప్పుడు, అంగీకరించింది. కాని ఇప్పుడు మా ప్రాంతములోనే మేము ఉపయోగించుకొంటాము; కాబట్టి మహబూబ్‌నగర్ జిల్లాకు ఏమీ ఇవ్వము అంటున్నారు. వీళ్ళకోరిక అంగీకరిస్తే, మహబూబ్‌నగర్ జిల్లాలో ఆలంపూర్, గద్వాల, నారాయణపేట ఇంకా 2, 3 తాలూకాలలో అసలు ఏమాత్రము సాగుకు వీలులేకుండాపోతుంది. వారికి ఇంకొక నీటి ఆధారంకూడా లేదు. కనుక తుంగభద్ర ఎగువకాలవ మానుకోవాలి, శ్రీశైలం క్రింద కడప, కర్నూలు జిల్లాలలో సాగు అయ్యే 6 లక్షల ఎకరాలు, కృష్ణా-పెన్నార్ కాలవలక్రింద సాగు అవుతున్నటువంటిది ఖోస్లా కమిటి రిపోర్టులో సూచించినదంతా శాశ్వతంగా వదులుకోవాలి. అసలు నాగార్జునసాగర్ కూడా ఆపుచేసుకోవాలి. ఇదంతా వాళ్ళు ఎందుకు అంటున్నారు, దేనికోసం. ఇది న్యాయంగా ఉన్నదా అని చెపుతే కాదు, కాదు, నాగార్జునసాగర్ ఏదో

మొదలుపెట్టారు కాబట్టి దానిని పూర్తిచేయండి కాని శ్రీశైలం కట్టకూడదు, K. C Canal మొదటిదశ పూర్తిచేశారు కాబట్టి అంతటితో సంతృప్తి చెందండి, రెండవదశ వద్దు అని ఈ రకమైన వాదనలు తేవడం, ఇది వివిధ రాష్ట్రాలమధ్య సామరస్యంగా సర్దుబాటు చేసుకొనేదానికి మార్గమని, పైగా మా హక్కు అని అంటున్నారు ఒక పర్యాయం ఒడంబడిక చేసుకొనిన తరువాత హక్కు ఎక్కడనుంచి వస్తుంది. అందుచేత మైసూరు ప్రభుత్వము కోరేటటువంటి కోరిక గొంతెమ్మ కోరికతప్ప మరేమి కాదు. అందుచేత మైసూరు ప్రభుత్వము అడుగుతున్న గొంతెమ్మకోరిక ఎంత ఉన్నదో చూడండి. అదేరకంగా మహారాష్ట్ర ప్రభుత్వము 675 శ. కో. ఘ అడుగుల నీరు అనగా అదనంగా 275 శ.కో.ఘ అడుగుల నీరు యివ్వమంటున్నారు. ఆంధ్రులు ఉదారులు కాబట్టి విద్యుచ్ఛక్తితో lift irrigation చేసుకొని మహారాష్ట్రకు 275 శ కో. ఘ. అడుగులు యివ్వగలిగితే అప్పుడు వారికి 675 శ. కో. ఘ. అడుగులునీరు అవుతుంది. కాని వారిదేశంలో పడిన వర్షం అంతా వారు ఆపు చేసుకొన్నా 400 శ కో. ఘ అడుగుల నీరుకన్న ఎక్కువలేదని ఇంజనీర్సు చెబుతున్నారు. అటువంటప్పుడు మనం 1951 లో చేసుకొన్న ఒడంబడిక ప్రకారం ప్రాజెక్ట్సు నిర్మాణం చేసుకొంటుంటే వారు అడ్డు వస్తున్నారు. మైసూరు శాసనసభ ఏమి తీర్మానం చేసింది · ఆంధ్రులు నిర్మాణంచేసే నాగార్జున సాగర్ ఆపుచేయాలి, తుంగభద్ర ఎగువకాలవ పని ఆపుచేయాలి, శ్రీశైలం ఆపుచేయాలి అని వారు అంటున్నారు ఇదివరకు చేసుకొన్న ఒడంబడిక ప్రకారం కట్టుకొంటున్న ప్రాజెక్ట్సును ఆపుచేయాలని బాధ్యతగల ఒక శాసనసభ యీ విధంగా తీర్మానం చేయడం ఆశ్చర్యంగా ఉంది. పోనీ వారికి అదనంగా నీరు కావాలన్నట్లయితే, 1951 లో శాంక్షన్ చేసిన ప్రాజెక్ట్సు అన్ని,-అప్పర్ కృష్ణా గానీ, భీమాగాని, కోయినాగాని, మాలప్రభగాని, గటప్రభగాని—కడుతున్నారా అంటే, యివన్ని పూర్తిచేయుటకు యింకొక 25 ఏళ్ళకంటె తక్కువ పడుతుందా అని అడుగుతున్నాను ఈలోగా ఆంధ్రులు ప్రాజెక్ట్సు కట్టుకుంటే 30 ఏళ్ళ తరువాత వారికి నీరు ఉండదుకాబట్టి ఆంధ్రులు కట్టుకొనే ప్రాజెక్ట్సును ఆపివేయమనడం ఏమి న్యాయం ? ఆ నీటిని వారు వాడుకొనకుండా, మనకు అడ్డంరావడం తప్పితే యింకొకటి లేదు. వారికి నిర్ణయించిన పరిమితిలో వారు ప్రాజెక్ట్సు కట్టుకుంటే, తరువాతవారికి నీరు అదనంగా ఎట్లావస్తుంది అని అడుగుతున్నాను. ఈ రోజున శాస్త్రవిజ్ఞానము బ్రహ్మాండంగా పెరుగుతోంది. ఇంకొక 25 ఏళ్ళకు ఏమి జరుగుతుందో తెలియదు, వర్షము ఎక్కడ కావాలంటే అక్కడ కురిపించడానికి experiments జరుగుతున్నాయి. International గా అమెరికాలో ముఖ్యంగా experiments చేసి వర్షాన్ని ఎక్కడ

కావాలంటే అక్కడ కురిపిస్తున్నారు తరువాత యింకొక ప్రాంతంలో కురవ వలసిన వర్షాన్ని ముందుగానే యింకొక ప్రాంతంవారు కురిపించుకొంటున్నందు వల్ల వారికి నష్టం వస్తోందని కోర్టులో కేసులు తీర్పులుకూడ నడుస్తున్నాయి ఒక ప్రదేశంలో కురిసే వర్షాన్ని యింకొక ప్రదేశంలో ముందుగా కురిపించు కొని తరువాతవారికి లేకుండాచేయడం—ఆ హక్కు ఎంతవరకు ఉన్నది, ఎంత వరకు లేదు, అనేదానిమీద పెద్ద తర్కవితర్కాలు జరుగుతున్నాయి. అటు వంటి పరిస్థితులలో 25 సంవత్సరముల తరువాత ఏమవుతుంది అనేదానికంటె యిప్పుడు ఉన్న నీరు సర్దుకుంటే తరువాత చూచుకొనవచ్చును నేను వేళాకోళం కొరకు చెప్పుటలేదు అమెరికాలోని పరిస్థితులు చూస్తుంటే, యింకా 25 ఏళ్ళ తరువాత వర్షాలుకురిపించే శక్తి రావచ్చును కాని ఈలోగా ఉన్ననీరును వృధాగా సముద్రంలోకి పోనివ్వడమెందుకు ? అసలు మైసూరు రాష్ట్రంలో పడుతున్న వర్షపునీటిని పూర్తిగా వినియోగించుకొనుటకు వారు ఆలోచించ కుండా మన ప్రాజెక్టులను ఆపివేయమంటున్నారు ఈరోజున పశ్చిమకనుమలు, అరేబియా సముద్రతీరం మధ్యనఉన్న భూమి చాల తక్కువ అయినా, అక్కడ మైసూరు ప్రాంతంలో కొండలలో ఎంతవర్షం పడుతున్నదో, ఎంతనీరు అరే బియా సముద్రంలోకి పోతున్నదో లెక్కలు తయారుచేసి యివ్వమని ప్రభు త్వాన్ని అడిగితే యిచ్చారు. ఆ లెక్కలనుబట్టి మైసూరు రాష్ట్రంలోని పశ్చిమ కనుమలు, అరేబియాసముద్రం మధ్యనఉన్న భూభాగం (8,600 చ మై) కర్నూలుజిల్లా కంటె తక్కువ కాని అక్కడపడిన వర్షపునీరు 1735 శ. కో. ఘ. అడుగులు. అంటే మొత్తం కృష్ణానదిలో తూర్పున సముద్రంలోకి వెళ్ళి పడేది ఎంత **dependable** నీరు ఉన్నదో అంతనీరు మైసూరు ప్రాంతంలో పడ మటి వైపు అరేబియా సముద్రంలో పడుతున్నది. అంటే ఒక కృష్ణానది తూర్పుదిశకు ప్రవహిస్తుంటే ఇంకో కృష్ణానది అరేబియా సముద్రములో పడుతున్నది ఆ నీటిలో పదిపాళ్లో, ఇరవైపాళ్లో మైసూరు ప్రాంతంలో తూర్పు దిశగా మళ్ళించేందుకు టన్నెల్స్ తవ్వాలో, ఏమి చేయాలో పరిశోధనలు జరిపి ఆ నీటిని వినియోగించేందుకు ప్రయత్నించాలి. ఆధునిక శాస్త్రవిజ్ఞానం యింకా ఎక్కువ అభివృద్ధి చెందుతున్నప్పుడు కొండలలో అవ సరమైతే 50 మైళ్ళ టన్నల్స్ త్రవ్వుట కష్టంకాకపోవచ్చును అటువంటి దేమీ చేయకుండా "మేము ఎప్పుడో 30, 40 ఏళ్ళకు ప్రాజెక్టులు కట్టు కొంటాము, మాయిష్టము, ముందుమాకు నీరు యివ్వాలి, మీరు ఉపయోగించ కూడదు" అనడం "అమ్మ పెట్టాపెట్టదు, అడుక్కు తినానివ్వదు" అని చెప్పి నట్లుగా ఉన్నది. అంతకంటె నాకేమీ అందులో సవ్యమైనకోరిక కనపడుటలేదు.

మహారాష్ట్ర ప్రాంతంలోకూడ అటు కొండలమీదపడి అరేబియా సముద్రంలోకి పోతున్ననీరు 7,265 శ. కో. ఘ. అడుగులనీరు ఉన్నదని మన ఇంజనీర్సు లెక్కకట్టి ప్రభుత్వంద్వారా యిచ్చిన లెక్కలు ఉన్నవి అంటే గోదావరి మీద 2500 శ ఘ అ. ల dependable water ఉన్నదని అంచనా అంటే ఒక గోదావరి యిటు తూర్పుదిశను ప్రవహిస్తుంటే, యింకొక గోదావరినది అరేబియా సముద్రములో పడుతున్నది. దీనిలో ఏ పదిపాళ్లో ఇటు divert చేయుటకు వీలున్నదేమో, ఆ సమస్యను ఆలోచించుటలేదు. అది లేకుండ, తమ రాష్ట్రంలో కరువు ప్రాంతాలు ఉన్నవని, వ్యవసాయం చేసుకోవాలని, అంత భూమి ఉన్నదని, యింత భూమి ఉన్నదని దానికోసం నీరు వదిలిపెట్టి పోవాలని చెప్పడం ఏమాత్రం సవ్యమైన కోరికకాదు. అంతేకాదు, వారు యింకొక వాదన తెస్తున్నారు మహారాష్ట్ర ప్రభుత్వంవారు తమకు విద్యుచ్ఛక్తి కావాలని అందుకు 67½ శ కో. ఘ అ. నీరు యిస్తే అది చాలదు, 123 శ కో. ఘ, అడుగులు కావాలని అడుగుతున్నారు అనగా దాదాపు యింకొక 60 శ. కో ఘ. అడుగుల నీరు కావాలని అడుగుతున్నారు. వారి మెమోరాండాలు చూస్తే మహారాష్ట్రంలోని రైతాంగంకోసం కరువు ప్రాంతాలను సాగులోకి తేవాలని అడిగేదానికన్న, విద్యుచ్ఛక్తి కొరకు నీరు కావాలనే వాదన తెస్తున్నారు. ఆధునిక శాస్త్ర విజ్ఞానం అభివృద్ధి చెందుతున్న ఈ 1960 లో ఆటమ్ శక్తి ద్వారా, అనేక యితర రకాలుగా విద్యుచ్ఛక్తిని ఉత్పత్తి చేయుటకు ప్రయత్నం చేస్తుంటే, అటువంటివి ఆలోచించకుండ తమకు విద్యుచ్ఛక్తి కోసం కోయినాలో యింకా 60 శ. కో. ఘ. అ. ల నీరు కావాలని అడగడం న్యాయం కాదు. అది చాల అన్యాయమైన కోరిక, మన దేశ సంపదను దుర్వినియోగం చేయుటతప్ప యింకొకటికాదు. అసలు నాకు చాల ఆశ్చర్యంగా ఉన్నది. 1951 లో కోయినాకు 67½ శ. కో. ఘ. అడుగుల నీరు divert చేయుటకు మన ఇంజనీర్సు (ఆ రోజున మద్రాసు ప్రభుత్వంలో) ఎందుకు ఒప్పుకొన్నారో నాకు అర్థం కావడంలేదు. హైదరాబాదు ప్రభుత్వం, బొంబాయి ప్రభుత్వం కూడ, ప్రజల దృష్టితో చూస్తే ఆ రకంగా ఎందుకు ఆలోచించాలో అర్థము కాదు. పోనీ కేంద్ర ప్రభుత్వం అయినా దేశంయొక్క సంపదను ఏదో ఒక రాష్ట్రపు తాత్కాలిక లాభాలకోసం వినియోగం కాకుండా చేయుటకు ఆలోచించిందా ? విద్యుచ్ఛక్తికోసం 67½ నీటిని divert చేయుట తప్పు అని అడ్డు పెట్టిందా, లేదు. వెనుకటి హైదరాబాదు ప్రభుత్వపు చీఫ్ ఇంజనీర్ నవాబ్ జైనియార్ జంగ్ గారు పత్రికలలో ప్రకటన చేశారు.

హైదరాబాదు ప్రభుత్వములో చీఫ్ ఇంజనీర్ గా ఉన్నటువంటి నవాబ్ యార్ జంగ్ గారు మొన్న పత్రికలలో ఒక ప్రకటన చేశారు. "ఆనాడు మేము

కోయినా ప్రాజెక్టుకు వ్యతిరేకించాము. కోయినాకు నీరు ఇవ్వడం సరైనది కాదు మీకు విద్యుచ్ఛక్తికి నీరు కావాలంటే మా తుంగభద్రనుండి ఇస్తాము' అని కూడా చెప్పాము" అని వారు ప్రకటించారు ఆ విధంగా వారు గట్టిగా చెప్పినప్పటికీ, ఆఖరుకు గాడ్గిల్ గారు ఇరిగేషన్ మంత్రిగా ఉండి పట్టుపట్టి చేయటము చూస్తే-బహుశా బొంబాయి ప్రభుత్వము మన ఇంజనీర్సుతోను మన ప్రభుత్వ ప్రతినిధులతోను "మా నీరును మేము ఎట్లా చేసుకొంటే మీకెందుకు? మీ రడిగిన నీరు, మీకు కావలసిననీరు మీకు ఇచ్చాము మాకు సంబంధించిన నీరు తీసుకుపోయి మేం అరేబియా సముద్రంలో పోసుకొంటాము లేదా ఇరిగేషన్ కొరకు వాడుకొంటాము, లేదా మా నెత్తిన పోసుకొంటాము, మీ కెందుకు?" అని చెప్పినట్లు నాకు తెలుస్తోంది.

పబ్లిక్ వర్క్సు శాఖమంత్రి (శ్రీ ఎ. సత్యనారాయణరాజు) నేను ఒక విషయం చెప్పటం ఉచితమని భావిస్తున్నాను బొంబాయి, హైదరాబాదు, మద్రాసు ప్రభుత్వముల మధ్యఒడంబడిక జరిగినపుడు, ఆనాడు కోయినా నీటిని అరేబియా సముద్రములోకి విడిచిపెట్టమని ఏదైతే ప్రపోజల్ ఉండినదో దానిని కూడా తీవ్రంగానే మన ప్రభుత్వాలు ప్రతిఘటించినట్లు రుజువుచేస్తున్న కాగితాలు ప్లానింగ్ కమీషన్ ముందు ఉన్నవి. జలవిద్యుచ్ఛక్తి శాఖవారు కూడా దానిని ఒప్పుకొన్నారు. "మేము దానిని అంగీకరించటంలేదు, మేము మా ప్రొటెస్టును తెలియజేస్తున్నాము, ఏదో ఒక ఒప్పందము జరగవలసిన పరిస్థితి వస్తున్నది గనుక-మేముఒప్పుకోక తప్పక—ఒప్పుకొంటున్నామే తప్ప—దానికి మీయొక్క పూర్తివ్యతిరేకత ఉన్నది"అనే విషయం వారు సుస్పష్టంగా తెలియజేశాడు అనే సంగతిని ప్రతిపక్ష నాయకులైన సుందరయ్యగారికి తెలియజేస్తున్నాను

శ్రీ పి. రాజగోపాలనాయుడు (తవనంపల్లి) : పాయింట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ సర్ ; అటువంటి సమావేశాలు జరిగినపుడు, ఆ సమావేశాల్లో జరిగిన చర్చలన్నీ రికార్డు చేస్తారా ? రికార్డు చేసినట్లయితే వాటిని పబ్లిష్ చేశారా ? పబ్లిష్ చేస్తే అవి అందరికీ అందేటట్లు ఏర్పాటుచేశారా ? అలాంటి ఏర్పాట్లు ఉంటే — అందులో కొన్ని భాగాలు మన అసెంబ్లీకి అందజేస్తారా ?

శ్రీ ఎ. సత్యనారాయణరాజు : నాకు తెలిసినంతవరకు ఆ కాన్ఫరెన్సులలో మినిట్స్ తయారుచేస్తారు. ఆ మినిట్స్ పబ్లిష్ చేశారో లేదో తెలియదు. ఇప్పుడు తిరిగి వాటిని పబ్లిష్ చేయటానికి వీలున్నదో లేదో, వాటిని తీసుకువచ్చి మీ దగ్గర పెట్టటానికి అవకాశం ఉన్నదో లేదో నాకు తెలియదు. మొత్తముమీద మినిట్స్‌లో మన ప్రభుత్వాలు కోయినా ప్రాజెక్టు నిర్మాణానికి పూర్తి వ్యతి

రేకతను వ్యక్తంచేసినట్లు సుస్పష్టంగా ఉన్నది. కోయినా ప్రాజెక్టు నిర్మించటం, జాతీయ సంపదను వృథా చేయటమే అవుతుంది అనే మాటనుకూడా వారు సుస్పష్టంగా ప్రకటించారని మనవి చేస్తున్నాను.

శ్రీ పి. సుందరయ్య : ఈ విషయం మంత్రిగారు చెప్పినందుకు చాలా సంతోషము దానివల్ల కేంద్రప్రభుత్వంయొక్క బాధ్యత మరింత ఎక్కువ అవుతుంది దానిని రెండు ప్రభుత్వాలు వ్యతిరేకిస్తున్నప్పుడు, దేశ సంపద యీ విధంగా దుర్వినియోగం చేస్తున్నప్పుడు కేంద్ర ప్రభుత్వము నిర్లక్ష్యముగా ఉండటము సరైన విషయంకాదు. అక్కడ విద్యుచ్ఛక్తికొరకు వేరుగా ఎన్నో ప్రయత్నాలు చేయవచ్చును. అంతేగాని ఎంతో నీటిని అందుకొరకు వృథా చేయడం ఏ మాత్రం న్యాయంగా ఉండదు. కేంద్రప్రభుత్వం యీ విషయంలో తన బాధ్యతను ఏమాత్రం సక్రమంగా నిర్వహించలేదనే విషయాన్ని చాలా గట్టిగా చెప్పక తప్పదు. ఆంధ్రా వ్యాలీ విద్యుచ్ఛక్తి స్కీములక్రింద, తాతా హైడ్రో ఎలక్ట్రిసిటీ స్కీములక్రింద 40 TMC నీటిని 51 ఒడంబడికకు ముందే కృష్ణలోకి రావలసిన నీటిని అరేబియన్ సముద్రంలోకి మరలిస్తున్నారు ఆ నీటిని కొంత వారు విద్యుచ్ఛక్తికి ఉపయోగించవచ్చును కొంత వ్యవసాయానికి ఉపయోగించవచ్చును. ఆంధ్రా వాలీ స్కీమ్సుక్రింద 40 శతకోటి ఘనపుడడుగుల కృష్ణనీటిని ఉపయోగించు కుంటున్నామనే సంగతికూడా ఆ 51 డాక్యుమెంట్‌లో ఎక్కడా ప్రస్తావించలేదు. ఇప్పుడు ఆ విషయం చెప్పబడుతోంది. ఆ ప్రభుత్వం ఆ రకంగా ప్రవర్తించటం ఏమిన్యాయం? ఆ విషయం కేంద్రప్రభుత్వానికి తెలియదా ? తెలిస్తే ఎందుకు వెల్లడిచేయలేదు? హైదరాబాదు మద్రాసు ప్రభుత్వ ఇంజనీర్స్‌కు, ప్రభుత్వ ప్రతినిధులకు ఆంధ్రా వాలీస్కీమ్సు గురించి తెలిసి ఉంటుంది ఆనాడు వారు వాటిని గురించి కూడా అబ్‌జక్ట్‌చేసిఉంటారని నేను ఆశిస్తున్నాను. వాళ్ళు చెప్పినా చెప్పకపోయినా మనము బొంబాయి వెళ్ళినప్పుడు ఆస్కీమ్సు మనకు కనిపించే ఉంటాయి. ఆ నీరు కృష్ణనుండి పోయి ఉంటుంది అని తెలిసే ఉంటుంది. వారు వాటిని మనకు చూపించక పోవటం మర్యాదకాదు. మనం తెల్పిన తర్వాతకూడా వారు ఈ విషయాలను మొండిగా పరిగణనలోకి తీసుకోకపోవటం మరింత అన్యాయం అవుతుంది. ఇప్పుడు 108 శతకోటి ఘనపుటడుగుల కృష్ణనీటిని విద్యుచ్ఛక్తి పేరుతో వృథాగా అరేబియా సముద్రంలో పడేస్తున్నారు. ఒక శతకోటి ఘనపుటడుగుల నీటితో 5 వేల ఎకరాల మాగాణి భూమి సాగుచేయటానికి అవకాశం ఉంది ఆ పద్ధతినచూస్తే దాదాపు 5, 6 లక్షల ఎకరాలకు సరిపోయే నీటిని ఆ విధంగా అరేబియా సముద్రంలో పడేస్తున్నారు. విద్యుచ్ఛక్తి పేరుతో ఆ విధంగా చేయటం మన దేశ సంపదను నష్టంచేసినట్లే కాగలదు. అట్లా మనదేశసంపదను నష్టంచేసి ఇప్పుడు

"మీ ప్రాజెక్టుల నిర్మాణాన్ని ఆపుచేసి మాకు అదనంగా నీరు ఇవ్వండి" అని కోరటం ఏమిన్యాయమో ఆలోచించండి. ఒక్క నీటి చుక్కకూడా స్పర్థా చేయటానికి ఎవరికీ హక్కులేదు. ఇంకో మనిషి ఆ ఒక్క చుక్క నీటితో పంట తయారుచేసుకొనటానికి అవకాశం ఉంటుంది మనకు పంటలు పండించేదానికి వీలుగా ఉన్న నీటిని తీసుకుపోయి "నేను విద్యుచ్ఛక్తికొరకు ఆ నీటిని సముద్రంలో పడేస్తాను" అని చెప్పటం ఏమాత్రం సరైందికాదు. ఈరోజుకూడా అదేవిధంగా వాదం చేయటం జరుగుతోంది ఈ రకంగా వాదం చేస్తూంటే కేంద్రప్రభుత్వం ఎందుకు ఊరుకుంటోందో నాకు అర్థం కావటం లేదు ఇక్కడ అక్కడ థర్మల్ స్టేషన్ కట్టి విద్యుచ్ఛక్తి ఉత్పత్తి చేసుకొందామంటే ఎక్కడ నుంచో బొగ్గు తీసుకురావలసి వస్తుంది, అందుకు ఎక్కువ డబ్బు ఖర్చు అవుతుంది—అంటున్నారు అసలు - మహారాష్ట్ర ఏరియాలో పశ్చిమ కనుమలపై వర్షం పడి ఎంతో నీరు అరేబియా సముద్రంలోకి పోతున్నది ఆ కొండలలో ఎత్తయిన ప్రదేశాలనుండి నీరు పడే ప్రాంతాలు చాలా ఉన్నవి, అక్కడ విద్యుచ్ఛక్తిని తయారుచేసుకోటానికి వీలయిన స్థలాలు అనేకం ఉన్నవి. 30 అడుగులనుండి 2000 అడుగుల ఎత్తుపైనుండికూడా నీరుపడే ప్రదేశాలున్నవి. అక్కడ చిన్న, పెద్ద ప్రాజెక్టులు ఎన్నో కట్టుకొని విద్యుచ్ఛక్తి ఉత్పత్తి చేసుకోవచ్చును అక్కడ యావరేజిగా వెయ్యి అడుగులు మాత్రమే హెడ్ ఉంటుంది వెయ్యి అడుగుల ఎత్తునుండి (యావరేజ్‌న) నీరు పడుతుంది వెయ్యి అడుగుల జలపాతం ఉంటుంది.

డిప్యూటీ స్పీకర్ · గౌరవసభ్యులు హౌవుస్‌లో పేపర్సు చదవకూడదు.

శ్రీ పి. సుందరయ్య : సగటున వెయ్యి అడుగుల హెడ్ ఉంటుందని లెక్క వేసుకున్నా—అక్కడ ఎంతో విద్యుచ్ఛక్తిని ఆ నీటితో తయారు చేయవచ్చును. ఆ విధంగా మైసూరు రాష్ట్రంలో 19 లక్షల, 38 వేల కిలోవాట్ల విద్యుచ్ఛక్తిని తయారు చేయవచ్చునని తెలుస్తోంది. అంటే పడమటి కనుమలలో పడే వర్షపు నీటితో—మహారాష్ట్ర, మైసూరు ప్రాంతాలలో మొత్తము 50 లక్షల కిలోవాట్ల విద్యుచ్ఛక్తి తయారుచేసుకోవచ్చు నన్నమాట అంత విద్యుచ్ఛక్తిని తయారు చేయగలిగిన నీరు అక్కడ పెట్టుకొని—అన్ని కొండలలో అన్ని హెడ్స్ పెట్టుకొని, అక్కడనుండి విద్యుచ్ఛక్తి తయారుచేసుకొనే ప్రణాళికలు గురించి ఆలోచించకుండా, మన రాష్ట్రములో వ్యవసాయానికి ఉపయోగపడుతున్న కృష్ణానదీ నీటిని తీసుకుపోయి విద్యుచ్ఛక్తిని తయారు చేస్తామని చెప్పటం చాలా శోచనీయము. కోయినా ప్రాజెక్టు మూడు దశలు కట్టి

61½ శతకోటి ఘనపుటడుగుల నీరు ఉపయోగించినా, 5 లక్షల కిలోవాట్లకన్నా ఎక్కువ విద్యుచ్ఛక్తి వచ్చేటట్లు లేదు. 50 లక్షల కిలోవాట్ల విద్యుచ్ఛక్తిని తయారు చేయగలిగిన నీటిని అక్కడ పెట్టుకొని. ఆ నీటిని వినియోగించకుండా. యీ 5 లక్షల కిలోవాట్లను పెంచేదానికోసం మన నీటిని —10 లక్షల ఎకరాలు నాగయ్యే నీటిని— తీసుకువెళ్ళి సముద్రంలో పారేస్తున్నారంటే-ఇంతకన్నా మన సంపదను నష్టంచేసే పని మరొకటి ఉండదు ఇంతకంటే నిరుపయోగమైన పని మరొకటి లేదు అని నేను మనవి చేస్తున్నాను కోయినాలో 16 వందల అడుగుల ఎత్తునుండి నీరు పడుతోంది, దీని ఫలితంగావిద్యుచ్ఛక్తి చాలా చౌకగా ఉత్పత్తి చేయవచ్చును అని ఒక వాదన చేయవచ్చును Irrigation లేకుండా పోతే వచ్చే నష్టం ప్రజలు బాధపడే నష్టం యివన్నీ కలుపుకుంటే చౌకకాదు. అంతకన్నా ఖరీదు అయినటువంటి దేశంయొక్క ప్రజలయొక్క శ్రేయస్సుదృష్ట్యా చూచుకున్నా అంతకన్న wasteful అయినటువంటి ప్రాజెక్టు యింకొకటి ప్రపంచంలో ఉండదని మాయొక్క గట్టి అభిప్రాయం. ఇవన్నికూడ కేంద్రప్రభుత్వానికి తెలియవా, ఈ లెక్కలన్ని వాళ్ళదగ్గర లేవా ? ఉన్నాయి ఉన్నప్పటికీకూడ అదే వాదనలు ఈ రోజుకుకూడ చేస్తున్నారు. ఎంతసేపు "మా నీరు మేము ఏమి చేసుకుంటే మీకు ఏమికావాలి" అంటున్నారు ఇది ప్రజలనీరు, మొత్తం దేశానికి, మొత్తం ప్రజలకు ఉపయోగపడేటట్లు చూడాలిగాని నా నీరు కాబట్టి దానిని తగలేసుకుంటానన్నా, సముద్రంలో పోసుకుంటానన్న, మీ దేశం కొట్టుకొని పోయేటట్లు ప్రవాహాన్ని వదలివేస్తానన్నా ఎవరు ఒప్పుకోరు. ఇది అంతర్జాతీయ సూత్రాలకు వ్యతిరేకం. ఇన్ని పొరపాట్లు వాళ్ళదగ్గర పెట్టుకొని ఆంధ్రదేశప్రజలు ఏదో అన్యాయం చేస్తున్నారు, గొంతెమ్మకోరికలు కోరుతున్నారు అని మనమీద దాడిచేసేపద్ధతి, పత్రికలన్నీ బ్రహ్మాండంగా అల్లరిచేసే పద్ధతి నాకేమీ అర్థం కావడంలేదు. గట్టిగా మాట్లాడితే ఆంధ్రులకు తలబిరుసు అని అంటారు. ఇటువంటి మాటలవల్ల ప్రయోజనం లేదు. అందరికీ తెలసినదే. 200 సంవత్సరాలక్రితం శాతవాహనులక్రింద ఆంధ్రులు, మహారాష్ట్రులు ఒకటిగా ఉండిరి ఎల్లోరా అజంతా ఆంధ్రులవే అనడంలేదు. ఆంధ్రులు మహారాష్ట్రులు కలిసి చేసినటువంటి పనులు ఎన్నో ఉన్నాయి. అందుచేత ఎవరు గొప్ప, ఎవరు తక్కువ అనేది ఏమీలేదు. ఇట్లా వాళ్లు చేయడం న్యాయంకాదని మాత్రం గట్టిగా చెప్పాల్సి ఉంటుంది. "మాతట్టు న్యాయంలేదు. మీకే న్యాయం ఉన్నది. 51 ఒడంబడికను పునరాలోచించేదానికి మీరు ఎందుకు ఒప్పుకోరు. మాకు కొంతనీరు ఎక్కువ కావాలి. ఆరోజు ఒప్పుకున్న ఒడంబడికను ఏమాత్రం

కూడ తిరగతోడేదానికి వీలులేదని అంత పట్టుపడుతున్నారు ఎందుకు ?" అని అనవచ్చు మాకు నష్టంలేకుండా మీకు అదనంగా సౌకర్యాలు యిచ్చేదానికి వీలు ఉన్నట్లయితే అంతా కూర్చుని చర్చిద్దాము ఈ రోజుకుకూడ మన మంత్రి వర్గం దానికి వ్యతిరేకం అని నేను అనుకోను "మీకు హక్కు లేదు. అంతహక్కు మాది నువు యివ్వకుంటే నేను కోర్టుకుపోతాను. Tribunal కు పోతాను నేను చెప్పినట్లు అంగీకరించకుంటే మధ్యవర్తికి పంపుతాను" అంటే అర్థంలేదు ఒకదేశంలో ఉండే మూడురాష్ట్రాలు కూర్చుని చర్చించుకుంటే తేలకుండా ఉన్నది మధ్యవర్తి తీరుస్తాడా ? ఎవరు ఈ arbitrator ? అంత నిష్పక్షపాతంగా ఉండగల arbitrator ఎవరు ? మనలోమనం తేల్చుకోకుండా ఎవరి నెత్తిమీదో పెడితే అవుతుందా యిది ? ఈ పద్ధతి నాకేమీ అర్థంకాలేదు మనము మన ప్రభుత్వము 1951 ఒడంబడికలో వచ్చిన హక్కులు వదులుకోడానికి ఎందుకు తయారు కావాలి ? న్యాయం మనప్రక్కన ఉన్నది అంతర్జాతీయ న్యాయ సూత్రాలు మనప్రక్కన ఉన్నాయి అంగీకరించిన ఒడంబడిక ఉన్నది ఏ కారణం చేతనైనా 51 లోనే ఆంధ్రదేశం కోటా యింత, ఇంతకన్నా ఎక్కువ యివ్వలేము అని చెప్పి ఉండాల్సింది ఒడంబడిక జరిగిన తరువాత ఆ award ప్రకారం అమలు జరిపితీరాలి. ఆరోజే 51 లోనే మీకు యింతనీరు రాదు. మూడుపాళ్ళు వస్తుంది అని చెప్పిఉంటే మనం ప్రాజెక్టులకు ఈ రీతిగా plan వేసుకుని ఉండేవాళ్ళం కాము కృష్ణలో 1000 శతకోటి ఘనపుటడుగుల నీరు యిచ్చారు. కడప-కర్నూలు కాలవక్రింద గాని, Thungabhadra low level canal క్రింద విజయవాడవద్ద కృష్ణాడెల్టాక్రింద, చిన్న చిన్న తటాకాలు మొదలైన వాటిక్రింద 350 శతకోటి ఘనపుటడుగుల నీరు యింతవరకు వినియోగపడుతున్నది. ఇంకా 650 శతకోటి ఘనపుటడుగులనీరు మనకు ఉన్నది Upper Krishna Canal క్రింద మహబూబ్‌నగర్ వద్ద 2 లక్షల ఎకరాలు సాగు అయ్యేదానికి వీలుఉన్నది. అంటే మూడువంతులు మాగాణి, 2 వంతులు మెట్ట, ఆలంపూర్, గద్వాలలో 1,50,000 ఎకరాలు దాదాపు 2 లక్షల ఎకరాలు సాగు అయ్యేదానికి అవకాశం ఉన్నది. రాజోలిబండ క్రింద సాగు అవుతుంది. Thungabhadra low level right canal క్రింద 1,50,000 ఎకరాలు సాగు అవుతుంది. High level channel మొదల్లు పెట్టలేదు. కాని ఆరంభించినది High level channel కోసమే. అక్కడ 3 లక్షల ఎకరాల సాగు మన ఆంధ్రదేశంలో ఉంటుంది. వాటికి అంతా నీరు గ్యారంటీ ఏమిటి? నాగార్జునసాగర్ కట్టుకుంటున్నాము. శ్రీశైలం, సిద్ధేశ్వరం ప్రాజెక్టులు కడుతున్నారు. మూడవదశతో పులిచింతల ప్రాజెక్టు కట్టుకుందామని ప్రారంభించాము. ఈ విధంగా ఆరంభించడంవల్ల నాకు వచ్చిన లాభం ఏమిటి? ఏ ఉద్దేశ్యంతో ఆరంభిస్తున్నాను? మహబూబ్‌నగర్

జిల్లాకు కావలసిన నీరు అక్కడ ఉన్నది సిద్ధేశ్వరం K. C Canal remodelling, తుంగభద్ర high level channel వీటన్నిటివల్ల కర్నూలు, అనంతపురం జిల్లాలకు కావలసిన నీరు లభిస్తుంది. ఇంక మిగిలిననీరు గుంటూరు, నెల్లూరుజిల్లాల యొక్క మెట్ట తాలూకాలకు పారించేదానికి నల్గొండ, కంభం జిల్లాలలో, కృష్ణాలో మెట్టప్రాంతాలకు పారించేదానికి వీలుఉన్నది. ఆరకంగా plan వేసి నాగార్జునసాగర్ ప్రాజెక్టు కట్టుకుంటూ ఉన్నాము. నాగార్జున సాగర్ రెండవదశలో శ్రీశైలం, భవిష్యత్తును పులిచింతల మన నీటిని సద్వినియోగం చేసుకోనేదానికి, ప్లాన్‌లు వేసుకుంటున్నాము 10 ఏళ్ళు గడిచింది. K C. Canal remodelling, చేశాము రాజోలుబండ పూర్తి చేసుకుంటున్నాము తుంగభద్ర high level లో మొదటిదశ ఆరంభించాము. నాగార్జున సాగర్‌కు యిప్పటికి 40 కోట్లు ఖర్చుపెట్టాము - రెండవదశ కూడ పూర్తిచేసి ఆ నీటిని రెండవ పంటకు ఎక్కడా యివ్వకుండా నెల్లూరు దక్షిణంవరకు తీసుకుపోతే యివన్నీ వస్తాయి. శ్రీశైలం ప్రాజెక్టులో విద్యుచ్ఛక్తిపోగా మిగిలిన నీటివల్ల కడప-కర్నూలు జిల్లాలో 5 లక్షల ఎకరాలు సాగుకు వస్తుంది అని ఈ plan మీద పోతున్నాము ఈ రోజున "మీకు నీరు యివ్వం, సగమే యిస్తాము. తుంగభద్ర కాలవ మొదటి దశే, అంతకన్న ఎక్కువ లేదు. నాగార్జున సాగర్ మొదటి దశే, అంతకన్న ఎక్కువ లేదు. శ్రీశైలం అసలుఎత్తుకోవద్దు" అంటే-కడప, కర్నూలు జిల్లాల్లో 5 లక్షల ఎకరాలు సాగు చేస్తాము అన్నాము. వారికి ఏమి సమాధానం చెప్పాలి. కరువుదేశం ఎల్లకాలం కరువుగానే ఉండమని చెప్పమంటారా? తుంగభద్ర మొదటి దశ వరకే అయితే 3 లక్షలు సాగు కావలసిన అనంతపురం, కడప జిల్లాలలో 1,50,000 ఎకరాలతోనే సంతృప్తి పడమని చెప్పాల్సి వస్తుంది. ఈ విషయం ముందుగానే మన ప్రజలకు, ప్రభుత్వానికి తెలిసి ఉంటే యింకోరకంగా plan చేసుకుని ఉండేవాళ్ళం. అప్పుడు నాగార్జున సాగర్ పెద్ద ఎత్తున కట్టుకోకుండా నల్లగొండ, ఖమ్మం జిల్లాలలో కొంత ప్రాంతము వచ్చేటట్లు గుంటూరు మెట్ట తాలూకాలకు వచ్చేటట్లు చిన్న ప్రాజెక్టుగా కట్టుకొని శ్రీశైలం, సిద్ధేశ్వరం అప్పుడే ఆరంభించి కడప, కర్నూలు, నెల్లూరు ఉత్తరం, దక్షిణం మెట్ట తాలూకాలలో 5, 6 లక్షల ఎకరాలు సాగుచేసే విధంగా మూడు వంతులు మాగాణి, 2 వంతులు మెట్ట, plan మొదలు పెట్టుకుని ఉన్న నీటిని పూర్తిగా ఉపయోగించుకొని కరువు ప్రాంతాలకు లేకుండా ఏదో చేసుకునేదానికి వీలు ఉండేది. నాకు మొత్తం నీరు ఉన్నది కాబట్టి యిక్కడ మాగాణి చేస్తాను అని ఆ plan మీద పోతూ ఉంటే 10 ఏళ్లు ఆ రకంగా గడిచిన తరువాత 40 కోట్లు దానికోసం ఖర్చుపెట్టిన తరువాత మధ్యలోవచ్చి "నీవు ఏదో పొరపాటున కట్టావు" అని చెప్పి అంతటితో

అపుచేయమనడం న్యాయంకాదు ఆంధ్ర ప్రజలకుగాని, ఆంధ్ర ప్రభుత్వానికి గాని ఆంధ్ర దేశంలోని రాజకీయ పార్టీలకుగాని యిది ఏ రకంగాకూడ న్యాయం చేసినదికాదు మైసూరు, మహారాష్ట్ర ప్రభుత్వాలే కాదు, కేంద్ర ప్రభుత్వం అడుగుతున్నది. 51 లో మీకు యిచ్చిన నీరు అన్యాయంగా యిచ్చాము. మూడవ వంతే వస్తుంది నగం యిచ్చినది తప్పు అని" మూడవవంతు నీరే యిస్తాము అని ఆరోజే చెబితే మన ప్రాజెక్టుల ప్లానింగే వేరే రకంగా ఉండేది ఎక్కడ అత్యంత అవసరమో అక్కడే కట్టుకొని మిగిలిన వాటికి చేయ గలిగింది ఏమి లేదని సంతృప్తి పడేవాళ్ళం కేంద్ర ప్రభుత్వం ఆరోజు మీకు యింత నీరు ఉన్నదని చెప్పింది. ఆరోజేకాదు Irrigation power team నాగార్జునసాగర్ ప్రాజెక్టులో కొన్ని సూచనలు చేసే దానికోసం examine చేసినప్పుడు కూడ ఆ నీటిని ఆధారం చేసుకునే మాట్లాడారు ప్లానింగ్ కమి షన్ 1959 ఫిబ్రవరిలో 51 ఒడంబడిక ప్రకారం ఆంధ్రకు యింత వస్తుంది. మైసూరుకు యింత వస్తుందని చెప్పి ప్రతి ప్రభుత్వము అడిగినటువంటి సూచ నలు అంగీకరించకుండా మైసూరు ప్రభుత్వము, మహారాష్ట్ర ప్రభుత్వము పెట్టిన objection ను తోసి పారేసి ఇది న్యాయమే అని చెప్పి agenda అంతా తయారుచేసి conference కు మన ప్రభుత్వాన్ని పిలిచింది. 1960 సెప్టెంబరు దాకా కేంద్ర ప్రభుత్వము, ప్లానింగ్ కమిషన్, కేంద్ర ప్రభుత్వం క్రింది పనిచేస్తున్న Central Water Power Commission మనకు యిచ్చిన నీరు అన్యాయము అని ఎవరూ అనుకోలేదు.

ఆ విషయాలన్నీ ఆలోచించకుండా యీరోజున మైసూరు ప్రభుత్వం, మహారాష్ట్రప్రభుత్వం గట్టిగా దెబ్బలాడుతున్నవి గనుక తిరిగి ఒడంబడిక చేసుకో వాలి, ఇదివరకు జరిగినదానిని తిరిగి తిరగతోడాలి అని కేంద్రప్రభుత్వం అనడం ఏవిధంగా న్యాయం? ఇంక కేంద్ర ప్లానింగ్ ఏ విధంగా అమలు పరుస్తున్నట్లు? న్యాయాన్ని చేకూరుస్తున్నట్లు? ఇదేనా కేంద్రం చేయవలసిన పని అని నేను అడుగుతున్నాను. 1953 ఖోస్లా కమిటీ వచ్చింది. కనీసం అప్పటినుండి పదళలో నయినా మీకు నీరు ఎక్కువగా యిస్తున్నాం, ఇంక ఇవ్వడానికి వీలులేదు అని ఎప్పుడయినా చెప్పారా? ఎంతసేపటికి వెయ్యి శ. కో. ఘ. అడుగులకు మనం ప్లాన్సు వేసుకొనడం, వారు అంచెలవారీగా శాంక్షను చేయడం జరుగుతూనే వుంది. డబ్బుకొరతవల్ల నిదానంగా చేయమని చెబుతూవచ్చారేగాని ఏనాడైనా యీ విషయాన్ని అన్నారా? ఈ విధంగా చివరకు ప్రభుత్వాలు వేసుకున్న ప్లాన్సును కేంద్రం దుర్వినియోగం చేయబూనడమే అవుతుందని నేను భావిస్తు న్నాను. ఈ పద్ధతి చాలా అన్యాయమైనది. దేశంలో ప్లాన్సు సక్రమంగా

శాంతియుతంగా అమలు జరగాలంటే కేంద్రం తాను యిదివరకు యిచ్చిన వాగ్దానాలప్రకారం, 1951 ఒడంబడికను అనుసరించే పని చేయాలిగాని, ఈరోజున మైసూరు, మహారాష్ట్ర ప్రభుత్వాలు పట్టుపడుతున్నవి గాబట్టి తిరిగి రాజీకి ప్రయత్నిస్తామనడం హేతుబద్ధమయినదిగాదని మనవిచేస్తున్నాను. ఇంక ఈ విధముగా దెబ్బలాడుకొనడమేనా ? వారు ఆ ప్రక్కనుండి పట్టుకొనడం, మనం యీ ప్రక్కనుండి పట్టుకొనడం యింక దీనికి ఒక పరిష్కారంలేదా ? అని నేను కేంద్రమును అడుగుతున్నాను వెస్టరన్ ఘాట్సులో వారు ఏవిధంగా నీటిని వుపయోగించుకున్నారనికూడా నేను అడుగుతున్నాను రెండవది ఇంతకుముందు మైసూరు, మహారాష్ట్ర ప్రభుత్వములకు యిచ్చిన ప్రాజెక్ట్సును పూర్తిచేసుకొనమనండి, మూడవది : ఆంధ్రరాష్ట్రానికి యిచ్చిన నీరు అనుకోకుండా—మనకు రెండేళ్ళకొకసారి పండినా చాలు అని వాదిస్తున్నారు కాబట్టి వారుకోరే రిజర్వాయర్సును శాంక్షను చేయమనండి. అంతేగాని, ఒక పర్యాయం యిచ్చి, దాని ప్రకారం ప్లాన్సు అవీ వేసుకు పనులు చేసుకుంటున్న సమయంలో దానిని తలక్రిందులు చేస్తామనడంవలన రాజీ ఎంతమాత్రం కుదరదని నేను మనవి చేస్తున్నాను. కాకపోతే—వారు బలవంతులు, డబ్బువున్నవారు, పలుకుబడివున్నవారు, కాబట్టి మా యిష్టంవచ్చినట్లు చేస్తాం అంటే వూరుకొనడానికి వీలులేదు; అది న్యాయంకాదు, దేశ ఐక్యతకు ఎంతమాత్రం తోడ్పడదు అనవసరంగా వారు మన ప్రజలను రెచ్చగొట్టడమే అవుతుందని మన ప్రజల తరఫున యీ అసెంబ్లీ తరఫున మంత్రిగారు వారికి గట్టిగా చెప్పవలసి వుంటుంది. 1951 ఒడంబడికను తిరిగి తోడవలయునన్న ప్రతిపాదనను మనం ఎంతమాత్రం ఒప్పుకొనడానికి వీలులేదని మరొకసారి మనవి జేస్తున్నాను. ఆంధ్ర ప్రభుత్వం గాని, ఆంధ్రదేశములోని ఏ పార్టీలుగాని యీ విషయాన్ని ఒప్పుకొనవు. ఈ విషయాలన్నీ మేము చర్చించడానికి అవకాశం లేకపోయినప్పటికి ఎవరూ దీనికి ఒప్పుకొనరని నేను చెప్పగలను. దీనిని పరిష్కరించడానికి యింకొకమార్గం అవలంబించాలిగాని, యీ మార్గంమాత్రం అమలుచేయడానికి వీలులేదని మనవిజేస్తున్నాను. మా పార్టీ సభ్యులతో యీ విషయం చర్చించి ఒక అభిప్రాయం ఇవ్వడానికి అవకాశంవుందనే నా ఆశను వెలిబుచ్చుతున్నాను. అదేవిధముగా మంత్రివర్గముకూడ తమపార్టీవారితో సంప్రతించి ఒక సమన్వయమైన మార్గమును గట్టిగా ఆలోచించి దీని పరిష్కారానికి పూనుకోవాలని నేను కోరుతున్నాను.

అధ్యక్షా, యీ సందర్భములో కృష్ణనీటికి సంబంధించి మహారాష్ట్ర ప్రభుత్వం ఒక సలహానుకూడా యిచ్చింది. అది ఎంత బ్రహ్మాండంగా వుందో

పరిశీలించండి 'మీరు కృష్ణలో నీరులేదు అంటున్నారు, కాని గోదావరిలో ఎక్కువగా వుందిగదా - ఎప్పుడూ వరదలువస్తాయనే భయంగా వుందికూడా - కాబట్టి గోదావరికి సంబంధించి, కాకునూరు అనేచోట - (మనం ఇచ్ఛంపల్లి అంటా) ఒక పెద్ద రిజర్వాయరుకడితే 400 శ. కో ఘ, అ నీరు గోదావరి నుండి కృష్ణలోనికికలిపి, ఆవిధంగా నాగార్జునసాగర్ ద్వారా సాగుచేసుకొన వచ్చును గదా ఆపై నీరు మాకు వదిలివేయండి ?' అనే సలహా నిస్తున్నాను అందుకు మన ఇంజనీయర్సు—'అయ్యా మీకు డబ్బు వుంది , ఆ పని చెయ డానికి దాదాపు రు 150 కోట్లో, 200 కోట్లో అవుతుంది ముందు మీరు అక్కడ అది త్రవ్వించి పెట్టండి ఆ తరువాత మేము మీకు ఆ నీటిని యిస్తాం' అని చెప్పారు వారిసలహా ఏమిటో మీకు బాగా అర్థమయ్యే వుంటుంది. ఇచ్ఛంపల్లిదగ్గర ఒక పెద్ద రిజర్వాయరును కట్టడం, అక్కడ నుండి కొండలమధ్యగా భద్రాచలం, కొత్తగూడెందాకా కాల్వను తీసుకు రావడం, అక్కడనుండి 14 మైళ్ళ టన్నెల్ నొకదానిని త్రవ్వి దానినుండి వైరా చెరువుద్వారా నీరు కాల్వద్వారా తీసుకొనమని వారి సలహా దానినొక పటముపై కూడ చిత్రించినారు ఆస్ట్రేలియాలో సముద్రంలోపడే నీటిని మళ్లించి ఎడారిలో సాగుచేయడానికి 20 మైళ్ళవరకు సొరంగం త్రవ్వించేస్తున్నారు గదా. మీరు 14 మైళ్లు ఆవిధంగా సొరంగం త్రవ్వి చేయవచ్చునని వారు చెబు తున్నారనుకుంటాను కేంద్రప్రభుత్వము గనుక ఆ కాల్వలను ముందు త్రవ్వించి, ఆ పనినంతా పూర్తిచేసియిస్తే అందుకు ఒప్పుకొనడానికి నాకుగాని, మా పార్టీకిగాని వ్యతిరేకత ఏమీ వుండదు ఆ పనిచేయకుండా 'మీరే చేయండి' అని చెప్పడంమాత్రం న్యాయంకాదు. '2700 శ.కో.ఘ.అ. ల నీరు మీ ప్రాంతము నుండి కూడ వృథాగా అరేబియా సముద్రములో పడిపోతున్నది గనుక మీరు అక్కడనే, మీరుయిచ్చిన సూచనను అమలుజరిపి, సొరంగములు త్రవ్వుకొని, ఆ నీటిని ఉపయోగించుకొన వచ్చునని' మనముకూడ మహారాష్ట్ర ప్రభుత్వము నకు చెప్పవచ్చు. ఆ విధంగా వారే ఎందుకు సొరంగములు త్రవ్వుకుని ఆ నీటిని మళ్ళించుకొనకూడదు ? కేంద్రప్రభుత్వంవద్ద వారికి పలుకుబడివుంది, వారికి డబ్బువుంది; అక్కడనుండి డబ్బుతెచ్చుకుని వారే ఆ పనిని ఎందుకు చేసుకొన కూడదు ? కావాలంటే అందుకు మేముకూడా సహాకారము నిస్తాము' అని చెప్పవచ్చు. కేంద్రప్రభుత్వం మాత్రం యీ విషయాన్నిగురించే మాట్లాడదు. ఎందుకు మాట్లాడడంలేదో అర్థంకావడంలేదు. పాకిస్తాన్‌కు భారతదేశానికి సింధుజలాల పంపిణీ విషయంలో సామరస్యంగా వ్యవహారాలు చక్కబడాలని 83 కోట్ల రూపాయలు మనప్రభుత్వం వారికిచ్చి వారి నదులతో మనకు సంబంధం లేకుండా చేసుకొనడానికి ప్రయత్నించింది.—అదేవిధంగా కేంద్రం దేశంలో

రాష్ట్రానికి, రాష్ట్రానికి మధ్యనున్న యీ గొడవలు పెంపుచెందకుండుటకు ఎందుకు ప్రయత్నించదు ?

*శ్రీ ఎ. సత్యనారాయణరాజు : అధ్యక్షా, వారికి నీరు యివ్వగా కృష్ణా గోదావరి నదులలో ఏర్పడే లోటును భర్తీచేయడానికి (400 శ. కో. ఘ. అ.) మళ్ళింపు పథకాన్నొకటి తయారుచేసి దానికగు డబ్బు కేంద్రం భరించి, పూర్తి చేస్తే అందుకు తమకేమీ అభ్యంతరంలేదని ప్రతిపక్షనాయకులు చెబుతున్నారు ప్రతిపక్షనాయకులు క్షుణ్ణంగా విషయాలు తెలుసుకుని, చదివి, అమూల్యమైన ఉపన్యాసము చేస్తున్నందుకు చాలా సంతోషం. కాని, ఇందులో వారు ఒక విషయం మరచిపోయినారేమోనని వారి గుర్తుకు ఒకవాక్యం తీసుకువస్తు న్నాను. 'కృష్ణానది' లోకి తరలించాలని యిప్పుడు మహారాష్ట్రం అడుగు తున్నది, 1953లో యీ విషయం క్షుణ్ణంగా పరిశీలించి గోదావరి నీరు 130 శ. కో. ఘ, అ. నీరు కృష్ణకు మళ్ళించే సావకాశంలేదని, ఇలా మళ్ళించడంలో నీటిప్రమాణం 110 శ. కో. ఘ అ. లకు తగ్గినను తగ్గిపోవచ్చునని స్పష్టముగా సాంకేతిక నిపుణులసంఘువారు తెలియజేసి వున్నారు. కనుక ఒకవేళ సుంద రయ్య గారు ఉదారంగా ఆ 400 శ. కో. ఘ అ. లకు ఒప్పుకున్నా అందుకు సావకావకాశం లేదనే సాంకేతికనిపుణుల పరిశీలనను వారిదృష్టికి తీసుకు వస్తున్నాను.

శ్రీ పి. సుందరయ్య: నేను నావాదనను నిదానంగా develop చేయడానికి చెప్పాను. కేంద్రప్రభుత్వం డబ్బుపెట్టి 400 శతకోటి ఘనపుటడుగుల నీరు తర లించాలన్నా, అసలు నీరున్నదా లేదా అనే సమస్యను గురించి ఆలోచించేముందు దానిని గురించి technical commission యిచ్చిన ఒక అంచనాకూడ ఒక టున్నది. దానిని divert చేయడానికి కొన్ని చిక్కులున్నాయనుకోండి. టెక్నికల్ కమిషన్ వారు పోచంపాడు దగ్గర నీరుంటే మళ్ళించడంవల్ల ఉపయోగంకాని అక్కడ వున్న నీరు దానిక్రింద సాగయ్యే భూమికే సరిగా చాలదు కాబట్టి ఆ నీటిని కృష్ణలోకి తెచ్చే సమస్యే లేదని అన్నారు. రామపాదసాగర్ దగ్గరనో యింకా పైనో డాముకట్టి divert చేస్తేకూడ 110 శతకోటి ఘనపుటడుగుల మించి తీసుకరావడం సాధ్యం కాదన్నారు. ఇచ్చంపల్లి దగ్గర ప్రాజెక్టుగురించి యింజనీరులు వివిధరకాలుగా చెబుతున్నారు. ఒక ఇంజనీరుగారు 16 మిలి యనుల అడుగులకు లోటులేకుండా చేయగలమని చెబుతున్నారు. సుమారు 700 శతకోటి ఘనపుటడుగుల నీటిని ఆపుచేయగలమని అంటున్నారు. ఇంకొక యింజనీరుగారు 160 శతకోటి ఘనపుటడుగుల కంటె store చేయడం సాధ్యం కాదంటున్నారు. బొంబాయి ప్రభుత్వంవారు 400 శతకోటి ఘనపుటడుగుల

నీటిని divert చేయడానికి వీలులేదని అంటున్నారు ఈ విషయాలన్నీ వదిలే యండి. గోదావరి విషయం వచ్చినప్పుడు దీర్ఘంగా ఆలోచించవచ్చు కాని డబ్బు ఖర్చుపెట్టి యీ విధంగా చేయడానికి కేంద్రప్రభుత్వం యిప్పుడు ఒప్పు కుంటుందా? ఒకరి నొకరు misunderstand చేసుకోకుండా వుండడానికి ఇంకొక విషయం చెబుతున్నాను. 400 శతకోటి ఘనపుటడుగుల నీరు ఎప్పుడు పడితే అప్పుడు యివ్వటం కాదు. 1953 లోని ఖోస్లా కమిటీ రికమెండేషను లలో ఒక విషయం clear గా ఉన్నది. కృష్ణనీటితో జూన్ మొదటివారంలో భూమి సాగు కావలసి యున్నది ఇచ్చంపల్లిదగ్గరకాని, ఇపూర్వారు దగ్గరకాని కట్టినట్లయితే ప్రవాహం పశ్చిమ కనుమలకంటె ఎక్కువ ఆలస్యంగా వస్తుంది కాబట్టి దీనిని గోదావరితో ముడిపెట్టితే జూలైలో కాని నాగుకాని పరిస్థితి వస్తుంది పంట నష్టం వస్తుందికాబట్టి అది మంచిది కాదన్నారు ఒక్కొక్కసారి గోదావరినీరు 40 లక్షలు, 50 లక్షల క్యూసెక్కులు ప్రవహించినా, ఇంకొక సంవత్సరం 4, 5 వేల క్యూసెక్కులు ప్రవహించినా 450 క్యూసెక్కులకంటె ఎక్కువ ప్రవహించనిసంవత్సరాలుకూడ ఉన్నాయి. కృష్ణాడెల్టాను గోదావరి క్రిందకుతెస్తే శాశ్వతంగా ఇరిగేషనుజరగడానికి ప్రమాదం వస్తుంది కాబట్టి కృష్ణా డెల్టాను గోదావరిక్రింద చేర్చవద్దని స్పష్టంగా చెప్పారు. రిజర్వాయరువల్ల నీటిని store చేసుకునే అవకాశాలున్నాయి. ఆవిషయం అట్లావుంచండి జూన్ మొదటి వారంలో యిదివరకు సాగవుతున్న భూమికంతకూ యికముందుకూడ నీటి నందించవలసి వుంటుంది. తుంగభద్ర రిజర్వాయరు కట్టినప్పుడు నీటిని మొదట క్రిందికివదలి ఆ తరువాతనే రిజర్వాయరు నింపాలనేసూత్రం ఉన్నప్పటికీకూడ రిజర్వాయరు నిండితేనే బయటకు నీరు వచ్చేరీతిగా చేయడమనే పెద్దపొరపాటు జరిగింది. High levels లో ...భద్ర, తుంగ రిజర్వాయరులలో ఎంత నీటిని నిల్వ చేసుకొంటున్నారు? మనకు ముందుగా వదిలి, ఆ తరువాత storage నింపుతున్నారా అనే విషయం check చేసుకోడానికి మన ప్రభుత్వానికి అవ కాశం లేకుండా ఉన్నది. కోయినా రిజర్వాయరు పూర్తిఅయితే అక్కడ 61½ శతకోటి ఘనపుటడుగుల నీటిని store చేయడం జరుగుతుంది. ఆ రిజర్వాయరు నిండితేనే మనకు నీరు వదిలేటట్లయితే మనకు చాలనష్టం వస్తుంది. త్వరగా, సగటున 200 అంగుళాల వర్షం పడుతున్న ప్రాంతాలలో ముందుగా నీరు వదలకపోతే విజయవాడదగ్గర జూన్ మొదటివారంలో సాగుకావలసిన భూమి సాగుకాకుండా జూన్ నెలాఖరుకో, జులైకో పోయేపరిస్థితి వస్తుంది. కోయినా ప్రాజెక్టు యింకా పూర్తికాలేదు కాబట్టి మన రైతాంగానికి యీ సంగతి తెలియడంలేదు. తుంగభద్ర రిజర్వాయరు నీటిని పైనవారు యింకా పూర్తిగా ఉపయోగించుకోలేదు. నాగార్జునసాగర్ డామ్ వస్తోంది కాబట్టి ఆలస్యం

కాకుండా ఉండడానికి store చేసిన నీటిని వ్యవసాయానికి ముందుగా వదులుతున్నాము కాబట్టి రైతాంగానికి తెలియడంలేదు కాని మనం యీ విషయాన్ని జాగ్రతగా దృష్టిలో పెట్టుకోవలసి వుంటుంది ఎక్కువ నీరు వుంటుందని వాదించుకున్నా కేంద్రప్రభుత్వం డబ్బు యివ్వాలికదా ? ఇదివరకు జూన్ మొదటివారంలో సాగయ్యే భూములను అదేరీతిగా సాగుచేయడానికి గ్యారంటీ కూడ కేంద్రప్రభుత్వం యివ్వవలసి వుంటుంది ప్రతి నది విషయంలో కూడ యిది వస్తుంది. రెండుమూడు రాష్ట్రములగుండా ప్రవహించే నదులున్నపుడు వాటికి సంబంధించి ఆయా రాష్ట్రాల ప్రతినిధులతో River Boards ఏర్పాటు చేయడం అవసరం ఆయా రాష్ట్రప్రభుత్వాలు check up చేసుకోడానికి పూర్తి హక్కులతో కూడిన రివర్ బోర్డులు ఉండకపోతే పైనున్నవారు ఏమి చేస్తున్నారో క్రింది వారికి తెలియదు. ప్రభుత్వంవారు యీ సూచనను ఆలోచించి insist చేయాలని కోరుతున్నాను. అన్ని రాష్ట్రములకు సంబంధించిన ఇంజనీర్లు రివరు బోర్డులలో ఉండాలి గోదావరి నీటిలో 400 శతకోటి ఘనపుటడుగుల నీరు తీసుకోడానికి ఉందా లేదా అనే వాదన అట్టే పెట్టండి. మాకు సలహా చెప్పినవారు వారిదగ్గరున్న నీటిని tunnels పెట్టుకొని కేంద్ర ప్రభుత్వంనుంచి ఎందుకు డబ్బు తెచ్చుకో కూడదు అని వారు వాదన చేయడానికి ఉన్నది. అంతేకాదు, 400 శతకోటి ఘనపుటడుగులతోపాటు ఇచ్చంపల్లి దగ్గర ప్రాజెక్టు కట్టినట్లయితే అభ్యంతరం లేదని చెబుతున్నారు. కాని, ఇచ్చంపల్లి ప్రాజెక్టుకట్టినట్లయితే శిరివంచ తాలూకా, ఆ పట్టణం కొన్నివందల చదరపుమైళ్ళు మునిగిపోతుంది. అది తెలుగు ప్రాంతమే అయినా యీనాడు మహారాష్ట్రలో నున్నది. States Re-organization సందర్భంలో హైదరాబాదు అసెంబ్లీ తెలుగువారు ఎక్కువగా ఉన్నారు కాబట్టి శిరివంచ తాలూకాను ఆంధ్రప్రదేశ్ లో కలపాలనీ, రాజుల ప్రాంతంలో మహారాష్ట్రులు అధిక సంఖ్యలో నున్నారు కాబట్టి దాంట్లో కలపాలనీ పాస్ చేసింది. ఆ ఒడంబడికను అన్ని పార్టీలుకూడ చర్చించాయి. ఆనాడు శిరివంచ తాలూకా మధ్య ప్రదేశ్ లో ఉన్నది కాబట్టి మధ్య ప్రదేశ్ శాసనసభ తీర్మానం చేయలేదు కాబట్టి ఢిల్లీలోని శ్రీ పంత్ గారు మధ్యప్రదేశ్ ను సంప్రదించకుండా ఎట్లా చేస్తారు అన్నాను. మహారాష్ట్రలో అన్ని పార్టీలు అంగీకరించాయి. ఆ దృష్టితో హైదరాబాదులో పాస్ చేశాము. మహారాష్ట్రులున్న రాజుల ప్రాంతం మహారాష్ట్రకు యిచ్చాము. మా తెలుగుప్రాంతం ఎందుకు యివ్వలేదు అంటే అది యిప్పుడు లాభంలేదు అన్నారు. శిరివంచలోని లక్ష జనాభాలో 50 వేలమంది తెలుగువారు, 25 వేలమంది తెలుగు ప్రజలనబడే గోండ్లు ఉన్నారు. ఇప్పుడు నేనీవిషయం చేపట్టేవడం లేదనుకోండి. ఇచ్చంపల్లి దగ్గర

ప్రాజెక్టు కట్టితే శిరివంచలో కొంత ప్రాంతం మునగడం తథ్యం బొంబాయి ప్రభుత్వం వారు శిరివంచ మునిగిపోతుంది కాబట్టి కట్టుకోవద్దు అని మొదలు పెట్టితే యింకెక్కడ బాధ పడతాము చెప్పండి! మా భూమి మునిగిపోతుంది కాబట్టి కట్టడానికి వీలులేదు. నష్టపరిహారం యివ్వాలి అంటారు లేకపోతే సాధ్యం కాదంటారు. మధ్యప్రదేశ్‌లో గోపాల పట్టణం మునుగుతుంది అందు చేత మధ్యప్రదేశ్ వారుకూడ ఒప్పుకోవాలి అక్కడ గోండు ప్రజానీకం ఉన్నది. ఆ ప్రాంతం కావాలనే సంగతి వదిలిపెట్టి ఉపయోగకరమైన ప్రాజెక్టులను కట్టేటప్పుడు ఏయే ప్రాంతాలు మునుగుతాయో వాటి విషయం కేంద్ర ప్రభుత్వం నిర్ణయించాలి మహారాష్ట్ర ఏర్పడినప్పుడు గుజరాతీలో తాపనది రిజర్వాయరు కట్టితే అ ప్రాంతం అంతా మునుగుతుందని దానిని గుజరాత్‌లో చేర్చారు. మాకు అభ్యంతరం లేదు ప్రాజెక్టు కట్టుకోండి అనవచ్చు కాని ఉన్న పరిస్థితి యిది

ఈ మూడు రాష్ట్ర ప్రభుత్వాలు సమావేశమై మనకు నష్టంలేని రీతిగా ఎంతవరకు నీరు యివ్వడానికి అవకాశం ఉంటుందో చూడాలితప్ప ఆర్బిట్రేషన్ అనేదానికి నేను తయారుగా లేను అంత నిష్పక్షపాతంగా వుండే ఆర్బిట్రేటరు నాకు కనిపించడంలేదు. మొదటిది, రెండవది, ఎందుకోసమై ఆర్బిట్రేషన్‌కు పోవాలి? రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి చర్చించుకుని ఒకనిర్ణయానికి రాలేనప్పుడు ఎవరో ఒక ఆర్బిట్రేటరును వేస్తే అతని ఇష్టంవచ్చినట్లు చేస్తాడు. భట్టిప్రోలు పంచాయతీ మాదిరి చేస్తాడు, ప్రతి జిల్లాలోను ఇటువంటి సామెతే వుంది, పిల్లుల తగాదా కోతులు తీర్చినట్లు చిన్నపుడు పుస్తకాలలో చదువుకున్నాము, ఆ మాట చెబితే ముతకగా ఉంటుంది కేంద్రప్రభుత్వం కూడా ఉంది రాష్ట్రాల ప్రతినిధులు కలుసుకుని న్యాయంగా చర్చించుకుని ఎవరికి నష్టంలేనిరీతిగా వారికి ఏమైనా సదుపాయం చేయగలమో, లేదో ఆలోచించుకోవచ్చు, అలా కాక మాకు హక్కు ఉంది, కోర్టుకు పోతాము, ట్రిబ్యునల్‌కు పంపుతాం అంటే ఎందుకోసం పంపించాలి ? ఎందుకు ఆర్బిట్రేషన్‌కు పంపించాలని నేను అడుగు తున్నాను. కూర్చుని చర్చించండి ఎందుకు తేలదు? Facts కప్పిపుచ్చి అర్థం లేని వాదనలుతెచ్చి ప్రజలను confuse చేయడానికి ప్రయత్నిస్తే తప్ప రాష్ట్ర ప్రభుత్వాలు కూర్చుని చేయలేవా ? మాట్లాడితే ట్రిబ్యునల్‌కు పోతాం. ఆంధ్రులు మొండితనంగా stubborn గా ఉంటున్నారనే పద్ధతి ఈ సమస్య పరిష్కారానికి తోడ్పడదు, ఇది అంతా కృష్ణానీటి గురించి.

ఇక గోదావరి నీటి విషయం. 1951 లో చేసిన అంచనా ప్రకారం గోదావరిలో 2500 శతకోటి ఘనపుటడుగుల నీరు ఉంది. ఆ బేసిన్ మీదనే నీటిని

పంచడం జరిగింది States reorganisation తరువాత అయిన మార్పులు బట్టి అటూ ఇటూ సర్దుబాట్లు చేస్తే, మహారాష్ట్రం వాటాకు ఇంచుమించు 512 శతకోటి ఘనపుటడుగుల నీరు ఇవ్వడం జరిగింది, ఆంధ్రప్రదేశ్ కు 1762 శతకోటి ఘనపుటడుగుల నీరు ఇవ్వడం జరిగింది మధ్యప్రదేశ్ వాటాకు 232 శతకోటి ఘనపుటడుగుల నీరు వచ్చింది, ఒక్క మంజీరానుంచే గోదావరిలోనికి నీరు వస్తుంది కాబట్టి మైసూరుకు 5 శతకోటి ఘనపుటడుగుల నీరు మాత్రమే ఇచ్చారు. ఏ కారణంచేతనో ఒరిస్సాకు 1951 ఒడంబడికలో ఏమీ ఇవ్వక పోయినా, ఎందువల్లనో omit చేసినా, వారికి ఇవ్వవలసివస్తే ఆంధ్ర కోటా నుంచి ఇస్తామని మంత్రిగారు ఉద్ఘాటించారు. కేంద్ర జల విద్యుచ్ఛక్తి సమితి చెప్పిన ప్రకారం ఒరిస్సాకు సుమారు 30 శతకోటి ఘనపుటడుగులను కేటాయించారు. అది న్యాయంగా వుంది. అయితే గోదావరిలో 2000 శతకోటి ఘనపుటడుగులకుపైగా నీరు ఉండడంవల్ల ఎవరికైనా ఇవ్వడానికి వీలుండవచ్చును. ఈ రకమైన కేటాయింపుతో సంతృప్తి పడకుండా బొంబాయి ప్రభుత్వంవారు 1360 శతకోటి ఘనపుటడుగుల వరకు కావాలని అంటున్నారు మధ్యప్రదేశ్ వారు 480 శతకోటి ఘనపుటడుగులు, ఒరిస్సావారు 224 శతకోటి ఘనపుటడుగులు కావాలని అంటున్నారు. ఇవి అన్నీ చేరిస్తే 2064 శతకోటిఘనపుటడుగులు అవుతుంది మిగిలింది 436 శతకోటి ఘనపుటడుగు లుంటుంది ఇదివరకే గోదావరిక్రింద రామప్ప, లక్కవరంవంటి చెరువుల నన్నింటిని కలిపి తీసుకుంటే 450 శతకోటి ఘనపుటడుగుల వరకు సాగు అవుతోంది. అటువంటప్పుడు 436 శతకోటి ఘనపుటడుగుల నీరును మాత్రమే మనకు ఇచ్చారంటే సాగుచేసుకునే భూమిలో కొంతభాగాన్ని ఆపుచేసుకోవాలే తప్ప మరొక మార్గంలేదు. దీని అర్థం ఏమిటి? పోచంపాడు మీడియం ప్రాజెక్టు కూడా కట్టడానికిలేదు, ఇచ్చంపల్లి, ఈపూరు కట్టడానికి లేదు. ఆఖరుకు కిన్నెరసాని కట్టడానికి కూడా లేదు. కొత్తగూడెం దగ్గర ఫ్యాక్టరీ పెట్టినపుడు అక్కడ అవసరమయ్యే నీటికోసం కిన్నెరసానిమీద చిన్న ప్రాజెక్టు కట్టుకోవాలన్న వీలులేదన్నమాట. గొంతెమ్మ కోరికలతో బేరంచేసి ప్రజలను బూకరించడానికి ఇటువంటి వాదనలు చేస్తే చెప్పలేనుకాని 2500 శతకోటి ఘనపుటడుగులు మాత్రమే guaranteed గా గోదావరిలో నీరువున్నపుడు ఇటువంటి డిమాండు పెడుతున్నారంటే అసలు వున్న హక్కు గురించికాని ప్రజల స్థితిని గురించికాని ఆలోచించి అడిగారా అనేది కనుక్కోవలసివుంటుంది. కోరాము, అవతల ఎంత ఇస్తేఅంతే అనే ధోరణి కనిపిస్తోంది. ఒకే దేశంలోవుండే రాష్ట్రప్రభుత్వాలమధ్య ఇలాంటి బేరం, ఇలాంటి డిమాండు న్యాయమైనదికాదు. ఈ సంగతి వారికి చెప్పాలి. గొంతెమ్మ కోరికలు కాకపోతే ఏమిటి చూడండి. మధ్యప్రదేశ్ వారు 480

శతకోటి ఘనపుటడుగులు అడిగారు. ఏమి చేసుకుంటారయ్యా అంటే, వ్యవసాయం కోసము అని కొంచెము ఎక్కువో తక్కువో 202 వరకు చెప్పి 'మేము విద్యుచ్ఛక్తి తయారు చేసుకోడానికి రిజర్వాయరు కట్టుకోవాలని అనుకున్నాము, ఒక రిజర్వాయరు నుంచి మరొక రిజర్వాయరుకు పడవలు పోవడానికి వీలుగా నావిగేషన్‌కు నీరు స్టోరేజి చేయడానికి 200 శతకోటి ఘనపుటడుగుల నీరు ఆవిరి అయిపోతుంది, ఆ నీరు మాకు ఇవ్వాలి' అని అంటున్నారు. మనకు వ్యవసాయానికే నీళ్ళు, అందుకు నీళ్ళు కావాలని అనుకుంటుంటే వారికి యితర అవసరాలున్నాయి కాబట్టి 480 శతకోటి ఘనపుటడుగులు కావాలి అంటున్నారు మధ్యప్రదేశ్ ఏమయినా నీరులేని ప్రాంతమా? అంటే వర్షాలు ఎక్కువగా పడి జనాభా తక్కువగా ఉన్న ప్రాంతం అది రిజర్వాయర్ కడతాము, నీరు ఆవిరి అయిపోతుంది కాబట్టి ఎక్కువ నీరు కావాలి అని అడగడం ఏరకముగా చూచినా అన్యాయము. మధ్యప్రదేశ్ సంగతి అది. ఇక బొంబాయి రాష్ట్రం సంగతి. గోదావరిలో నీరు చాలా ఉందికనుక వారికి ఇస్తే ఏమి అనే విషయంకూడా ఉంది ఆంధ్రప్రదేశ్‌కు నష్టంలేని రీతిగా పూర్తిగా నీరు ఇచ్చిన తరువాత అదనంగా నీరుంటే కావాలంటే వారు తీసుకోవచ్చును. 1951 ఒడంబడిక ప్రకారం పోచంపాడు ప్రాజెక్టుకు 217 శతకోటి ఘనపుటడుగులు కేటాయించబడింది. ఇపుడు ఆ నీరు ఇవ్వము అని చెబుతారా అనేది వారిని కనుక్కోవాలి. పోచంపాడు ప్రాజెక్టును ఇంతవరకు ఆరంభించనేలేదు కడెం మాత్రమే చేశారు కాని గోదావరినుండి **north canal** కూడా తీయలేదు, ఈ సందర్భంలో వారి వాదన కూడా చాలా పొరపాటైన వాదన గోదావరి వాలీస్కీము అని ఒకటి ఉంది 1943 లోనే హైదరాబాదు ప్రభుత్వం ఇన్వెస్టిగేట్ చేయడానికి మొదలుపెట్టి **blueprints**, అన్నీ తయారు చేశారు. ఆ రోజున హైదరాబాదునుంచి చేసిన ప్రకటనలు మేము స్టడీచేసి గోదావరిపై బ్రహ్మాండంగా తయారు అవుతుందని అనుకున్నాము. 1946 లో ఇంకా ముందుకు వెళ్ళారు 1948 ఆరంభంనుంచి మొదటి దశలో కడెం ప్రాజెక్టు నిర్మించారు. మేము ఎస్టిమేట్స్ కమిటీలో వెళ్ళినపుడుకూడా పరిశీలించాము కడెం దగ్గర కట్టేబదులు కృష్ణాపురం దగ్గర కట్టివుంటే ఎక్కువ ఉపయోగం ఉండేదని చెప్పాము. అయిపోయిందేదో అయిపోయింది. 1948 లోనే ఆరంభించిన గోదావరి వాలీ ప్రాజెక్టులోని భాగమే కడెం ప్రాజెక్టు దాని మారురూపమే పోచంపాడు. హైదరాబాదు ప్రభుత్వం చేత శాన్క్షనై 1951 లోనే పని ఆరంభించి ఇంతవరకు వచ్చిన తరువాత ఈ రోజున మేము అంగీకరించము, అంతనీరు ఇవ్వము అనడంలో న్యాయం ఏమివుంది? కరీంనగర్, నిజామాబాదు, అదిలాబాదు, వరంగల్లు ఖమ్మం

జిల్లాలలో సాగుకావలసిన 15, 18 లక్షల ఎకరాలను వదులుకుని ఏమీడియం ప్రాజెక్టునో అంగీకరించవలసి ఉంటుంది కరీంనగరు, ఆదిలాబాదు జిల్లాలకు మాత్రమే నీరు అందుతుంది. అందుచేత అటువంటి పరిస్థితిని మనం అంగీకరించడానికి వీలులేదు మంత్రిగారుకూడా చెప్పారు ఇంతకుముందువున్న మంత్రిగారు వెళ్ళినపుడు తమకు ఏ అభ్యంతరమూ, ఏ చిక్కూ లేదని అన్నారు. ఇప్పుడున్న మంత్రిగారు వెళ్ళినపుడు భయపడవద్దని వెంటనే ఆర్డర్లు పంపుతామని అన్నారు ఆఖరుకు పంపిన ఆర్డరు (1) పోచంపాడు కట్టడానికి లేదని! నాగార్జున సాగర్ రెండవదశ తిరిగి ఒడంబడిక జరిగేవరకు ఆపివేయాలని ! ఇది ఏమంత న్యాయం! మన మంత్రులను ప్రభుత్వాలను చిన్న చిన్నవి. చేస్తామనిమాయచేసి ఆఖరుకు మీరు వాడడానికి వీలులేదు అని పేచీ పెట్టడం ఒకేదేశంలో రెండు రాష్ట్రప్రభుత్వాలమధ్య జరుగవలసిన పద్ధతికాదు అంతేకాదు ఇద్దరు పెద్దమనుష్యులమధ్య కూడా ఈ రకంగా వ్యవహారం జరగడం న్యాయంకాదు. ఒకరోజున మాట అనుకున్నాం అంటే ఆ మాటకు గౌరవం ఉండేట్లా చూసుకోవాలి. ఇదంతా ఏదో శత్రువును కాలుపట్టి లాగడానికి ప్రయత్నం చేసినట్లు ఉంది కాని ఇరుగుపొరుగు రాష్ట్రాలు కొన్నివేల సంవత్సరాలుగా ఒకే జాతిగా ఒకే సాంప్రదాయాలతో ఉంటున్న ప్రజలకు చెందిన సమస్యలు adjustment చేసుకోవాలనే దృష్టితో కాకుండా ఈ ఎత్తుగడలు అవలంబించడం చాలా చిక్కుతో కూడి ఉంది. అంతేకాదు. పోచంపాడు దగ్గర అదనంగా వార్ధానుంచో పెన్ననుంచో ప్రాణహితనుంచో పెట్టుకోవాలని పోచంపాడు భగ్నంచేసి దీనికి నీళ్ళు యివ్వమని చెప్పడానికి ప్రభుత్వం అంగీకరించడం చాలాకష్టం అది కూడా మనం దృష్టిలో పెట్టుకోవాలి. వారికి నీరు లేదు కాబట్టి అంటే 51 వ సంవత్సరపు ఒడంబడిక ఎందుకు ఒప్పుకున్నారు ? ఈరోజు నీరుందని ఇంజనీర్లు అంటున్నారు సహ్యాద్రి అమధ్యనున్న అజంతా ఎల్లోరా కొండలప్రాంతంలో పడ్డ వర్షమును కొంతవరకు divert చేయడానికి వీలుంటే కొంత సాగుచేసుకోడానికి వీలుంటుందన్నారు. అది పూర్తిగా బొంబాయి ప్రభుత్వం ఇన్వెస్టిగేషన్ చేయలేదని వారిచ్చిన మెమోరాండంలోనే ఉంది. పోచంపాడును బ్రతికించుకోవాలి. తెలంగాణాలో ఉన్న నాలుగైదు జిల్లాలలోని మెట్ట ప్రాంతాలకు నీటిని గ్యారంటీ చేసుకొని సాగుచేసుకోవాలనుకుంటే పోచంపాడు క్రింద 51 లో కేటాయించిన నీటిని తగ్గిస్తే ఆంధ్రప్రదేశ్‌కు చాలా నష్టం కలుగుతుంది అనే విషయాన్ని దృష్టిలో పెట్టుకోవాలి. ఇక ఒరిస్సా ప్రభుత్వం గురించి తీసుకుందాం. ఒరిస్సా ప్రభుత్వం 224 శతకోటి ఘనపుటడుగుల నీరు

కావాలంటున్నారు కావలసినంత నీరుంది, 224 శతకోటి ఘనపుటడుగుల నీరు యిచ్చినా చిక్కు లేదని కొంతమంది అనుకోవచ్చు కాని అంత తేలికగా యీ సమస్యను చూడకూడదు ఆఖరుకు 224 శతకోటి ఘనపుటడుగుల నీటిని యేమిచేసుకుంటారు ? వ్యవసాయానికి ఉపయోగిస్తారా ? వ్యవసాయానికి ఉపయోగిస్తే తప్పకుండా అంగీకరించవచ్చు. విద్యుచ్ఛక్తికి పెట్టాలి కాబట్టి కావాలంటారా విద్యుచ్ఛక్తి వారివారి ప్రాంతంలో పెట్టుకుంటే నీరు ఎట్లానూ వస్తుంది కాబట్టి అభ్యంతరం లేదు అది కాదు ఒరిస్సా ప్రభుత్వం చేస్తున్నది సీలేరు నది తీసుకోండి దానిమైన మాచఖండ్ దగ్గర 48 లో ఆరంభించాం. పేచీలు వచ్చాయి 1,10,000 కిలోవాట్ల విద్యుచ్ఛక్తి ఉత్పత్తి అయితే దాంట్లో 30 పాళ్ళు ఒరిస్సాకు 70 పాళ్ళు మనకు అని నిర్ణయించుకున్నాం ఆ 30 పాళ్ళనైనా వారు ఉపయోగించుకుంటున్నారా అంటే అదీ లేదు ఆ 30 పాళ్ళను కూడా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం డబ్బు కట్టి ఉపయోగించుకుంటున్నది హీరాకుడ్ దగ్గర మహానదికి రెండవదశ పూర్తికాలేదు మహానది వరదలను అదుపులో పెట్టడానికి బ్రహ్మాండమైన ప్రాజెక్టులు కట్టుకోవాలి. గోదావరి, శబరి, సీలేరులమీద వారు కట్టేది యేమీ లేదు. అయినప్పటికీకూడా ఒరిస్సా ప్రభుత్వం నీరు కావాలంటున్నారు. 1948 లో చేసుకొన్న ఒడంబడిక ప్రకారం సీలేరు నది నుంచి వారు వ్యవసాయంకోసం నీరు తీసుకునే హక్కు వారికేమీ లేదు. సరిహద్దున ఉన్న సీలేరు నదిమీద విద్యుచ్ఛక్తిలో వారిభాగంగాని వ్యవసాయానికి నీరు తీసుకునే హక్కు లేదు ఆ ఒడంబడికప్రకారం, లేక పోయినా మనం సీలేరుమీద మాచ్‌ఖండ్ దగ్గర విద్యుచ్ఛక్తి పథకాన్ని వేసుకున్నాం, పేచీలు మొదలు పెట్టారు పేచీలు పెడితే నీరయినా వారు తీసుకోడానికి మన ప్రభుత్వం అంగీకరించినది, గతసంవత్సరం అంతకుముందు సంవత్సరం అంగీకరించినది ఈమధ్య ఒరిస్సా మెమోరాండం చూసుకుంటే వారు బలిమల ప్రాజెక్టు కడుతున్నారన్నారు. దాంట్లో నాలుగవదశలో ఉన్న హైడ్రో ఎలక్ట్రిక్ పవర్ స్టేషన్ మునిగి పోతుంది. ఆ నాలుగవ దశలో మేము తీసుకు రాదలచుకున్న కొన్నివేల ఎకరాలు కూడా మునిగి పోతుంది కాబట్టి రామపాదసాగరును ఆపివేసుకున్నా యిప్పూరు దగ్గర గోదావరి వరదల నివారణకు 210 అడుగుల డాం కట్టబోతున్నారు. అది 150 అడుగుల పైన కట్టడానికి వీలులేదన్నారు ఆ విధంగా కడితే నాలుగవదశలో పవరుస్టేషను మునిగిపోతుంది కాబట్టి మా ప్రాంతంలో ఐదు నుంచి పదివేల ఎకరాలవరకూ మునిగిపోతుంది కాబట్టి ఏ పరిస్థితిలోమా కట్టడానికి వీలులేదని మాటిమాటికి అంటున్నారు. కాని గోదావరి వరదలవల్ల 12 లక్షల ఎకరాలు ఎప్పుడూ సాగవుతున్న భూమికి నష్టం కలుగుతుంది. గోదావరి డెల్టాలోని 40

లక్షల జనాభా ప్రాణాలు అరచేతిలో పెట్టుకుంటారు. 53లో 59లో బ్రహ్మాండమైన వరదలు వచ్చేసి 59 లో ఒక నెలరోజులు 60 అడుగులుపైగా గోదావరి ప్రవహించి గట్లుతెగిన పరిస్థితివచ్చింది. వరద నివారణకోసం ప్రాజెక్టు ఆలోచించడానికి లేకుండా వారు ఇప్పూరుదగ్గర కట్టడానికి లేదంటారు. 10 వేల ఎకరాలభూమి మునిగిపోతుంది 20 వేల కిలోవాట్ల విద్యుచ్ఛక్తి తయారుచేసే పవరుస్టేషను బలిమెల దగ్గర మునిగిపోతుంది ఏ పరిస్థితిలోనూ 150 అడుగులకు మించి కట్టుకోకూడదంటే లేచి చూసుకోవాల్సి ఉంటుంది "ఏమిటి ఈ సీలేరు గొడవ, ఏమిటీ బలిమల గొడవ" అని ప్రభుత్వం అచ్చువేయించిన పుస్తకాలు అడిగాను. మన ప్రభుత్వంవారు దయతో యిచ్చారు. అదంతా చూస్తే అసలు వారికి వ్యవసాయానికి నీటిహక్కు యివ్వడమే పొరపాటు ఎందుకంటే వారు ఎక్కడ వ్యవసాయం చేయబోతున్నారు? కోరాపుట్టిజిల్లాలో మలకనగిరి తాలూకాలో మిత్తిలి, వెంకటాపురం ఫిర్కాలలో వ్యవసాయం చేయాలని ప్రయత్నం. ఈ రెండు ప్రదేశాలూ ఎటువంటివి ? మలకనగిరి వైశాల్యం 2,280 చదరపుమైళ్లు జనాభా 1,10,000. చదరపు మైలుకు 20 మంది చొప్పున ఉన్నారు మొత్తం ఆంధ్రదేశంలో సగటున చదరపు మైలుకు 370 మంది ఉన్నారు. కోస్తాజిల్లాలలో చూసుకుంటే చదరపు మైలుకు వేయి మంది ఉన్న ప్రదేశాలున్నాయి. చదరపుమైలుకు 500 మంది ఉన్నప్రదేశాలున్నాయి. ఒక చదరపుమైలుకు 20 మంది నివశిస్తున్న ప్రదేశంలో 2,40,000 ఎకరాలవరకు సాగయ్యే భూమికోసం బలిమెలప్రాజెక్టు కడతామంటే చదరపు మైలుకు 20 మంది 2,40,000 ఎకరాలను సాగుచేయడం అసంభవమైన విషయం. సాగుచేయడానికి భూమి ఎటువంటిది ఉంది? అడవి ఉంది. బ్రహ్మాండమైన అడివి ఉంది రామాయణకాలంనాటి దండకారణ్యంవలె అన్నిటికన్న దట్టంగాఉన్న అడివి. రెండులక్షల ఎకరాల అడివినికొట్టి సాగు చేస్తారట. అడవులను preserve చేయాలని ఒకప్రక్కన అంటున్నారు. Preserve చేయకపోతే వరదలు బ్రహ్మాండముగా వస్తాయి కాబట్టి అడవులు పెంచాలని ఒకప్రక్క అంటారు రాష్ట్రంలో 25% కంటె తక్కువ అడవులు ఉండకూడదు, గ్రామాలను తొలగించి అడవులను పెంచాలని చెబుతూఉన్నా అడవులను తెగగొట్టడం ఎందుకో అర్థంకాదు. రెండులక్షల ఎకరాల అడవిని కొట్టివేయడం కేంద్రప్రభుత్వం గాని, ఏ ప్రభుత్వం కూడా అంగీకరించవలసిన విషయం కానేరదు. ఇటువంటి పొరపాటు ఒరిస్సాప్రభుత్వం మాత్రం చేస్తుందనడంలేదు. హైదరాబాదులో కడెంప్రాజెక్టు స్కీము వేసినప్పుడు లక్ష ఎకరాలకు పైగా అడవినికొట్టి సాగుచేయాలని అనుకొన్నారు. దానిగురించి ఎస్టిమేట్సు కమిటీలో వచ్చింది. ఆంధ్రప్రదేశ్‌లో అడవులు కావాలని ఒకప్రక్కన

అంటున్నాం. మరొకప్రక్కన అడవులు కొట్టాలనడం పనికిరాదు. ప్రాజెక్టు మొదలుపెట్టలేదు కాబట్టి లక్సెట్టిపేటదాక ఆపుచేయాలిగాని కొండలోంచి సొరంగం కొట్టి చెన్నూరుదాకా రావడానికి వీలులేదు పొమ్మని వ్రాశాము. ఇది ఎవరుచేసినా తప్పే నేను యిది ఎందుకు చెబుతున్నానంటే యీరోజు మనలోని చిన్నచిన్న అవకతవకలను మనంకూడా చెప్పుకొని మేము జాగ్రత్తగానేఉన్నాం అని చెప్పడానికి ఇది పరీతిగా న్యాయమంటారోచెప్పండి. అంతేకాదు "దండకారణ్యం మేము సాగుచేస్తాము దానికి నీరుకావాలి"అని వారు అంటారు శబరిలో నీరువుంది అక్కడ ప్రాజక్టు కట్టుకొంటామంటే మనకేమీ అభ్యంతరంలేదు. 200 t. m c కాదుకదా ఇంకో 50 t. m c తీసుకోమనండి కాని బలిమిలప్రాజక్టు వల్ల వచ్చేచిక్కు మన ప్రభుత్వదృష్టికి తీసుకొనిరాక తప్పదు ఇప్పూరుదగ్గర రామపాదసాగర్ కట్టుకొంటే వచ్చే నష్టమేమిటి? అడవి కొట్టివేస్తారు వున్న అడవిని కొట్టివేసినతరువాత ఇప్పూరుదగ్గర ప్రాజక్టు కట్టకపోతే గోదావరివరద మరింత ఉధృతముగా వచ్చి నాశనముచేసి ఏ 100 కోట్లో, 200 కోట్లో నాశనమయితే, ఆరోజున మేల్కొని ఆ వరదను ఆపుచేసేదానికి ప్రయత్నములు చేయడముతప్పితే మరేమీకాదు. ఒరిస్సావారు "మాకు నీరువుంది మీరు వరదను ఆపుచేసేదానికికూడ ప్రాజక్టు కట్టుకోడానికి వీలులేదు. మునిగిపోతారా మునిగిపోండి" అని చెప్పుతోంది. ఏమైన ఇప్పూరువద్ద కట్టుకోకూడదని ఒప్పందం చేసుకున్నారా అంటే నాకు తెలిసినంత వరకు ఏమీ చేసుకోలేదు ఈవాదన వారు ఎప్పుడూ తేలేదు. కాబట్టి ఆ 4th stage బలిమిల మాన్పించుకోవలసి ఉంటుంది. అడివికొట్టి వ్యవసాయము చేయడము ఎందుకో, బలిమిల మీదుగా నీరు ఇవ్వడమువల్ల అక్కడినుంచి సొరంగం త్రవ్వి నీటిని తీసుకొనివెళ్ళి అడవిని సాగుచేయ దలచుకొన్నారు వారికి ఇంకొక మార్గము లేదా? అంటే శబరీ నదికి చిత్రకోట అనే ప్రదేశమువద్ద చక్కని ప్రాజెక్టు కట్టుకొనే దానికి అవకాశాలున్నాయని కేంద్ర జలవిద్యుచ్ఛక్తి సంఘం చేసిన పరిశోధనలవల్ల తేలింది, వారి map లో clear గా వుంది. చిత్రకోటలో ప్రాజెక్టు కడితే సొరంగం త్రవ్వకుండా నీరు తేలికగా పారుతుంది. చిత్రకోట అనే స్థలము మధ్యప్రదేశ్ లో వుంది. అక్కడ ప్రాజెక్టు కట్టి 240 వేల ఎకరాలు సాగుచేసుకోవచ్చు. బలిమిలనుంచి సొరంగం త్రవ్వి విద్యుచ్ఛక్తిమీద వ్యవసాయము చేసే దానికి వీలుకాదు. చేస్తాము అంటే అది ప్లానుకాదు. దుర్వినియోగ మవుతుంది. బలిమిలలో ప్రాజెక్టు కట్టినా, గుంటివాడలో ప్రాజక్టు కట్టినా మనము సగం డబ్బు ఇచ్చుకోవాలనే ఒడంబడిక మన స్కీము ప్రకారము గుంటివాడలో

కడితే 14 కోట్లు అవుతుంది. బలిమిలలో కడితే 27 కోట్లు అవుతుంది. 13 కోట్లు అదనముగా పొట్టుకోవలసి వస్తుంది గుంటివాడలో కడితే వారు 7 కోట్లు మనము 7 కోట్లు ఇచ్చుకోవలసి ఉంటుంది. గుంటివాడలో కడితే 27 కోట్లు అవుతుందని బలిమిలలో కడితే 14 కోట్లు అవుతుందని వారు చెబుతున్నారు. ఇక్కడకూడ కేంద్ర జల విద్యుచ్ఛక్తి సంఘం ఎలా ప్రవర్తిస్తుందో నాకు తెలియదు, ఇప్పుడే ప్లానింగు పుస్తకము ఇచ్చారు ఇందులో 3 కోట్ల రూపాయలు బలిమిల ప్రాజక్టు కోసము మనవాటాగా కేటాయించమ జరిగింది అది అంతా ప్లానింగు విషయము వచ్చినప్పుడు చూసుకొందాము. చౌకగావున్న ప్రాజక్టును వదులుకొని ఇంకో 13 కోట్లు అదనముగా అయ్యేదాని కోసము వెళ్ళనను వరదవచ్చి ముంచుతోంది. దానిని కట్టుకొనే దానికి డబ్బులేదు" అని ఈ రకముగా ప్లానులు వేయడము న్యాయముకాదు. అక్కడ నీరువుంది కాబట్టి వారి వ్యవసాయానికి కావాలంటే కొద్దిగా తీసుకోవచ్చు విద్యుచ్ఛక్తి కోసం ఎక్కువ కావాలన్నా చర్చించుకోవచ్చు కాని గోదావరి వరద నివారణకు ఇప్పూరువద్ద ప్రాజక్టు కట్టుకొంటామంటే అడ్డమువచ్చి "మేము అడవికొట్టి సాగు చేసుకో బోతున్నాము ఈ లోపల విద్యుచ్ఛక్తికోసం ఖర్చుపెడితే మీరు సగము డబ్బు ఇచ్చుకోవాల"నే రకముగా అనడము ఆంధ్రప్రజల దృష్టిలోగాని, భారత దేశముయొక్క దృష్టిలోగాని ఇది దుర్వినియోగముచేసే ప్లానుకాని మరొకటి కాదు చిత్రకోటవద్ద తేలికగా ప్రాజక్టు కట్టేదానికి వీలుంటే అక్కడనుంచి నీరు తెచ్చుకోకుండా 6 లక్షల కిలోవాట్ల విద్యుచ్ఛక్తిని తయారుచేయగలిగిన సీలేరు నీటిని పాడుచేయవలసిన అవసరము ఎందుకు వచ్చిందో నాకర్థము కావడము లేదు, ఇది ఒరిస్సా ప్రభుత్వముయొక్క వ్యవహారము. ఇదివరకు కేంద్ర ప్రభుత్వము మనకు ఇచ్చిన వాటాను జాగ్రత్తగా చూచుకొని తరువాత ఏ నదిపైన ఏ ప్రాజక్టు కట్టినా అది ఈ రాష్ట్రములో వుంది, ఇంకో రాష్ట్రములో వుంది అనే పేచీలు పెట్టుకోకుండా వ్యవహారము చేయాలని నేను కోరుతున్నాను. 1951 ఒడంబడిక అనుసరించి మనము ఏమీకూడ వైదొలగవలసిన అవసరము లేదు. ఇతరులకు అన్యాయముచేసి మనకు ఎక్కువ ఇమ్మన్నది ఏదీలేదు దీనిని గూర్చి లోతుగా చూడక బుకాయించడమువల్ల పనికాదు. ఇది కాంగ్రెసు పార్టీ మధ్య వచ్చిందికాదు. కమ్యూనిష్టుపార్టీ మధ్య వచ్చింది కాదు; నేను లోతుగా ఆలోచించి సమాధానపడితే చాలదు ఇతర రాష్ట్రాలలోని అన్ని పార్టీల వారిని ఒప్పించగలిగి వుండాలి అందుకోసము లోతుగా study చేసిన తరువాతనే ఆంధ్రప్రజల కోర్కె న్యాయమైనదని 1951 ఒడంబడిక గొంతెమ్మ కోర్కె కాదని సమాధానానికి వచ్చాను. మైసూరు, మహారాష్ట్రాలకు నీరు అవసరమయినట్లయితే ఇతరపద్ధతులు ఆలోచించాలిగాని 1951 లో జరిగిన ఒడంబడికను

మార్చి చేయాలనేది సరికాదు 1951 ఒడంబడిక న్యాయమైనది కనుక నేను దీనిని బలపరుస్తున్నాను. దీనికి అదనముగా నీరువుంది అంటారా? "అది వేరే ఆలోచించుకొందాము, మా నీటిని మాకు తగ్గించకుండా అదనముగా నీరు వుందని రుజువు చేయగలిగితే అప్పుడు చూసుకొందాము" అని చెప్పండి ఏయే నదిమీద ఏయే ప్రాజక్టులు కట్టడానికి వీలుందో, ఎంత నీటిపారుదల వుందో తెలుసుడానికి River Boards వేయాలి దానిలో అన్నిరాష్ట్రాలకు చెందిన ఇంజనీర్లు వుండాలి ఇప్పుడు కడుతున్న ప్రాజక్టులన్నీ investigate అయిన తరువాత అధికముగా నీరు వుందని తేలితే అప్పుడు ఆలోచించవచ్చు. అప్పుడు నూటికి నూరుపాళ్లు నీరు తీసుకొన్నా అభ్యంతరం లేదు

అంతేగాక మనం అనుకొన్న ప్రాజెక్టులకు సంబంధించి కొన్నిప్రాంతాలు ఇతరరాష్ట్రాలలో వుందని కాకుండా, ఏదో ప్రాంతం మునుగుతుందని కాకుండా ఖచ్చితంగా కేంద్రప్రభుత్వం తగినచర్యను తీసుకోవాలి. ఇక నేను ఆఖరుగా ఆంధ్రప్రభుత్వానికి ఒక అప్పీలుచేస్తున్నాను ఈ విషయానికి సంబంధించి ఆంధ్రప్రజానీకానికి, అధికార పార్టీకి భేదంవుందని నేను అనుకోను. కృష్ణా గోదావరి నీటిపంపకానికి సంబంధించినంతవరకు నేను study చేయటానికి ప్రభుత్వం తనదగ్గరవున్న మెటీరియల్‌ను (అది రహస్యంకాదు కనుక) ఇచ్చారు. 1959 లో ఈ గొడవ ప్రారంభమైనప్పుడే ప్రతిపక్షంవారిని ఇతర పక్షాల వారిని ప్రభుత్వం కాన్ఫిడెన్స్‌లోనికి తీసుకొనివుంటే బాగుండేదని నేను చెబుతున్నాను. అది నేరంక్రింద, ఏదో విమర్శగా చెప్పటంలేదు. ఈ సమస్య ఇంతటితో ముగిసేదికాదు. ఎన్నిసంవత్సరాలు సాగుతుందో, ఎన్నో పత్రికలు ఎన్నోవిషయాలు వ్రాస్తున్నాయి. ఫ్రీ ప్రెస్ జనరల్‌లో అనుకొంటాను, దీనిని ట్రిబ్యూనల్‌కు పంపించాలని వచ్చింది. అయినా పత్రికలలో వచ్చినవన్నీ నిజం అనుకోటానికి వీలులేదు. ఈ పరిస్థితులలో ఆంధ్రప్రజల యొక్క ఆవేదన, ఆంధ్రప్రజలయొక్క కోర్కె కేంద్రానికి, ఇతర రాష్ట్రాలకు ద్యోతకం అయ్యేటట్లుగా చూడటానికి రాజకీయపార్టీలనే దృష్టిలో కాకుండా ఈ ప్రభుత్వానికి ఎప్పటికప్పుడు సలహాలను ఇవ్వటానికి, ఎసంబ్లిలోని ప్రతిపక్షం వారిని కాన్ఫిడెన్స్‌లోనికి తీసుకోవటానికి నేను ఈ ప్రభుత్వానికి ఒకసూచన చేస్తున్నాను. ఈ ఎసంబ్లీనుండి ఏడుగురిని, కౌన్సిల్‌నుండి ముగ్గురిని మొత్తం పదిమంది సభ్యులతో కృష్ణా, గోదావరి నీటిపంపకం సమస్యమీద ఎప్పటి కప్పుడు అవకతవకలను తెల్సుకొని ప్రభుత్వానికి సలహాలు ఇవ్వటానికి ఒక కమిటీని వేయాలని విజ్ఞప్తిచేస్తున్నాను. ఇతరరాష్ట్రాలతో పోట్లాడటంకాక సామరస్యంతో ఈ సమస్యను పరిష్కరించటానికి, మనహక్కులను జాగ్రత్తగా

కాపాడుకోనటానికి ఈ కమిటీనివేస్తే 'ఎసంబ్లీ ఒకచర్య తీసికొన్నది' అనే వాతావరణం ఏర్పడివుంటుంది. కనుక ప్రభుత్వం ఈ సూచనను జాగ్రత్తగా పరిశీలించి ఈ డిబేటు అయ్యేలోపుననే మొత్తం పదిమంది సభ్యులతో (ఎసెంబ్లీ నుండి 7, కౌన్సిల్ నుండి 3) ఒక కమిటీని వేయటం బాగుంటుందని చెబుతూ ఇంత సేపు ఓపికగా విన్న సభ్యులకు, సమయం ఇచ్చిన మీకు నా కృతజ్ఞతను తెలియచేస్తూ ఇంతటితో సెలవుతీసుకొంటున్నాను

*శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (సత్తెనపల్లి). అధ్యక్షా! ఆంధ్రులకు ఏలినాటి శని పట్టింది అనుకొన్నారు 1953 లో బహుశా వదిలింది కాబోలు ననుకున్నాము. కాని శని ఏడు సంవత్సరాలు వుంటుంది. కాని కొంత అను కూలంగా వుందేమో అనుకొన్నాము. ఈ రోజు చూస్తుంటే శని ఇంకా తొంగి చూస్తున్నాదేమోనని భయం వేస్తున్నది ఆంధ్రులు మద్రాసు రాష్ట్రంలో అనేక ఇెడదలుపడి ఎప్పుడు తెలంగాణాతో కలిసి మొత్తం రాష్ట్రాన్ని సాధి ద్దామా అనుకునే రోజుల్లో నీటిపంపకం తగాదా వచ్చినప్పుడు ఆంధ్రులలో చైతన్యం రావటం మధ్యతరగతిలోవున్న ఉద్యమం అడుగునపడివున్న ప్రజానీకా నికి వెళ్ళటం, ఆ సమయంలోనే అమరజీవి పొట్టి శ్రీరాములుగారు ఉపవాసం చేయటం, ఈ రెండు సమస్యలను పురస్కరించుకొని ఆంధ్రరాష్ట్రం రావటం సంభవించింది. అందులో ఒకటి నందికొండ సమస్య కృష్ణా నీటిపంపకం విష యము 1944 నుండి జరుగుతున్నకథ. మద్రాసులో ఆంధ్రులకు తగిన పలుకుబడి లేదు. కనుక రాష్ట్రము వస్తేకాని లాభంలేదని కొందరు అనుకొంటూవుంటే నీటి పంపకాల వివాదంతోనే మనకు సరిపోతున్నది అని అనుకొనేవారు కొందరు వున్నరోజులవి. అప్పుడే మొదటి పంచవర్ష ప్రణాళికను వేయాలనే ఆలోచన వచ్చింది. అప్పుడు ఇండియా రిపబ్లిక్ అయినది. దానితోపాటు ఆంధ్ర రాష్ట్రం వస్తుందని అనుకున్నారు. హిందూస్థాన్ ఇయర్ బుక్ వారు మంత్రులను మినహాయించి ఆంధ్రరాష్ట్రం వచ్చినట్లుగా నే1950లో వ్రాశారు. కాని అది అప్పుడు రాలేదు. కాని ప్లానింగ్ కమీషన్ వచ్చి ప్రాజెక్టులను ఆలోచిస్తున్నామని అనటం తోటే ఆంధ్రులలో ఆవేదన వచ్చింది. అప్పుడు ఖోస్లా కమిటీ అని ఒక టెక్ని కల్ కమిటీని వేయటం జరిగింది. కృష్ణా, గోదావరి జలాలు ఎంత వున్నాయి? వాటిని ఏయే రాష్ట్రాలకు ఏ విధంగా పంచాలి ? అనేదానిని ఆలోచించడానికి గాను వారు అన్ని రాష్ట్రాలకుకూడా 'మీ demands, మీకు కావలసిన కోర్కెలు ఏమిటో మాకు వ్రాయండి' అని చెప్పారు. అప్పుడు వచ్చిన వివాదాలలో ఒక్కొక్కటి నేను మనవి చేస్తాను.

కృష్ణా గోదావరి నదులు ఆంధ్రులకు చాలా ప్రధానమైనవి ఒకసారి రాజగోపాలాచారిగారు మద్రాసులో వుండగా గోదావరిపై రామపాదసాగర్ ప్రాజెక్టు విషయంగురించి మాట్లాడుతూ "ఆంధ్రులకు తలలేదు ఎవరికి చెప్పుకుంటారు?" అని అన్నారు అంటే దాని అర్థం "తలగా వున్న తెలంగాణా మరొకచోట వున్నప్పుడు మీరు ప్రాజెక్టు నిర్మాణాన్ని గురించి ఆలోచించినా అది సమగ్రం కాదు" అని, అది నిజమే ననిపించింది దానిఫలితంగా చివరకు మనము తల సంపాదించుకున్నాము విశాలాంధ్రను సంపాదించటను పూర్తయింది అంతకుముందే అటు మద్రాసువారు, ఇటు హైదరాబాదువారు, మైసూరు సంస్థానం వారు, బొంబాయి రాష్ట్రం వారు యీ నలుగురు తమకు కావలసిన ప్రాజెక్టుల స్కీములన్నీ పూర్తిగా తయారుచేసి పంపించారు అలా పంపించిన పిదప ఖోస్లా కమిటీలోని ముగ్గురూ అన్ని ప్రాంతాలు తిరిగారు లెక్కలు తీసికొన్నారు ఎవరెవరికి ఏది కావాలని కోరినప్పుడు తమతమదేశాల బాగు కావాలనే కోర్కె ఎవరికీ లేకుండాపోదు. తమకు కావలసిన స్కీములందరూ వేసి ఇచ్చారు మద్రాసురాష్ట్రం కృష్ణా-పెన్నార్ ప్రాజెక్టు వేసిఇచ్చింది ఆంధ్రులు నందికొండ కావాలని ఇచ్చారు దానితోపాటు పులిచింతల ప్రాజెక్టును కూడ ఇచ్చారు మైసూరు స్టేటువారు కృష్ణకు సంబంధించి తమకు ప్రాజెక్టులేమీ లేవని, వున్నది ఒక్కటే తుంగభద్రకు సంబంధించినదనీ అది ఇచ్చారు సారావతి, తుంగకు సంబంధించి హైడ్రో ఎలక్ట్రిక్ స్కీమును వారుఇచ్చారు. బొంబాయివారు 'లీపీ' అనే ఆయనచేత ఒకసారి స్కీము వేయించారు ఇంజనీర్లలో ఎక్స్‌పర్ట్ ప్లాన్స్ వేసేవారికే పితామహుడుగా లెక్కకడుతున్న విశ్వేశ్వరయ్యగారు చాలాస్కీములు వేశారు, వారు మొదట ఛీఫ్ ఇంజనీరుగావుండి చాలా స్కీములు ఇచ్చి వెళ్ళారు ఆ స్కీము లన్నిటిని వారు ఖోస్లాకమిటీకి ఇచ్చారు వారు ఇచ్చిన స్కీములనుబట్టి చూస్తే కృష్ణలోవున్న నీటికన్న వీరువేసిన స్కీములు దాదాపు రెండురెట్లు ఎక్కువ వుండేటట్లు ఇచ్చారు అది సరికాదని చెప్పటం పొరబాటు. ఎవరికి కావలసిన అవసరాన్ని వారు ఎగ్జాజిరేట్ చేసి చెప్పటం సహజం. తమప్రాంతం అభివృద్ధిని కోరకపోతే వారు నిజంగా దేశభక్తులు కాలేరు. ఆ పిదప భారత దేశ మొత్తానికి ఒక ప్లానింగ్ కమిషన్ కావాలనుకొన్నాము. ప్లానింగ్ కమీషన్ ఏర్పడింది. వారు వీటిని విచారించటానికి ప్రయత్నం చేశారు. అప్పుడు ఆ స్కీములలోవున్న నీటిని ఏ విధంగా లెక్క కట్టాలనే సమస్య వచ్చింది.

ఆ నీటిసమస్యలో ప్రధానంగా ఒక విషయం ఆలోచించవలసి ఉంది. ఈ నదీ ప్రవాహాల్లో ప్రవహించిన నీటినంతటిని కష్ణా గోదావరీ నదులకు రెండు

చోట్ల మాత్రమే లెక్కవేస్తున్నారు ఆ చోట్లేమిటంటే బెజవాడ, ధవళేశ్వరం దగ్గర. బెజవాడలో లెక్కతీసేటప్పుడు, ఆ లెక్కను ఏవిధంగా వేయడము ఎన్ని సంవత్సరాలకు అంచనావేసి లెక్క కట్టుకోవడమనే సమస్య వచ్చినది, 75 సంవత్సరాల లెక్కను తీసుకుందామా ? 50 సంవత్సరాల లెక్కను తీసుకొందామా అనేది అపుడు వచ్చింది ఒక సంవత్సరం లెక్కతీసుకుంటే చాలా బాగా లెక్కవస్తుంది ఎపుడంటే పెద్దవరదలు వచ్చి దేశమంతా కొట్టుకొని పోయిన సంవత్సరంలోకనుక లెక్కలు తీసుకుంటే ఆ నీళ్ళలెక్కల ప్రకారంగా అయితే బహుశః భారతదేశం మొత్తానికికూడా మనం supply చేయగలుగుతాము కాని అది సాధ్యంకాదు అందువల్ల 25 సంవత్సరాల లెక్కలు తీసుకోవడం జరిగేటట్లయితే అసలేమీఉండదు చివరకు 50 సంవత్సరాలకు లెక్క తీసుకొన్నాకూడా చాలదు. అందుచేత 75 సంవత్సరాలకు లెక్క తీసుకుందామా, 86 సంవత్సరాలకు లెక్క తీసుకుందామా అని ఆలోచించేటప్పుడు దానిలో వచ్చే చిక్కేమిటంటే, 86 సంవత్సరాలకు కనుక మనము తీసుకోవలసి వస్తే నీరు ఎక్కువ జూపిస్తుంది ఎప్పుడైనా ఒక సంవత్సరం fail అయిపోతే కొన్ని పంటలకు చివరిభాగంలోనో, మొదటభాగంలోనో నష్టం వస్తుంది 75 సంవత్సరాల లెక్కకనుక తీసుకుంటే అది అంతకన్న తక్కువవుతుంది 50 సంవత్సరాలకు లెక్కను తీసుకోవడం అసంభవం కనుక 75 సంవత్సరాలకు లెక్క తీసుకోవడమా ? (85) 86 సంవత్సరాలకు తీసుకోవడమా ? అనేదే సమస్య. అందుచేత 85 (86) తీసుకొనేమాటుంటే తక్కువనీరు వస్తుంది మనము అంకెలలో చూచినప్పుడు (85) 86 అంటే ఎక్కువనీరు వస్తుందనుకుంటాము. 75 అయితే తక్కువనీరు అవుతుందనుకుంటాము. కాని 75 తీసుకోవడంకన్న ఇప్పుడు 86 తీసుకోవడం మంచిది. కాని వారు ఆ లెక్కప్రకారం వేసినప్పుడు 1750 శతకోటి ఘనపుటడుగుల నీరు కృష్ణద్వారా ప్రవహించుచున్నదని చెప్పారు. ఇది 86 లెక్కప్రకారం చూచినట్లయితే. అదేకనుక 75 లెక్కకనుక అయిఉండేటట్లయితే 2 వేల శతకోటి ఘనపుటడుగులు అవుతుంది. అదే 50 చొప్పున ఉండేటట్లయితే 28 వందల క్యూసెక్కు లౌతుంది. కనుక చివరకు దీనిలో నిర్ణయం తీసుకొని 86 లెక్కలు తీసుకొని 1750 శతకోటి ఘనపుటడుగులు అని వేశారు. కాని 1750 అని వేసినప్పుడు దీనిలో ఒక ప్రధానమైన సమస్య ఉన్నది. అదేమిటంటే కృష్ణా గోదావరులకు ఉపనదులున్నాయి. ప్రవహించేనీరు ఏ ఏ ప్రాంతాల్లో పారుతోందో, ఆ ప్రవాహామునుకూడా ఉపయోగపరచుకొనేటటువంటి స్థితికూడా లేకపోయేటట్లయితే లాభంలేదు. ఈ కృష్ణా గోదావరి నదులేకాక వాటి ఉపనదులుకూడా మనప్రాంతంలో ప్రవహిస్తూ ఉన్నాయి. కృష్ణానదికి కోయినా ఒక ఉపనది ఉన్నది, యార్ల ఉంది, పెన్నంగ

ఉంది, యార్ల ఉంది అయితే అవి విజయవాడకు ఎంతదూరంలో ఉన్నాయో చూద్దాము. కొయినా విజయవాడకు 604 మైళ్ల దూరంలో ఉన్నది. యార్ల 564 మైళ్ళ దూరంలో ఉంది పెన్గంగ 495 మైళ్ళలో ఉన్నది తరువాత ఇదే కాకుండా ఇంకా దూదుగంగ, ఘటప్రభ, మలప్రభ, భీమా, తుంగభద్ర మన కున్నటువంటి అహాల్య, పాలేరు, మూసీ, మునేరు ఇవి అన్నీ ఉన్నాయి వీటినన్నింటిని లెక్కవేసేటట్లయితే మైసూరురాష్ట్రం, హైదరాబాద్ రాష్ట్రం, మద్రాస్ రాష్ట్రం ఈమూడే మిగిలి ఉన్నాయి మద్రాసురాష్ట్రంలో ఉండే ప్రాజెక్టుల విషయమై ఏ ప్రాజెక్టు, –నందికొండ ప్రాజెక్టా, ఏది అనేటటువంటి దొకటి వివాదంలో ఉంది దానికొరకే వారు పరిశీలన చేయడానికి వచ్చారు. కనుక బొంబాయి రాష్ట్రం కోరినటువంటి కోరిక, హైదరాబాద్ రాష్ట్రం కోరిన కోరిక, మద్రాసు రాష్ట్రం కోరిన కోరిక ఇందులో అంతర్గతాలు కొన్ని ఉన్నాయి. మద్రాసు రాష్ట్రంలో అపుడు ఆంధ్రులు, తమిళులు కొద్దిభాగం, మిగిలినవారు మళయాళులు అక్కడ ఉన్నారు బొంబాయి రాష్ట్రంలో, మహా రాష్ట్రులు, కర్ణాటకులు, గుజరాతులు ఉన్నారు. హైదరాబాదు రాష్ట్రంలో కర్ణాటకులు, ఆంధ్రులు, మహారాష్ట్రులు ఉన్నారు కనుక ఈ ప్రాంతాలు భాషాప్రయుక్తంగా భావించేట్లయితే ఆయా ప్రాంతాలు అనుకూలంగా వెడతాయి. కాని ఆరోజున ఉన్నదిమాత్రం భాషాప్రయుక్తరాష్ట్రాల సమస్య లేదు. అందువల్ల అపుడు ఆయాప్రాంతాలవారు ఆ రాష్ట్రాలు తయారుచేసిన స్కీములకు, ఈ నదీజలాల పంపకానికి అపుడు అనుకూలంగానే యున్నారు. కనుక ఆ రాష్ట్రాలు చేసినటువంటి స్కీములుకూడా ఆ ప్రదేశాలకు సమన్వ యంగా తయారుచేసినవే కాని, అందుకు తక్కువగా తయారు చేయబడలేదు. అందువల్ల బొంబాయిరాష్ట్రంలో ఉన్నటువంటి మహారాష్ట్ర ప్రాంతానికి చెందినది కొయినా ప్రాజెక్టు ఆ తరువాత కర్ణాటక ప్రాంతానికి చెందినవి ఘటప్రభ, మలప్రభ వగైరాలు. ఇక మద్రాసు రాష్ట్రానికి వచ్చినపుడు కృష్ణా, పెన్నారు ప్రాజెక్టు మద్రాసు నీళ్లు ... ఆ రోజున మద్రాసు ఆంధ్రులదా ? తమిళులదా అని వివాదంగా ఉంది — అందువల్ల దానికి సంబంధించిన కృష్ణా - పెన్నారు ప్రాజెక్టు స్కీము అవతల కావేరినది సాగుబడివరకు తీసుకొని పోవాలని వేసుకున్నటువంటిది అటు తరువాత సిద్ధేశ్వరం ప్రాజెక్టు, తుంగభద్ర ప్రాజెక్టు, అవి ఐన తరువాత హైదరాబాదులోకి వచ్చినప్పుడు హైదరాబాదు ప్రాజెక్టులైన కృష్ణా ప్రాజెక్టులు, భీమా ప్రాజెక్టు వీటినన్నిటినీ కూడ వేసుకున్నాము. భీమా ప్రాజెక్టులో కొంత భాగము మహారాష్ట్రలోకి కూడ వేసుకున్నాము. భీమా ప్రాజెక్టులో కొంత భాగము మహారాష్ట్రలోకి పోతుంది మరొకభాగము కర్ణాటక ప్రాంతానికి

పోతుంది. ఆ రోజున చేసుకొనినటువంటి నిర్ణయం ప్రకారం ఈ నీళ్ల పంపిణీ వచ్చినప్పుడు అసలు ఉన్నటువంటి 1750 శతకోటి ఘనపుటడుగుల నీటిలోను బొంబాయికి 176, హైదరాబాదుకు 180, మైసూరుకు 98, మద్రాసుకు 290, ఇవన్నీ కూడ కలిస్తే మొత్తం 744 వచ్చినది, అదైనప్పటికీ ఇప్పుడు వాడకంలో నున్న నీళ్లుకూడ కలిపి. ఇవి పోగా మిగిలినది ఎంత అంటే 1000 శతకోట్లు ఉంది. ఆ వెయ్యి శతకోట్ల ఘనపు అడుగులనీటిని మళ్లీ విభజించినప్పుడు బొంబాయికి 24,—అంటే దీనిని శాతంలో పెట్టి చెప్పారు సున్నా కొట్టివేస్తే శాతం అవుతుంది —హైదరాబాదుకు 28, మద్రాసుకు 47 ఇక్కడ ఒక చిన్న విషయం చెప్పవలసి వచ్చింది. కోయినా ప్రాజెక్టు ) త్తయినదై ఉంది అందు వల్ల బొంబాయికిచ్చిన దాంట్లో నీటి ప్రవాహానికి మించి ఉన్నటువంటి అంకె వరకు వేశారు. అమలు జరుగుతున్నది 744 తరువాత ఇంక మిగిలినది వెయ్యి ఏడువందలు కలిపి మొత్తము 1700 పోతే మిగతా ఉన్న దానికి ఒకవేళ దీనికి ప్రవాహము వచ్చేట్లయితే దానిని భాగించుదామనుకున్నారు ఆ భాగించడం ప్రకారంగా బొంబాయికి 30, హైదరాబాదుకు 30, మైసూరుకు ఒకటి, మద్రాసుకు 39 ఇచ్చారు ఈ విధంగా ఇచ్చినప్పుడు మైసూరు రాష్ట్రము తనకు ఈ ఒక్క పాయింటు చాలదు కనుక దానిని పునర్విమర్శ చేయమని కోరింది. ఆ కోరింది శ్రీ కె. సి. రెడ్డిగారు చీఫ్ మినిష్టరుగా ఉండగా. వా రా విధంగా కోరినపుడు సరే ఇంకొక పాయింటు ఇద్దామనుకున్నారు ఆ రెండు పాయింట్లు దేంట్లోనుంచి ఇచ్చారూ అంటే మద్రాసు భాగంలో నుంచి ఇచ్చారు. కనుక ఆ రోజున వారు అడగడం, అడిగినదానికి కావలసినటువంటిది కొంత ఇవ్వడం జరిగింది. అంతే కాకుండా ఆ రోజున "ఇంతవరకు మా కున్నటువంటి సంబంధం అంతా కూడా అటు మైసూరుతోటే" అని కె సి. రెడ్డిగారు చెప్పారు కనుక ఈ వేళటికీ కూడా వాళ్ళకు ఉన్నదంతా తుంగ భద్రతోటే. కనుక తుంగభద్ర విషయములో మద్రాసుతోటి ఏ ఒడంబడికను చేసుకున్నారో ఆ ఒడంబడికను మాత్రము కదిలించకుండా వుండేటట్లయితే మేము మరింక అడగవలసిన అవసరము లేదు అందువల్ల అవుడైనా కదిలించి నట్లయితే two percent మాకు ఇచ్చినట్లయితే సరిపోతుందన్నారు, అపుడు దానిని మనము ఒప్పుకున్నాము. అందువల్ల, వారు ఎపుడైతే భాగస్వాములు కారో, వాళ్ళకు ప్రత్యేక claim లేదో, దయతలచి ఇవ్వడం జరిగిందో, మైసూరు స్టేట్ ఒడంబడికలో సంతకం చేయవలసినటువంటి అవసరం మొత్తా నికి ఆ రోజు లేదు. ఇక పోతే బొంబాయి రాష్ట్రంలో ఆరోజున మహారాష్ట్రులు, కర్ణాటకులు, గుజరాతీలు కూడా ఉన్నారు. రాష్ట్రాల పునర్నిర్మాణ సంద ర్భంలో వీరందరు కలిసి అడిగిన demands అన్నీకూడా ఇచ్చారు. ఇవ్వకుండా

ఉన్నారనేది పొరపాటు ఆ విధంగా ఇచ్చినపుడే కొయినా ప్రాజెక్టు వారికి వచ్చింది. దానిని Hydro Electric Project Scheme గా work చేయాలని వారి అభిప్రాయము అలాగ work చేయాలన్నప్పుడు దాని కవసరమయ్యే నీరు కావాలంటే ఎవరూ ఇవ్వమన్నారు అందువల్ల అది ఆ విధంగా work చేయాలనే యడలి ప్రవాహాన్ని diversion చేయాలి Diversion చేయడమనేది తరువాత ఉపయోగపడేది కాదు. అది పశ్చిమకనుమలలో ఉన్నది High level లో నీరు ఉంటే ఆ నీరును అవతలి ప్రవాహానికి పశ్చిమకనుమలలో నుంచి మళ్ళించేటట్లయితే అరేబియా సముద్రంలో కలిసేటట్లయితే చాలా నష్టం వస్తుంది కనుక దానిని limited గా ఇవ్వకతప్పదు అంటూ వచ్చారు యార్ జంగ్ అనే అయన హైదరాబాదులో అపుడు మంత్రిగా ఉండేవారు వారు ఖచ్చితంగా న్యాయం కాదని చెప్పారు మనం వీళ్ళను రెండు విధాలుగా కూడా వాడుకొనవలసి నటువంటి అవసరం ఉన్నది ఎందువల్లనంటే ఇపుడు దేశంలో ప్రాజెక్టుల నిర్మాణం కావాలని ఆలోచించు చున్నప్పుడు, ఈ విధంగాచేస్తే నీళ్లులేక బాధపడవలసి వచ్చినపుడు ఈ diversion యొక్క commitment అయినట్లయితే చాల నష్టపడతామని చెప్పారు.

అంతేకాదు. మద్రాసురాష్ట్రం ఈనాడు నీళ్ళను ఎంత conservative గా జాగ్రత్తగా వాడుకొంటున్నదో చూడండి, అమెరికా schemes గనుక మనం చూచినట్లయితే వాళ్ళకు నీరు బంగారం అన్నారు బంగారు అన్నా ఎవరికైనా అరువు ఇస్తాముగాని, నీరుమాత్రం ఇవ్వడానికి వీలులేదు అన్నారు ఈ పరిస్థితులలో నీళ్ళను అంచనా వేసుకొని విధిలేక 67. శతకోటి ఘనపుటడుగులు ఇచ్చారు 60 శతకోటి ఘనపుటడుగుల నీరు ఇచ్చినపుడు ఆ ప్రాజెక్టు తయారయ్యేలోగా బిజాపూర్ కు నీళ్ళు ఇవ్వాలి ఎవరేగాని, ఆరోజు అది ఉన్నటువంటి మైసూరు State ఇవ్వాలి అందువల్ల కొయినా ప్రాజెక్టు గురించి చెప్పబోయే ముందు, కొన్ని వివరాలు చెప్పవలసిన అవసరం ఉన్నది

అందువల్ల బొంబాయి ఎప్పుడయితే నిర్ణయం చేసిందో, బిజాపూర్ అవతల రాష్ట్రానికి పోతుంది అనేటటువంటి అభిప్రాయం వచ్చింది అయితే కొయినా ప్రాజెక్టు గురించి ఇంకో సమస్యకూడా ఉన్నది. మొట్టమొదట వీళ్ళు ఒక కమిటీని వేశారు. ఆ కమిటీ నిర్ణయించిన దానిమీద, రోజు రోజుకు పెంచుకొని 160 T M C. water కు దీనిని impound చేయాలని చెప్పి, దానితరువాత 700 కిలోవాట్స్ power project చేయడానికి ఏర్పాటు కావాలనిచేశారు. అందువల్ల మొదట వేసుకొన్నటువంటి scheme కును, ఎప్పుడైతే 1951లో agreement జరిగిందో, ఆ agreement

జరిగినటువంటి స్కీముకున్నూ, తరువాత వచ్చినటువంటి స్కీముకున్నూ చాలా భేదమున్నది తరువాతది చాలా gigantic scheme వచ్చినది. ఇప్పుడు వారు ఎందుకు వేసుకొన్నారు అనే సమస్య మనకు అక్కరలేదు కాని మొట్టమొదట బొంబాయి, మద్రాసు హైదరాబాదు రాష్ట్రాలకువచ్చిన ఒడంబడిక ఏదయితే ఉన్నదో దానిని పునరాలోచించుకొని వాళ్లువీళ్లు మార్చుకొన్నారు దానికి మనకేమీ అభ్యంతరం లేదు. అది అయిపోయింది—అందువల్ల ఈవరుస committees ను వేసుకొనివచ్చి కొయినా ప్రాజెక్టుమీద చివరకు community projects ను గురించి విచారణ చేయడానికి ఒక comittee on planning projects (దానిని co-planning అంటారు). అంటె projects కు సంబంధించి నటువంటి administrative unit ఒకటి ఏర్పాటుచేశారు. Planning Commission లో వారు విచారణ చేయడానికి బయలుదేరారు దానికి అధ్యక్షులు ఇప్పుడు పంజాబ్ Governor అయిన Gadgil గారు, వీరు 1951 ఒడంబడిక తయారయిన రోజున India Government Natural resources కు సంబంధించి నటువంటి మంత్రిగా వున్నారు అక్కడ ఆ మంత్రిగా వుండి తన influence వినియోగించి మళ్ళీ 4 percent అదనంగా బొంబాయికి ఇవ్వాలని అడిగారు. అడిగితే, వీరంతా, accommoating గా 4 percent interest కూడా ఇవ్వడానికి ఒప్పుకొన్నారు. అంటే హైదరాబాదునుంచి 2, మద్రాసునుంచి 2 ఆరోజు వచ్చినటువంటి ఇంజనీర్లు మహారాష్ట్రులేగాని, కర్నాటకులు లేరు, గుజరాతీలు లేరు అంటె, కర్నాటక గుజరాతీల వాదము తీసుకురావడం మన కోరికకాదు అసలు ఆ కోరిక రాకూడదు కాని, ఆరోజున ఉన్నటువంటి పెద్దలు మహారాష్ట్రానికి మాత్రము అన్యాయం జరిగిందని చెప్పడానికి వీలులేదు. కాని ఒకవేళ అన్యాయము జరిగిందని అన్నట్లయితే, అది ఆంధ్రులకు మాత్రమే పూర్తిగా జరిగిందని చెప్పవచ్చు. ఎందువల్లనంటె, ఆరోజు మద్రాసు ప్రభుత్వములో ఆంధ్రులకు voice లేదు ఆంధ్రులకు క్రిష్ణా-పెన్నార్ ప్రాజెక్టులతోటి, ఆంధ్రుల interest అభ్యంతర పెడుతుందేమోనని ఆందోళన చేసినటువంటి పరిణామమంతా కూడా ప్రతివాళ్ళకు తెలుసు. ఆ పరిణామంలో మద్రాసులో ఉన్నటువంటి భక్తవత్సలం గారు చివరకు అందరి interest తీసివేసి నీళ్ళుమాత్రం తీసుకోవడం జరిగింది. ఇక్కడ ఉన్నటువంటిదాంట్లో యార్జంగ్ వాళ్ళంతా ఉన్నారు. మా interestకు రక్షణ జరగలేదని కర్నాటకులు ఎవరైనా అనడానికివీలులేదు. వారు అనేకమైనటువంటి schemes వరుసగా వేసుకొని వచ్చారు. మనకు గుర్తుఉన్నది. Five year plan అని ఇదివరకే వేసినటువంటి plan ఉన్నది. అదిగనుక మనము చూస్తే వివరంగా తెలుస్తుంది. Hyderabad State కొంత plans అన్నీకూడాను

ఇంత పెద్ద పుస్తకంలో తయారు చేసింది. తరువాత ఎప్పుడైతే Gadgil Committee వచ్చిందో, ఆ Gadgil Cammitte నీళ్ళ సమస్యలోకి లోతుకు పోయినప్పుడు, వారికి అనుమానము వచ్చిందంటే, తక్కిన రాష్ట్రాలన్నిటికీ అవకాశం వచ్చింది, మన రాష్ట్రానికి అవకాశం లేకపోయిందని, ఏదేశభక్తుడు ఆ విధంగా భావించడం తప్పని నేను చెప్పుతున్నాను. దేశభక్తిమాత్రం ఒకరినొకరు అన్యాయం చేసేటట్లు ఉండకూడదని నా అభిప్రాయము అందువల్ల బొంబాయి రాష్ట్రములో ఉన్నటువంటి కోయినా ప్రాజెక్టు తప్పకుండా పెంచాలని, చాలా పెంచాలని ఆలోచించారు Planning Commission వారు Industrial sector నుంచి ఒక Sub Committee ని వేశారు కోయినా ప్రాజెక్టు క్రింద ఎంతఉన్నదో విచారించేందుకని, అది విచారించేటప్పటికి Potentialities చాలా ఉన్నాయి గనుక, అది ఎంత పెద్ద ప్రాజెక్టు అయినా చేయవచ్చునని చెప్పారు తప్పకుండా చేసుకోవచ్చు. అయితే నీరు ఎంత ఉన్నది. దానిని ఎంత వాడాలి అనేది చూడవలసి యుంటుంది Re-organisation of States వచ్చిన తరువాత బిజాపూర్ మైసూరులో చేరింది. తెలంగాణా area కు ఆనుకొని ఉన్నటువంటి కర్నాటక కూడా మైసూరులోకి పోయింది. బొంబాయిలో ఉన్నటువంటి కర్నాటక ప్రాంతమంతా కూడా మైసూరులోకి వెళ్ళింది అందువల్ల మైసూరు చాలా విస్తృతం అయింది ఆనాటికన్నా. అందువల్ల వారికి కృష్ణా water కు సంబంధించినటువంటి సమస్యలు కూడా వచ్చినాయి అయితే, కృష్ణా water సమస్యలు వచ్చేటప్పటికల్లా కోయినా ప్రాజెక్టు నిర్మాణం జరుగుతూ ఉన్నది. ఆ నిర్మాణం జరుగుతూ ఉండగా బిజాపూర్ కు ఇవ్వవలసిన నీళ్ళసమస్య ఉన్నది. అది ఏమిటంటే. ఈ కోయినా ప్రాజెక్టుకు సంబంధించి Gadgil Committee report ఏదైతే ఉన్నదో అందులో ఈనీళ్ళు డబ్బుఇచ్చి కొనుక్కొంటె బాగుంటుందేమో ఆలోచించండని అన్నారు. దానితో, ఎంతడబ్బు ఇవ్వాలి అనే సమస్య వచ్చింది. దానిపైన, 880- రూపాయలు M. C feet of water కు ఇస్తే బాగుంటుందని ఒక ఆలోచన వచ్చింది అందువల్ల నీళ్ళను డబ్బుపెట్టి కొనుక్కోవాలా? డబ్బుపెట్టి కొనుక్కోవటం ఎందుకు వచ్చింది ? అసలు జరిగినది ఏమిటంటె, బిజాపూర్ కు ఇవ్వవలసినటువంటి నీరు ఏదైతె ఉన్నదో, దాన్నికూడా ఈ కోయినా ప్రాజెక్టుకును impound చేయడానికి దానిని divert చేయడానికి కావలసినటువంటి basis ఏర్పరచారు. అందువల్ల 67 కూడాను వాళ్ళకు రాదు, మైసూరుకు. 67 లో 40 దానికి పోవాలి, 37 మాత్రం మహారాష్ట్రకు కోయినా ప్రాజెక్టుకు వస్తుంది. బిజాపూర్ చాలా backward area కాబట్టి మా బిజాపూర్ కు రండి చూపుతాము అంటున్నారు మైసూరువాళ్లు. మనకు కడప, అనంతపురం జిల్లాలు

ఎట్లాగయితే కరువుతో బాధపడుతున్నారయో అదేవిధంగా వారికి బిజాపూర్ జిల్లా చాలా క్షామప్రాంతము అయింది. దాన్నిగురించి మాకు సానుభూతి లేక పోలేదు. కాని అక్కడ నీరు ఉండేటప్పటికల్లా వాళ్లు ఎప్పుడైతే దానిని వాడు కొన్నారో, దానికిగాను ఒక Engineers' Conference జరిగింది ఈ నీళ్ళ సమస్య ఏమిచేయాలని, Inter - State Conference ఒకటి జరిగింది 30-7-58 న దానికి బొంబాయినుంచి, మైసూరునుంచి Chief Engineers వచ్చారు దాని minutes లో నుంచి చదువుతాను

"The Government of Bombay originally intended to impound 1,56,000 M. C. Ft. of water (inclusive of carryovers) at Koyna and utilise the same for power generation by diverting it westwards, though in the initial stages about 41,000 M. C. Ft. was to be used for lift irrigation of 4,40,000 acres in Bijapur district, which was later on to be replaced by other Krishna waters. It was, however, decided in the inter-State conference of June 1951, that only 67,500 M. C. Ft. of water should be diverted westwards for power development and the rest of the water should be reserved for developing irrigation on the eastern side of the ghats. Accordingly, Government of Bombay modified the entire Koyna Project in 1952, wherein power releases down-ghat were limited to 67,500 of M. C. Ft. Also as a result of more detailed hydrological studies of the Koyna basin, it was decided to limit storage including carry-overs to 98,000 M. C. Ft. which was intended to be stored in the second stage of the project. The net storage provided for irrigation in Satara and Bijapur Districts, was 31,000 M.C. Ft. for ensuring which 10,000 M. C. Ft. of carry over was also provided. Consequent to the States' reorganisation in November, 1956, Bijapur area has been transferred to the new Mysore State which has resulted in re-thinking about irrigation Planning, so far as Bombay is concerned." (Report of the Irrigation and Power Team on Koyna Project).

In the minutes of the discussion held with Mysore Engineers regarding storing irrigation water-(30-7-58), it was stated: "Bombay Engineers stated that water to be stored in the Koyna Dam will have to come out of the allocations of the Krishna waters to the Mysore State. Mysore Engineers agreed."

అనేది సమస్య—దానికి జవాబు "Mysore Engineers agreed"—మైసూరు ఇంజనీర్లు నీరు యివ్వడానికి ఒప్పుకొంటున్నారు. ఆవిధంగా commit అయినారు అయితే నీరు డబ్బుకు తీసుకొనడమా, ఊరికే తీసుకొనడమా?—ఆ details తరువాత work out చేద్దామని water impound చేయడానికి ప్రయత్నించారు కాని తరువాత మైసూరుప్రభుత్వం ఆ నీరు తనది అని అన్నది. దానికి బొంబాయిప్రభుత్వం జవాబు చెబుతూ "మైసూరుకు దీనిలో హక్కు లేదు" అని చెప్పింది. "Out of this, Mysore is claiming 42 T. M. C Ft for a share of Koyna which Bombay has not admitted" అందులో మైసూరుకు ఉన్ననీరు, బొంబాయి ఎందుకు ఒప్పుకొనలేదంటే, మైసూరు ఆప్రకారం commit అయినతరువాత helpless state లోకి వచ్చింది తమ నీటిని ఇంకొక రీతిగా యిచ్చినప్పుడు అది రావడానికి వీలులేని impounding ఎప్పుడువచ్చిందో, క్రిందకు నీరు రావడానికి వీలులేనప్పుడు బీజపూర్ starve కాక తప్పలేదు కాని Bijapur starve కావడానికి ఎవరు బాధ్యులు? మనం కాదు ఆ రోజున కూర్చున్న ఇంజనీర్సు అంతా "agreed" "మేము ఒప్పుకొన్నాము" అని వ్రాశారు. అది వ్రాసిన తరువాత details యివ్వమన్నప్పుడు దానికి ఖరీదు ఎంత అవుతుంది, నీటిని ధీమాలో తీసుకోవాలా, మరి దేనిలో తీసుకోమంటారు, అనే details లోకి వెళ్ళారు కాని main point ఏమంటే, ఎప్పుడయితే కోయినా ప్రాజెక్టులోకి యీ నీరు పోయిందో Mysore 'enrage' అయింది, తప్పలేదు. కాని, చేసినపొరపాటు దిద్దుకొనే స్థితిలో లేకపోయింది. ఎందువల్లనంటే—మైసూరు కంటె మహారాష్ట్రం చాల powerful గా ఉన్నది అప్పుడు మైసూరుకు చిక్కువచ్చింది, పోయిన నీరు పోనేపోయింది కొత్తగా నీరు తీసుకువచ్చే సిద్ధాంతము తీసుకువస్తేగాని బ్రతకలేము—అని అనుమానం వచ్చింది బొంబాయి గవర్నమెంటు ఏమి ఆలోచించారు అంటే "అసలు యీ 67 T. M C. ft. ఎక్కడనుంచి వస్తాయి. అసలు వారు అనుకొన్న స్కీము 150 T. M. C. ft. కావాలి కనుక—అందుకు ఉపాయంగా—ఇద్దరూ కలిసి 1951 ఒడంబడిక చెల్లదు అని అంటే, afresh గా, denovo గా సమస్య తిరిగి వస్తుందని ఆలోచించారు. కనుక ఎవరికి బలము ఉంటే వారు నీరు తెచ్చుకొనవచ్చును అని ఆలోచించారు. దానిమీద రెండు రాష్ట్రాలవారు తమ డిమాండ్సును యిచ్చారు. మైసూరు ప్రభుత్వం విడుదల చేసిన కరపత్రం చదువుతాను. "A note on the allocation of Godawary and Krishna waters by the Public Works Department, Government of Mysore" దీనిని వారి శాసన సభ్యులందరికీ బహిరంగంగా యిచ్చారు. దానిలో వారు కోరినది,

"A Note on the allocation of Krishna and Godavari waters by the Public Works Department, Government of Mysore :

| | | |
|---|---|---|
| Pre-1951 commitments. | .. | 242 T.M.C |
| Accepted Plan Projects | | |
| Plans I and II. | ... | 120.5 T.M.C. |
| Future Projects : | | |
| Upper Kristna | ... | 160.0 T.M.C. |
| Bijapur Multi-Purpose Project | .. | 46.0 T.M.C. |
| Bhima | .. | 80.0 T.M.C. |
| Upper Tunga, Dharwar and Koppal | ... | 60 T.M.C. |
| Ghataprabha | .. | 33.0 T.M.C. |
| Malaprabha. | ... | 32.0 T.M.C. |
| Extension of Malaprabha | ... | 40.0 T.M.C. |
| Misc. medium & minor | ... | 125.0 T.M.C. |
| Lift Irrigation. | ... | 100 0 T.M.C. |
| Industrial & Water needs of Krishna basin | ... | 38.0 T.M.C. |
| Roughly | | 1250.0 T.M.C. |

మొత్తం 1238 T M C. ft. అయితే దానిని 1250 క్రింద round-up చేశారు. బొంబాయి స్టేట్, వారు వాడుకొంటున్న వాటితోసహా 674 T. M. C. ft. అడిగారు. అంటే ఆ రెండు ప్రభుత్వాలు మొత్తం 1800 లు పైగా నీరు అడిగాయి. ఆ calculation ఎక్కువ అయింది కనుక, యివాళ ఉన్న మన కృష్ణాబారేజ్ బద్దలుకొట్టి వేయాలి, నాగార్జునసాగర్ యింతటితో వదిలిపెట్టాలి, "పులిచింతల"ను తలవడానికి వీలులేదు శ్రీశైలం అసలు తలంపుకు కూడ రాదు, తుంగభద్ర హైలెవెల్ ఛానెల్ నడవడానికి వీలులేదు పోతే calculation లో యీ నీరు సరిపుచ్చడం కోసం 86% కన్నా రావాలి; లేక 80% కన్నా రావాలి. 75% చాలలేదు. ఆ లెక్క వారువేసి చూపించారు. అయితే ఎవరు దానికి ప్రధానపాత్ర వహించారో మనము ఆలోచించవలసి యున్నది. ఎవరు నష్టపడినారు? నాగార్జునసాగర్ ప్రాజెక్ట్ వర్కింగ్‌ను ఆలోచించుటకు యింకొక కమిటీని వేశారు. ఆ కమిటీకి కూడ గాడ్గిల్‌గారే

ప్రెసిడెంటు ఒక్క మెంబరే మారాడు వారు ఇక్కడకువచ్చి చూచారు. అక్కడ కోయినా హైడ్రో ఎలెక్ట్రిక్ స్కీమును జ్ఞాపకం పెట్టుకొని, ఇక్కడ ఉన్న శ్రీశైలం హైడ్రో ఎలెక్ట్రిక్ స్కీమును గురించి ఆలోచించారు నంది కొండవద్ద నీరు తగ్గించి, ఆ నీటిని పైన స్టోరు చేసుకుంటే, highest storage వస్తుందని అన్నారు నీటిని irrigation కోసం ఉపయోగిస్తారనేది వారి దృష్టి లోకి రాలేదు. Hydro electric scheme మాత్రమే వారి దృష్టిలో ఉన్నది. అందువల్ల గాడ్గిల్‌గారు ఇక్కడికి వచ్చినప్పుడు పెద్ద ఆందోళన జరిగింది. అప్పుడు జె వి నరసింగరావుగారు పి డబ్ల్యు డి మంత్రిగా ఉన్నారు ఇది అన్యాయ జరిగిందని వారు చెప్పారు ఆ కమిటీవారు 875 వేసేదానికి బదులు 900 వరకు వేయుమని చెప్పారు అనగా శ్రీశైలం హైడ్రో ఎలెక్ట్రిక్ స్కీమువల్ల కర్నూలు పట్టణం మునిగేటంత వరకు వేశారు. వారు చెప్పినది కరెక్టే కావచ్చును 500 తేడా వస్తుంది కాబట్టి power వస్తుంది అన్నారు కాని ఆ ఊళ్ళన్నీ మునిగిపోతాయనేది వారు ఆలోచించలేదు దానిమీద ఆందోళన జరిగింది గవర్నరు ఆ కమిటీకి ప్రెసిడెంటుగా ఉంటే నష్టం వస్తుందని, అది వీలు లేదని చెప్పారు. దాని ఫలితంగా ఖోస్లాగారిని ఆ కమిటీలో వేశారు వారు రిపోర్టు యిచ్చారు. వారు ఆస్కీములోది ఏదీ కాదనలేదు. సెంట్రల్ వాటర్ పవర్ స్కీమువారు దానిని పూర్తిగా ఒప్పుకొన్నామన్నారు.

"The yield of river Krishna at Vijayawada for a year of 75% dependability works out to about 1,700 T. M. C. Ft. In 1937-38 the yield of river Krishna was about 1,706 T. M. C Ft. and this year, we have taken as the year of 75% dependability for which we prepared working tables The C. W. & P. C. have also taken this year as of 75% dependability." (Page 122 of Report on Nagarjunasagar Project, C.W.P.C.).

ఒకసంవత్సరం మాత్రం 75 తీసుకొన్నామన్నారు. మనకు నీరు ఎంతరావాలో నిర్ణయించి చెప్పారు. అంతవరకు సెంట్రల్ వాటర్ పవర్ కమిషన్ ఎక్కడా అడ్డంరాలేదు. ప్లానింగ్ కమిషన్ అడ్డమురాలేదు ; అయితే ఒకటి ఖచ్చితంగా చెప్పారు. ఈ ఏర్పాటు అయినతరువాత reorganisation of States వచ్చింది కనుక దానినిగురించి పునరాలోచించాల్సిన అవసరం ఉన్నదని చెప్పారు.

"As all those States have undergone major territorial readjustments during the reorganisation of States, the present States now mainly concerned with the Krishna Waters are Bombay, Mysore and Andhra Pradesh. The waters will have to be reallocated by the

Planning Commission among these States as early as possible, to avoid complications in the preparations of new projects by the reorganised States." (Report of the Irrigation and Power Team on Koyna Project).

Reorganisation of States యొక్క ప్రత్యేకత తప్పితే రెండవది ఏమీలేదు దానిప్రకారం రాష్ట్రాలకు ఒక నిర్ణయం చేశారు. సెంట్రల్ వాటర్ పవర్ కమిషన్‌కూడ సమగ్రంగా ఆలోచించి కొత్తగా వచ్చిన పద్ధతిలో ఏ రాష్ట్రానికి ఎంతకావాలో చెప్పారు ఆంధ్రకు 983 T.M C. ft 56%, మైసూరు 476 T. M. C ft-27%, మహారాష్ట్రానికి 286 T. M. C ft 16 3% 1951 ఒడంబడికను తిరిగి మార్చాలి అనే విషయంలో మైసూరు మహారాష్ట్ర ప్రభుత్వాలు రెండూ రహస్యంగా ఒక ఎగ్రిమెంట్‌కు వచ్చాయి అది రిటెన్ ఎగ్రిమెంట్ కాదు. ఈనాడు 1951 ఎగ్రిమెంట్ అంగీకరించము అనే ధోరణి లోనే రేపు ఆ ఎగ్రిమెంట్‌నుకూడా అంగీకరించకుండా పోతారేమో తెలియదు ఆ ఎగ్రిమెంట్ ఎంతకాలం నిలుస్తుందో తెలియదు "మీరు మేము కలిసి 1951 ఒడంబడికను చెక్ చేయవలసిన అవసరం ఉన్నది. అందుకు కేంద్రప్రభుత్వానికి మేమూ వ్రాస్తాము, మీరూ వ్రాయండి" అని ఒకరికొకరు అనుకొన్నారు అది చాలా రహస్యంగా జరిగింది. స్టేట్సు రి-ఆర్గనైజేషన్‌వల్ల కొత్తగా ఏర్పడిన పరిస్థితులదృష్ట్యా 1951 ఒడంబడికలోని అంశాలను కొద్దిగా రికన్‌సిడర్ చేయటానికి, స్వల్పంగా ఎడ్జస్ట్ చేసుకోవటానికిగాను కేంద్రప్రభుత్వం యీమధ్య ఇంటర్ స్టేటు కాన్‌ఫరెన్సు ఏర్పాటుచేయటం, మనం ఆ కాన్‌ఫరెన్సుకు వెళ్ళటం జరిగింది. మనది చాలా మంచి ఉద్దేశం, మంచిభావంతోనే వెళ్ళాము కాని ఆ కాన్‌ఫరెన్సులో ఏమిజరిగింది ? మైసూరు, బొంబాయి ప్రభుత్వాలవారు మొత్తం 1951 ఒడంబడికను మార్చండి అన్నారు. ఎందుకు మార్చమన్నారో, ఇందాక మనవిచేశాను. అసలు ఆ కాన్ఫరెన్సును ఏర్పాటుచేసింది ఎందుకు ? రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణదృష్ట్యా కొద్దిగా ఎడ్‌జస్ట్ చేసుకోవటానికిగాను ఏర్పాటుచేసిన కాన్‌ఫరెన్సు అది. కాని ఆ కాన్‌ఫరెన్సులో బొంబాయి, మైసూరువారు వాదించింది దేనికి ? సెంట్రల్‌గవర్నమెంట్, ప్లానింగ్‌కమిషన్, సెంట్రల్ వాటర్ అండ్ పవర్ కమీషన్-వీరందరూ కలిసి ఆ కాన్‌ఫరెన్సు ఏర్పాటుచేశారు. వీరికి మహారాష్ట్ర మైసూరుస్టేట్సుకుమధ్య ఏమైనా రహస్యము ఉన్నదా ? వీరందరూ కలిసి ఆంధ్రులమీద కుట్ర పన్నుతున్నారా ? ఆంధ్రులకు ద్రోహం చేయాలని ఆలోచిస్తున్నారా ? లేదా ఇచ్చినటువంటి ఒడంబడికను చింపాలని ఆలోచిస్తున్నారా ? వారు ఆవిధంగా ఆలోచిస్తున్నారని నేను అనను సెంట్రల్‌గవర్నమెంట్ సిన్సియర్‌గానే ఆ కాన్‌ఫరెన్సు ఏర్పాటుచేసి

వీళ్ళను పిల్చారని నా అభిప్రాయము. సెంట్రల్‌గవర్నమెంట్ సిన్సియర్‌గా ఉన్నదని నా నమ్మకము' ఆ కాన్‌ఫరెన్సులో ఎప్పుడైతే బొంబాయి మైసూరు ప్రభుత్వాలు ఆ పాయింట్ రైజ్‌చేశాయో, అప్పుడు దానిపైన ఇబ్రహీంగారు ఆలోచించి "అసలు—ఈ తగాదా ఎందుకు వచ్చినట్లు? మళ్ళీ ఆ ఒడంబడికలో ఎడ్‌జస్ట్‌మెంట్స్ చేస్తే బాగా ఉంటుందేమో—ఒక టెక్నికల్‌కమిటీ వేస్తే బాగా ఉంటుందేమో" అన్నారు. ఒక ఎక్స్‌పర్ట్స్ కమిటీ వేస్తామన్నారు ఆ సందర్భంలో మన మంత్రిగారు చాలా "స్ట్రాంగ్ యాటిట్యూడ్" తీసుకున్నారు ఆ విషయంలో మనప్రభుత్వం ఏమాత్రం వెనక్కుపోయినా, ఆంధ్రప్రజలు సహించరు అని చెబుతున్నాను మనప్రభుత్వమువారు తీసుకున్నటువంటి స్టాండ్ కరెక్టు. అదే దృక్పథంతో మనప్రభుత్వంవారు చివర వరకు ఉండకతప్పదు ఆంధ్ర పి డబ్లు డి మంత్రి అల్లూరి సత్యనారాయణ రాజుగారు ఆవేశపడ్డారని "టైమ్స్ ఆఫ్ ఇండియా" వ్రాసింది నిజంగా ఆవేశ పడింది అల్లూరు సత్యనారాయణరాజుగారు కాదు. వారిలో ఆవేశం ఇంకా తగ్గిందేమోననికూడా నేను అనుకొంటున్నాను. ఆంధ్రదేశంలో ఉన్న ఆవేశ మంతా ఒక్కుమ్మడిగా ఏకీభవించినట్లయితే మహాప్రవాహంలాగా ప్రవహిస్తుంది అయితే ఆవేశాలు రాకూడదు. ఆవేశాలు రాకుండా ఉండే పరిస్థితులు కేంద్రం క్రియేట్ చేయవలసిన అవసరంఉన్నది ఆంధ్రులకు ఆవేశంవస్తేమాత్రం వారిని ఎవరూ ఆపటం సాధ్యంకాదనేది అందరికీ తెలుసు ఆ కాన్ఫరెన్సులో ఇబ్రహీంగారు ఒక ఎక్స్‌పర్ట్స్ కమిటీ వేస్తామన్నారు ఆ కమిటీ వేయాలని మైసూరు, బొంబాయి ప్రభుత్వాలు అడిగినవి, మరి ఎందుకువేయలేదు? తమకువచ్చే వాటర్ ఎవరూ ముట్టుకోకుండా, తమకు ఎక్కువవాటర్ వచ్చేందుకు ప్రయత్నించాలని మైసూరు ప్రభుత్వం చెప్పింది. "టరమ్స్ ఆఫ్ రిఫరెన్స్" ఏమిటి అన్న క్వశ్చన్ వచ్చింది టరమ్స్ ఆఫ్ రిఫరెన్సు విషయంలో వారిలో వారికి తగాదాలువచ్చి, ఆ టరమ్స్ ఆఫ్ రిఫరెన్సు ఏమిటో తేల నందువల్ల ఆ కమిటీని వేయకుండానే ఎవరిళ్ళకు వారు వెళ్ళిపోయారు. మైసూరుకు వచ్చిన నష్టాన్ని పూర్తిచేసుకొనడానికి ఇంకా ఎక్కువనీరు అడుగుతున్నది. మహారాష్ట్రి ప్రస్తుతం ఉన్నటువంటి 61½ T. M. C. ఫీట్‌కు బదులు 150 T.M.C. ఫీట్ కావాలని అడుగుతుంది. కృష్ణలో ఎక్కువ నీరువుంటే, మహారాష్ట్రివారు కావాలనుకుంటున్న నీరుతీసుకున్నప్పటికీ ఎవరికీఅభ్యంతరంఉండదు. ప్లాన్ ప్రాజెక్టు కమిటీ రిపోర్టులో ఇచ్చిన లెక్కలనుబట్టిచూస్తే 614 టి. ఎమ్. సి. ఫీట్ వాటర్ మనకు కావలసివస్తుంది. అయితే—అసలు, మొట్టమొదట కేలిక్యులేషన్ చేసిన1715 టి.ఎమ్.సి. అనే ఫిగర్ తప్పు అని అంటున్నారు. ఆ కేలిక్యులేషన్‌యే తప్పు అయినపుడు ఎక్కాల పుస్తకమే తప్పు అవుతుంది.

మొత్తం ఇండియాలో వేసిన కేలిక్యులేషన్స్ అన్నితప్పే అవుతాయి. ఖోస్లా ఫార్ములాను బేసిస్‌గా తీసుకొని కేలిక్యులేషన్స్ చేశారు ఆకేలిక్యులేషన్స్ చేసిన దానిని ఆ రోజు క్వశ్చన్ చేశారా ? లేదు. కోయినా ప్రాజెక్టుకు నిర్ణయాలు తీసుకున్నప్పుడు క్వశ్చన్ చేశారా ? లేదు మైసూర్ స్టేటు తనకు ఆ ఒడంబడికతో సంబంధం లేదని అంటున్నది, మైసూరు స్టేటుకు అసలు ఒడంబడికతోనే సంబంధం లేనప్పుడు అది బొంబాయి స్టేటుతో ఎందుకు ఎగ్రిమెంట్ కుదుర్చుకున్నది ? భాషారాష్ట్రాల నిర్మాణం మూలంగా ఏర్పడిన కొత్త మైసూర్ స్టేటులో హైదరాబాద్ స్టేటునుండి, బొంబాయిస్టేటునుండి కొన్ని ప్రాంతాలు వచ్చి కలిసినవి వాటితోపాటు మైసూర్‌కు ఆస్తులు వచ్చాయి, అప్పులు వచ్చాయి. ఒడంబడిక వచ్చింది ఆస్తులు, అప్పులు మైసూరు ప్రభుత్వం తీసుకొన్నప్పుడు ఒడంబడికను గురించి అది ఇవాళ క్వశ్చన్ చేయవలసిన పనిలేదు. ఆ ఒడంబడిక చేసుకోవటంలో మేము భాగస్వాములం కాదని మైసూర్ ప్రభుత్వము అంటున్నది వారు నిజంగా భాగస్వాములు కారు భాగస్వాములుగా ఉండటానికి వారికి అర్హత, చోటుకూడలేదు. ఇవాళ మైసూరుకు వచ్చిన బీజాపూర్ వాటర్‌కు ఎవరు భాగస్తులంటే — బొంబాయి ప్రభుత్వం భాగస్తులు. ఆ రోజు తీసుకొన్న ప్రాజెక్టులకు హైదరాబాద్ స్టేటు భాగస్తులు. హైదరాబాద్ స్టేటులోని ప్రాంతాలు, ఆస్తులు, అప్పులతో పాటుగా మైసూరు స్టేటుకు నీళ్ళుకూడ వచ్చినవి. హైదరాబాద్‌లోని ప్రాంతాలు మైసూర్‌కు రాకపోతే, మునీరాబాద్ సైడ్‌న తుంగభద్ర వాటర్‌పై వారికి హక్కు ఎక్కడనుండి వచ్చింది? 25 సంవత్సరాలకు ఆ ఒడంబడిక చేసుకున్నారు. ఇప్పుడు ఆ ఒడంబడిక చెల్లదంటే — ఈనాటివరకు తీసుకొన్నటువంటి నిర్ణయాలన్నీ, ఎవార్డ్‌లన్నీ కూడ చెల్లవు అన్నమాట. సరిహద్దు తగాదాలకు సంబంధించి తీసుకొన్న నిర్ణయాలు — పటాస్కర్ ఎవార్డ్—అన్నీరద్దు అయిపోతాయి అన్నమాట. ఇప్పుడు అన్నీ రద్దుచేసి, మళ్ళీ నిర్ణయాలు తీసుకొందాము. ఇప్పుడు కట్టిన, కడుతున్న ప్రాజెక్టులన్నీ బద్దలుకొట్టి, నేలంతా సమం చేసి, తిరిగి ఎసెస్‌మెంట్ తీసుకొని, ఆ నీళ్ళను మనం పంచుకొందామంటే— అది అసంభవము మైసూరుకు ఎక్కువ నీరు కావాలంటే, మహారాష్ట్రకు ఎక్కువ నీరు కావాలంటే, ఎక్కడనుండి తేవాలి ? నదిలో నీరు పెరగాలి. అంటే కేలిక్యులేషన్స్ పెంచాలి. ఆ రోజు వెంకటాచారిగారు 8 పర్సెంట్ తేడా రావటానికి చోటు వుంది అని చెప్పారు. కృష్ణకు వరదలువచ్చినపుడు దానిలోకి చాలా నీళ్ళు వస్తాయి. అదే స్టాండర్డ్‌గా తీసుకొంటే ఎట్లా ? రోజూ ఆ నదిలో అన్ని నీళ్ళు ఎక్కడ ఉంటాయి ? మళ్ళీ రి-ఎసెస్ చేద్దామంటారా ? చేయండి. ఎక్కువ నీరు మిగిలితే ఆ నీరు పంచుకొందాము. ఆ రోజున మూడు

కేలిక్యులేషన్స్ ఇచ్చారు ఒకటి—ఆ రోజు వాడుకొంటున్న నీరు. రెండు—వెయ్యి క్యూసెక్కుల నీరు. మూడు—17 వందల క్యూసెక్కులకంటె అదనంగా నీరు ఏదైనా ఉంటే, దానికి సంబంధించింది అదనంగా నీరు ఉంటే, ఆ నీటిని తీసుకోవచ్చును దానికి మనము కాదనటము లేదు మన రిపోర్టులన్నీ చూచిన తర్వాత, గాడిల్ కమిటీ ఆంధ్రరాష్ట్రానికి వచ్చినప్పుడు, శ్రీశైలం ప్రాజెక్టు నిర్మాణానికి ఒప్పుకోక తప్పలేదు. పోతే, 15 పర్సెంట్ ఎవాపరేషన్ ఉన్నదనే సమస్య వచ్చింది కోయినా ప్రాజెక్టువద్ద 150 టి. ఎమ్ సి నీళ్ళు పోతూంటే దిక్కులేదు. ఇక్కడ 15 పర్సెంట్ ఎవాపరేషన్ ఉన్నదే — అని క్వశ్చన్ చేస్తున్నారు అది ఏమాత్రం న్యాయంగా ఉన్నదో ఆలోచించండి. కోయినా ప్రాజెక్టుక్రింద 150 శతకోటి ఘనపుటడుగుల నీరు సముద్రములో పోయటానికి ఒప్పుకొంటున్నారు అసలు ఏమాత్రం ఎవాపరేషన్ లేకుండా అమలు జరపటం సాధ్యంకాదు. తక్కువ ఎవాపరేషన్ ఉన్నదా లేదా అన్నది చూడాలి కోయినా ప్రాజెక్టుపైన ఉన్నటువంటి రిపోర్టు చదివితే ఒక విషయం తెలుస్తోంది మూడు ఊళ్ళకు మంచినీళ్ళ కొరకు ఆ నీటిని సప్లయి చేస్తామని అన్నారు. మొత్తం రెండువేల ఎకరాలకు సాగుచేయటానికి నీరు ఇస్తాము అని అన్నారు. మిగతా నీరంతా అరేబియా సముద్రంలో పడేస్తాము అన్నారు. దానినిబట్టి అక్కడ ఎంతనీరు వేస్ట్ అవుతోందో ఆలోచించవచ్చును.

శ్రీశైలం ప్రాజెక్టు కట్టినందువల్ల Hydro-electric work జరుగుతుంది మిగిలిన నీళ్ళతో సాగుచేయడానికి వీలు అవుతుంది అది కొన్నిచోట్ల అవకాశం ఉన్నది, కొన్నిచోట్ల లేదు దానికిమనం ఏమిచేస్తాము. 1930 సంవత్సరంలో పుట్టినవాడు జైలుకు వెళ్ళివచ్చాడు, దేశంకోసం పోరాడినాడు. 1950 వ సంవత్సరంలో పుట్టినవాడు జైలుకు వెళ్ళలేదు. 1950 లో వచ్చిన వాడు ప్లానింగ్‌లో పాల్గొనలేదని ఏడుస్తాడు. యివ్వాళ ఉన్నవాడు ప్లానింగ్‌లో పాల్గొనడానికి అవకాశం ఉన్నది. అందువల్ల బాధపడితే లాభంలేదు. అందుచేత ఏ time లో ఏది ఉన్నదో అది అవుతుంది ఈ మధ్య మహారాష్ట్ర ప్రాంతానికి వెళ్ళితే మిత్రులు కొందరు **"Probably we may allow you to have your Nandikonda, that too first phase but not Pochampad"** అని చెప్పారు. అది మమ్మల్ని అందరిని ఆవేశపరిచింది. ఆవేశం పడడం నాకోరికకాదు. ఇన్నిపద్ధతులు ఉంటే సెంట్రల్ గవర్నమెంటు నిద్ర పోతున్నదా ? ప్లానింగ్ కమిషన్ ఎందుకు plans వేస్తున్నది ? ఒకసారి plan వేయడం, చింపుతూ ఉండడం మళ్ళీవేయడం మళ్ళీ చింపుతూ ఉండడం మళ్ళీ వేయడం, యిదేనా చేసేపని. లేక 25 సంవత్సరాలకు ఉద్దేశించి plan తయారు

చేసి రాష్ట్రాలకు నిర్ణయించి ప్రాజెక్టులకు డబ్బు అడిగితే లేదు అని చెపుతూ అవతలివాళ్ళను లేవదీసి యిది బాగానే ఉన్నది, ఆలోచిస్తాము, అనేటట్లయితే Planning Commission ఎందుకు ఉన్నది అని అడుగుతున్నాను. ఇప్పుడు ప్లానింగ్ రాష్ట్రవ్యాప్తంగా ఉండాలిగాని సెంట్రల్‌లో ఉండకూడదేమో నని పిస్తున్నది. కాని అది న్యాయం కాదని నేను ఒప్పుకుంటున్నాను వాళ్ళు అన్యాయం చేయకుండా ఉండాలి ఒడంబడికలు ఉన్నాయి ఈ పరిస్థితులలో వాటిల్లో మార్పుతెచ్చేటట్లయితే ఆంధ్రప్రదేశ్ ఏమి అవుతుంది ఒడంబడికలలో మార్పు చేయడానికి ఎవరికి హక్కు ఉన్నది. Free Press Journal లో 51 pact is not held sacrosanct అని వ్రాశారు అసలు ఏది పవిత్రమైనది భారతదేశం పవిత్రమా, మన Constitution పవిత్రమా ? మనం అంతా పవిత్రమా ? అనుకుంటే పవిత్రం, లేకుంటేలేదు మనం పవిత్రం అనుకునే ఆ presumption తోటి బైలుదేరితే ఏదైన పని జరుగుతుంది లేదనుకుంటె ఏమి లేదు ఉన్నదని అనుకున్నాం, యింతవరకు జరిపాము. 25 సంవత్సరాలు గడిచిన తరువాత ఈ సమస్య తీసుకుందాము అంటే తప్పకుండా తీసుకోవాలి. కృష్ణా విషయంలో యిప్పుడు ఉన్నటువంటి ఒడంబడికను మార్చడానికి వీలు లేదు. ఏదైన జరిగేటట్లయితే ఆంధ్రులకు జరగబోయే 3 నష్టాలను జ్ఞాపకం ఉంచుకోవాలి. Thungabhadra high level channel close అయిపో తుంది రాయలసీమ వాళ్ళ విషయం ఆలోచించవలసినపనే ఉండదు. శ్రీశైలం ప్రాజెక్టు రాదు. భారతదేశానికి electricity కావాలి శ్రీశైలం భారత దేశంలో లేదా ? ఆంధ్రప్రదేశ్ భారతదేశంలో లేదా ? కోయినా మాత్రమే ఉన్నదా ? కోయినాకన్న ఎక్కువ potential power రాగలిగినటువంటి, నీరుకూడ waste కానటువంటి శ్రీశైలం ప్రాజెక్టు ఎందుకు రాదు ? శ్రీశైలం ప్రాజెక్టు రాకపోతే backward గా ఉన్నటువంటి కర్నూలు, కడపజిల్లాలకు నీళ్ళు లేకుండా పోతాయి నాగార్జునసాగర్ ప్రాజెక్టును ప్రాస్వీకరించుకోమని చెప్పేటట్లయితే ఆ ప్రాజెక్టు ఎందుకు కొరగాకుండా పోతుంది. పులిచింతల ప్రాజెక్టు నిర్మాణం ఎప్పుడు అవుతుందో తెలియదు గాని ఎప్పటికి అయినప్పటికి దానికి యిచ్చినటువంటి నీరు యింకొకరు తీసుకోడానికి వీలులేదు. మైసూరు, బొంబాయి రాష్ట్రము అడిగినటువంటి అంకెలే ఒప్పుకున్నట్లయితే యివన్నీ రాకపోగా బారాజికూడ ఎత్తివేయవలసి వస్తుంది. ఇది కృష్ణా విషయం.

గోదావరి సంగతి ఆలోచించినట్లయితే గోదావరిలో చాల సమస్యలు ఉన్నాయి. రామపాదసాగర్ ప్రాజెక్టు కావాలన్నాము. అది కాదన్నారు.

ఎవరు కాదన్నారు డబ్బు ఎగగొట్టే వాళ్ళు కాదన్నారు ఇవ్వాళ మద్రాసు ప్రభుత్వం కలిసి ఉన్నందుకు చాల సంతోషిస్తున్నాను వాళ్ళు తీసుకున్న stand correct మేము ఆరోజు ఒప్పుకున్నాం యివ్వాళ్టికికూడ అదే ఉండాలని చెప్పారు కనుక నేను ఈ సభద్వారా వాళ్ళను congratulate చేస్తున్నాను, కృష్ణా-పెన్నారు water ఎప్పుడైతే తీసుకుపోవాలని ప్రయత్నించారో దానికి వ్యతిరేకంగా కావలసిన ఆందోళన జరిగింది రామపాదసాగర్ తీసుకువస్తే దానిని ఎట్లా ఎగగొడదామా అని కృష్ణా-పెన్నారు ప్రాజెక్టును direct గా compose చేశారు మనం కృష్ణా–పెన్నారు ప్రాజెక్టుకు వ్యతిరేకులం కాదు కాని సిద్ధేశ్వరం తీసుకరండి అని చెప్పాము దానికి ఒకతనిచేత అనిపించారు "జేస లేనట్టు ఉన్నది" అని మళ్ళీ కమిటీ వేశారు Report వచ్చినది foundations గట్టిగానే ఉన్నాయి కొద్దిగా precautions తీసుకోవాలి తప్పితే అంతకన్న యింకేమి అక్కరలేదు మధ్యలో ఏదో దేవాలయం ఉన్నది, దానికికూడ ఏదో వేస్తే సరిపోతుంది అన్నారు అది జరగనందువల్ల అది పోయి నట్లేనా? ఖోస్లా కమిటీ స్కీమ్సు వేసినది ఇచ్చంపల్లి స్కీము వేశారు కృష్ణాపురంప్రాజెక్టు కావాలి అన్నారు ఇంకొకసమస్య శబరి. శబరికిఆనకట్ట ఎక్కడ కట్టాలి శబరికి ఆనకట్టకట్టేటట్లయితే పైనుంచి వచ్చేటటువంటి గోదావరినీళ్లను వాళ్ళు వాడుకోలేరు. కృష్ణకు, గోదావరికి ఒక తేడా ఉన్నది. కృష్ణ,క్రిందికి పోయినకొద్దీ కోసుకుపోయింది గోదావరి నీరు పైనుంచి వచ్చేది తక్కువే వస్తున్నది ఇంద్రావతి confluence దగ్గర ప్రారంభమై శబరితోటి ధవళేశ్వరం దగ్గర మహాప్రవాహంగా కనబడడానికి వీలుఉన్నది శబరి లేకపోతే నీళ్ళే లేవు మాన్‌సూన్సులో కూడ శబరి యిచ్చినటువంటి నీరు తక్కినవి యివ్వడంలేదు వీటన్నిటిని కలిపి periodical గా ఆలోచించాలి First Five Year Plan వ్రాస్తూ ఉండగా మేముపెళ్ళి అడిగాంనాకు బాగాజ్ఞాపకం ఉన్నది "మీరు plan తయారు చేస్తున్నారు. గోదావరికి ఏమీలేదు, ఏప్రాజెక్టు ఐనా కృష్ణాకే" అన్నారు ఏమిటి? అని. దానికి కృష్ణమాచారిగారు It may be Siddeswaram, it may be Nandikonda, it may be Thungabhadra High Level Channel, it may be Vamsadhara or it may be Ramapadasagar" అని గోదావరిమీద ఉన్న వంశధార, రామపాదసాగర్ కూడ మీవే అని ఎగతాళిగా ఉన్నటువంటి రోజులలోకూడ ఈ point ఒప్పుకున్నారు. రామపాదసాగర్ ప్రాజెక్టు ఎవరు వదిలి పెట్టారు? కట్టుకోలేక కాదు. కట్టుకో డానికి permission యిచ్చినట్లయితే ప్రజల దగ్గర అప్పుతెచ్చుకునైనా కట్టు

కుంటారు మన గవర్నమెంటు ఆ policy అవలంబించలేదు కనుక ఆ ప్రాజెక్టు రాలేదు. అమెరికా కంపెనీలు పెట్టుకొని ప్రాజెక్టులు కట్టుకుంటున్నది. అది మనం ఒప్పుకోలేదు లేకపోతే కట్టుకునేవాళ్ళమే. రామపాదసాగర్ ప్రాజెక్టు రానందువల్ల శబరి నీరు వాడుకోడానికి అవకాశం లేకుండా ఉన్నది, ఇచ్చం పాడు ప్రాజెక్టు తీసుకున్నాం. దాని తరువాత కృష్ణాపురం వచ్చినది. కృష్ణా పురంగాక పోచంపాడు యివ్వండి అంటే ప్రతి నిమిషము అనామతులో పడేస్తున్నారు. నేను ఆ రహస్యం చెప్పకూడదేమోగాని ఒకసారి అన్నారట Water agreement కు revision కు ఒప్పుకునేటట్లయితే పోచంపాడు యివ్వడానికి మాకు ఏమి అభ్యంతరం లేదు అని చెప్పారట అదే నిజం అయితే చాల విషాదకరము, క్రొత్తగా ఒరిస్సా, మధ్యప్రదేశ్ వచ్చినాయి. మధ్య ప్రదేశ్‌కు ఏమి అవకాశం ఉన్నది? మధ్యప్రదేశ్‌లో ఉన్న వార్ధానది తప్పితే తక్కినవన్నీకూడ ఆంధ్రప్రదేశ్‌కు సరిహద్దులు. బస్తరు జనాభా ప్రకారం, భాష ప్రకారం, ఒరియాకాదు మహారాష్ట్రకాదు, హిందీకాదు, భాషా విధానంగా ఆలోచించినట్లయితే అది ఆంధ్ర ప్రాంతానికి చెందినటువంటిది. ఆ ప్రాంతాలు ఇక్కడికే వస్తాయి అన్నాము. కాని ఆ ప్రాంతం మీకు యివ్వం, అక్కడివరకే యిచ్చాము అన్నారు. సరే అని ఏడుస్తూ ఒప్పుకున్నాము. మాచ్‌ఖండ్ ఆంధ్ర రాష్ట్రానికి సరిహద్దు. ఓడినల్ award లో ఒక చిన్న పొరపాటు జరిగింది. ఓడినల్ ఒప్పుకున్నాడు తక్కిన వాళ్ళు ఒప్పుకోక vengence ఉపయోగించనందువల్ల ఆ ప్రాజెక్టు సరిహద్దు అయినది కాని లేక పోతే మాచ్‌ఖండ్ అంతా ఆంధ్రరాష్ట్రంలోకి రావలసిందే

మాచ్‌ఖండ్‌కు సంబంధించి అప్పుడు వివాదమేర్పడినది. చివరకు ఏమి జరిగింది ? చెరిసగం అని ఒప్పుకున్నారు. కట్టుకున్నాం డబ్బు ఎవరు యిచ్చారు? వారి 20 శాతంకూడ యివ్వకపోతే ఆ 20 శాతం, 60 శాతం మనమేకట్టి వారిపేర క్రెడిట్‌లో మనం కట్టాము. కాని వారు ఎలక్ట్రిసిటీ తీసుకుంటున్నారా? అంటే లేదు. ఇవ్వాళ అక్కడి విద్యుచ్ఛక్తి వారికి అక్కరలేదు. మహానదినుండి కావలసినంత విద్యుచ్ఛక్తి వారికి వస్తున్నది. అందువలన దీనిని ముట్టుకోవడం లేదు. అసలు తగాదా బలిమెలదగ్గర వచ్చింది. బలిమెల్లవద్దగనుక ప్రాజెక్టు కట్టవలయుననుకున్న ఇచ్చంపల్లి పోతుంది పోచంపాడు దెబ్బతినే పరిస్థితి ఏర్పడుతుంది. అసలు యింతవరకూ నీలేరు శాంతను అయిందో, లేదో తెలియని అయోమయ పరిస్థితిలో మనం వున్నాం. వచ్చినట్లుగా అగుపడుతుందిగాని, ఏపూట ఆపమంటారో తెలీదు. ఒరిస్సా, మధ్యప్రదేశ్‌లు కలసి కేన్వాస్ చేస్తూ వచ్చారు. పరిస్థితులు యీవిధంగా వున్నాయి. మరొకప్రక్క బొంబాయి

రాష్ట్రం ఆ విధంగా వ్యవహరిస్తున్నది. బహుశః రేపు జవహర్లాల్ నెహ్రూ తరువాత చవన్ ప్రధానమంత్రి అవుతాడని వారు తమ రాష్ట్రంలో ప్రచారం చేసుకుంటున్నారు. ఆంధ్రులకు ఏవిధమైన ఇన్‌ఫ్లూయన్స్ లేదని ఆ విధంగా వ్యవహరిస్తున్నారేమో. ఆంధ్రులను కదిలిస్తేమాత్రం ప్రమాదకరమని నేను యీ సభద్వారా తెలియజేయుచున్నాను. మూడుకోట్ల ఆంధ్రులు కదిలారంటే వారిని యింక ఆపడం సాధ్యంకాదని వారికి తెలియదేమో ఇంక యీసారి కేంద్రంఅంటూ ఒకటి వుండడమో, ఊడడమో—ఆంధ్రులు అంతుచూసేవరకు ఊరుకోనరని మనవిజేస్తున్నాను. పొట్టిశ్రీరాములు పోయిన మరునాడు జవహర్లాల్ నెహ్రూగారు ఏమి ఆలోచించుకున్నారో అటువంటి పరిస్థితే మరల సంభవిస్తుంది అయితే ఆ స్థితిమాత్రం మాకు అక్కరలేదు ఆ పరిస్థితి రాకుండుటకే మనం ప్రయత్నిస్తున్నాం. అందువలన కృష్ణా, గోదావరి నదీజలాలకు సంబంధించి యింతవరకు వున్న అగ్రిమెంటును ఏమాత్రంకూడ మార్చడానికి వీలులేదు. అందుకు ప్రయత్నించినట్లయితే అది భారతదేశపు చరిత్రలో ఒక పెద్ద వివాదాన్ని లేవదీయడమే అవుతుంది. ఆంధ్రులనే సింహాన్ని లేవడమే అవుతుందని నేను చెబుతున్నాను. ఈ మాటలు నేను ఆవేశంతో చెబుతున్నాననుకోవద్దు, అబ్దుల్ గఫూర్ ఖాన్‌గారి ఆవేశంవంటిది నాది ఆయనకు ఎంత బలం వుందో అంత శాంతంతో వుంటారు ఎప్పుడూ. మనకుకూడ పొటెన్షియాలిటీస్ వున్నాయి; బలము వుంది. కాని ఆ బలము ఎప్పుడు ఉపయోగించాలి ? కరువు కాటకాలలోను, నిర్మాణాలలోను ఉపయోగించాలా బలం. మైసూరు ప్రభుత్వంవారు కోరవచ్చు, మహారాష్ట్రప్రభుత్వం కోరవచ్చు, ఒరిస్సా ప్రభుత్వం కోరవచ్చు, వారందరూ ఆఒడంబడిక చేసుకున్ననాడు ఏమైనారు ? అని కేంద్రప్రభుత్వం ఎందుకని అడగదు ? ఈ విషయాన్నిగురించే నేను జవహర్‌లాల్ నెహ్రూగారికి ఉత్తరం వ్రాశాను. మీ good offices ఉపయోగించి చేయవలసిందిగా చెప్పాను ఉత్తరం చేరినట్లుగా ఎకనాలడ్జిమెంటు వచ్చింది; యింకా డిటెయిల్స్ రాలేదు. అప్పుడే రావనుకుంటాను. ఈవిషయంలో మనం అన్నివైపులనుండి వత్తిడి తీసుకురావలసిన అవసరంవుంది,

మరొక విషయంకూడ వుంది. అది ఆర్బిట్రేషన్. అసలు తగాదా ఎక్కడవుంది? వారిచ్చిన అవార్డును అమలు జరపడం తగాదా? మాఇంట్లో ఎవరినీ ఏమీ చేయకుండా కూర్చున్నా అదీ తగాదాయేనా? మనంవెళ్ళి వాళ్ళమీద పోట్లాడితే అప్పుడు కోర్టుకు పంపిస్తారన్నమాట. క్రిమినల్ కేసు కావడంకోసం ఒకడు ఇంట్లోకూర్చున్న వేరొకణ్ణికొడితే వాడు కోర్టుకుపోయి కోర్టువారిని పంపించినట్లుగా వుంది ఏమిటీన్యాయం ? ఇది చాల తప్పు. ఇది 25 సంవత్స

రాలకు తిరిగి తోడవలసిన అవసరంలేని ఒడంబడిక దీనిని గనుక చింపాలని ప్రయత్నించినట్లయితే అనేక ఒడంబడికలు చింపడానికి అనేకమంది తయారుగా వున్నారు. అది ఆంధ్రులుమాత్రంకాదు. ఇతరులు ఆవిషయం కేంద్రం తెలుసుకోవాలి అందువల్ల ఇందులో ఆర్‌బిట్రేషన్ అనే పాయింటేలేదని మనవిజేస్తున్నాను అసలు ఆర్‌బిట్రేషన్‌కు ఎన్ని అధికారాలున్నాయి, ఆ ఆక్టు సరిగా వుందా, లేదా ? అనే విషయాలతో నాకు సంబంధంలేదు అందుచేత ఆర్‌బిట్రేషన్‌కు పోతే అప్పుడు ప్రపంచములోని పద్ధతులేమిటో ఆలోచిద్దాం సాగుకు ఆవకాశంలేని అరణ్యప్రాంతం అగ్రస్థానంపై కూర్చుని, క్రిందిప్రాంతానికి ఆపేసి యింక ఎవరికివ్వాలి యీ నీరు ? సముద్రానికి పంపించాలనా ? ఆవిధంగా అయితే ఎందుకీ ప్లానింగ్ అంతా ? అమెరికాకు పోతున్నారు ప్రతి తడవ అక్కడ నేర్చుకుని వస్తున్నారు నీళ్ళను బంగారంకంటె ఎక్కువగా, జాగ్రత్తగా ఉపయోగిస్తున్నారక్కడ. ఇటు వెస్టరన్ ఘాట్సులోనుండి నీళ్ళు పోతున్నాయి గనుక పెరంటోకు స్కీము మద్రాసుకు ఒప్పుకున్నారు. అరవింద ఘోష్ చెప్పిన మాటలు యీ సమయములో నాకు జ్ఞాపకమొస్తున్నాయి. "స్వరాజ్యం వచ్చినతరువాత 10, 15 సంవత్సరాలు అయినతరువాత ప్రజలు కోర్కెలు సక్రమంగా తీర్చకుండా ఒకరిమీద ఒకరికి పెడీతేమాత్రం భారతదేశం ముక్కలు అయిపోతుందనేభయం నాకువుంది. భాషాప్రయుక్తరాష్ట్రాలు పర్పడినవి. ప్రజాస్వామ్య ప్రభుత్వం పర్పడినతరువాత ప్రజలే సావరిన్స్. వారికోర్కెలన్నీ తీర్చవలసిన అవసరముంది. అవి తీరినప్పుడే కేంద్ర ప్రభుత్వం వుంటుంది గాని లేకపోతే షాటర్ అయిపోతుంది" అని ఆయన చెప్పారు కనుక యీ పద్ధతిలో యీ విషయాన్ని ఆలోచించవలయునని నేను కేంద్ర ప్రభుత్వమునకు మనవిజేస్తున్నాను. రాష్ట్రాలను భాషాప్రయుక్తంగా విభజించడం తప్పు అని ఎవరో అంటే జవహర్‌లాల్ నెహ్రూ అందుకు 'కాదు' అన్నారు అందుకు మేము అభినందించాము. అందుకే 'మీవెంటనే వున్నాం' అంటున్నాం. కనుక యీ వివాదాలు ఎందుకు వస్తున్నాయో వారు ఆలోచించాలి. ఆవేశం వలన వస్తున్నాయి. ఆల్ ఇండియా ప్లాను ఔట్‌లుక్ లేకపోవడం వలన వస్తున్నాయి. ప్లానును సక్రమంగా అమలుజేయలేక పోవడంవలన వస్తున్నాయి. ప్రొడక్షన్ కావాలి. నీళ్ళు యివ్వక, వాటన్నింటినీ సముద్రంలో పారబోస్తూ ప్రొడక్షన్ పెంచమంటే పమిచేస్తారు ? బ్రొద్దస్తమానం పిల్లల్ని ప్రొడ్యూస్ చేయమంటే చేస్తారు. అందుకు యిదికాదు సరియైన విధానము. ఆర్‌బిట్రేషన్ ఎవరూ ఆంధ్రులలో కోరడంలేదు. కాని దురదృష్టకరమైన విషయమేమంటే—నిన్న హిందూ పత్రికలో ఒక న్యూస్ వచ్చింది.

'Sanjiva Reddy for Arbitration .'
Ending dispute over River Waters.

Though he did not specify any particular way of settling the dispute, Mr. Reddy is understood to have expressed himself generally in favour of some kind of arbitration acceptable to all the parties.'

బహుశః యిది తప్పు వచ్చిందని నా ఉద్దేశం ఇది పి టి. ఐ న్యూస్. నేను అన్ని పత్రికలు చూశాను ఒక పి టి ఐ. న్యూస్ మాత్రమే వున్నది సంజీవరెడ్డిగారు మా అందరికన్నా తక్కువ ఆంధ్రులేమీ కాదు ఈ ఒడంబడిక లన్నీ ఆయన ఉండగా చేసుకున్నవే ఆయన అమలుజరిపినవే ప్లాన్సు అన్నీ సక్రమంగా అమలుజరపడానికి ప్రయత్నించిన వారాయన. అక్కడనుండి కూడ ప్రతినిముషం బాగా అమలుజరుగుతున్నదీ లేనిదీ చూస్తున్నారు అయితే యీ విధంగా న్యూస్ రావడం—యిది మన వ్యతిరేకులకు చాలా ఉపయోగపడు తుందని మనవిచేస్తున్నాను నేను యీ సభద్వారా సంజీవరెడ్డిగారిని కోరుతున్న దేమంటే—ఆయన యిది తన అభిప్రాయం కాదని ప్రకటించవలసిన అవసరం వుంది లేకపోతే ఆంధ్రులలో అభిప్రాయభేదాలు తప్పక వచ్చేస్తాయి. కనుక ఆయన తప్పక ఆ విధంగా ప్రకటిస్తారని నేను ఆశిస్తున్నాను ఆ విధంగా యీ ప్రకటనను ఆయన కాంట్రడిక్ట్ చేయకపోతే మాత్రము యింతవరకు జరిగిన దానికంటె యిది మరింత ప్రమాదకరము కాగలదని, ఆంధ్రులకు యిదొక పిడుగుపాటు, కాగలదని నేను మనవిజేస్తున్నాను. అందువలన ఆయనను తిరిగి యిది తమ అభిప్రాయము కాదని ప్రకటించ వలసిందిగా నేను మరొకసారి యీ సభద్వారా కోరుతున్నాను ఇక ఈ పరిస్థితిలో మనము చేయగలిగింది ఏమిటి ? ఆంధ్రులను కాస్త హెచ్చరికలో వుంచాలి హెచ్చరిక అంటే పరుగెత్తుక వెళ్ళి మీదపడమనికాదు. నిలుబడి కదం త్రొక్కుతూ ఉండాలి. నేను యీ సమయములో ప్రభుత్వాన్ని కోరేదొక్కటే — కొంత మెటీరియల్ నిన్న మంత్రిగారు యిచ్చారు కాని పూర్తివివరాలు ఆంధ్రులందరికీ అందాలి. ఇప్పుడు యిచ్చినది చాలదు ఇంతకు పూర్వము ఏమి జరిగింది; ఇది వరకు సమావేశాలలో ఏమీజరిగింది యీ మొదలైన వివరాలన్నీ అందించాలి. ఇటువంటి సమస్యలు వచ్చినప్పుడు ప్రతివాడూ ఏమి జరుగుతున్నదా ? అని తహతహలాడుతూ అన్ని వివరాలు తెలుసుకొని ఎవడికివాడు లాయరుగా కూర్చుని ఆలోచిస్తాడు, ఆంధ్రరాష్ట్రాన్ని రక్షించాలి అనుకుంటాడు. ఆ విధంగా రేపు జనమే లాయర్సుగా ముందుకువస్తారు. అందువలన అందరికీ వివరాలన్నీ అందాలి—ఫాక్ట్సు అండ్-ఫిగర్సుతోసహా ప్లానింగ్ అమలులో చివరకు సున్నకు సున్న, హాళ్ళకి హాళ్ళుగా తయారయినది. నిజానికి ఆంధ్రదేశము భారతదేశపు

ధాన్యాగారమే. అయితే ఒక మనవి మైసూరు ప్రభుత్వం అన్ని పరిశ్రమలను స్థాపించు కొంటూంటే మనం వద్దని చెప్పలేమా ? 'మీకు పంటలు బాగా పండుతున్నాయి' అంటే—వారు పండించుకోలేరు గనుక మనల్ని పండించుకో వద్దనా ? మేము పండించుకొంటున్నాం, మా రైతులు ఉత్సాహంగా పండిస్తున్నారు కాని ప్రోత్సాహం మాత్రంలేదు. ప్లానింగ్ సెక్రటరీ, నవాబ్ సింగ్ గారు గుంటూరుజిల్లాకు ఒకసారి వచ్చినారు లెక్కలుచూస్తే 20, 30 వేల టన్నుల ఫెర్టిలైజర్ వాడినట్లుగా తేలింది 'ఇంత ఫెర్టిలైజర్ మీకు ఎందుకు? ఐనా ఇదంతా ఎలా ఉపయోగించగలుగుతున్నారు?' అని ఆయన ఆశ్చర్యపోయినారు. 'ఒక్కసారి మీరు అయా ప్రాంతాలకువెళ్ళి పరిశీలించండి' అన్నాము. ఆయన తన మనుష్యులను పంపించి విచారించి 'మీరు చాలా అడ్వాన్సుడ్' అని అన్నారు. ఇంకా అక్కడ ఫెర్టిలైజర్ చాలక ఏడుస్తున్నాము. ఇతర దేశాలతో పోల్చిచూస్తే 30 బస్తాలు పండించడం పెద్ద ఘనకార్యం కాదు మనం కోరిందల్లా ఒక్కటే. పరాయి దేశం నుండి 600 కోట్లరూపాయిల ధాన్యం ఎందుకు భారత దేశం తెప్పించడం ? మాకి ప్రాజెక్టులన్నీ యివ్వండి 250 కోట్ల రూపాయిల ధాన్యం ఒక్క ఆంధ్రదేశం పండించి యిస్తుంది. డబ్బు యివ్వండి. ఏదీ లేకుండా చేయడం న్యాయము కాదు. ఈ పరిస్థితులు యింకను యీ విధముగానే కొనసాగితే పరిణామా లేవిధంగా వుంటాయో ఊహించండి. భారత దేశంలో కులతత్వము పేరు చెప్పి కొంతమందిని తిడుతున్నారు; భాషారాష్ట్రాల పేరుతో కొంతమందిని తిడుతున్నారు. రేపు ప్రొద్దున్న మేము నీటిని కోరితే మీరు పెరోక్యుయల్‌గా ఉంటున్నారని అంటారు. ఆ విధంగా తిడితేమాత్రం సహించేదిలేదని చెబుతున్నాను. కనుక యీ విషయాన్ని చాల సీరియస్‌గా ఆలోచించాలని జవహర్‌లాల్ నెహ్రూగారిని కోరుతున్నాను. మనం ప్రపంచశాంతిని కోరుతున్నాం. ఈ సమయములో భారతదేశ అభివృద్ధి రంగములో మేము ముందు వుంటామని మేము చెబుతున్నాము. అందుకు ముఖ్యమైనది ఆహారోత్పత్తి. అది మేము చేస్తాం అంటున్నాము. అందువలన ఒడంబడికను భగ్నంచేయకండి. నీటిని యివ్వండి, ఆ తరువాత పనిచేయకపోతే కొరడా తీసుకొని పనిచేయించండి. పోచంపాడుకు డబ్బు యివ్వండి; శ్రీశైలంకు డబ్బు యివ్వండి; హైలెవెల్ చానెల్ పూర్తిచేయించండి. తరువాత సీలేరు శాంక్షను చేయండి. ఆంధ్రదేశానికి పరిశ్రమలను యివ్వండి. పరిశ్రమలతోబాటుగా మేము సమంగా అభివృద్ధి చెందుతాము. పరిశ్రమల నడిగితే మీరు వెనుకబడినవారు, అగ్రేరియన్...అని అంటున్నారు ; పంట పండిస్తే ఎక్కువ పండించుకుంటున్నారు అంటున్నారు. ఇంక మా గతి ఏమిటి? పరిస్థితులను ప్రమాదకరంగా తయారు చేయవద్దని నేను కేంద్రాన్ని కోరుతున్నాను.

ఈనాడు కేంద్ర ప్రభుత్వం దేశపరిస్థితిని గమనించాలి. ఆంధ్రులు ఇదివరకు ఆవేశముగా నున్నారు, రాష్ట్రం వచ్చిన తరువాత చల్లబడ్డారు, ప్రాజెక్టులు వచ్చిన తరువాత కార్యక్రమంలో పడ్డారు. కార్యక్రములలో పడ్డ వారిని వెనక్కు పిలిచి , జరుగుతున్న అభివృద్ధినికూడ పాడుచేసి, రాజకీయ రంగంలో దిగి ఆవేశాలతో పోట్లాడవలసిన స్థితి తెచ్చినట్లయితే ఇండియా ఐక్యత ఏమవుతుందో ఆలోచించాలి. ఈనాడు ఇండియా ఐక్యత నిలబడడమనేది ఆ ఒడంబడికను గౌరవించడములోనే ఉన్నది. కేంద్ర ప్రభుత్వం దానిని గౌరవించే పద్ధతిలో వ్యవహరించినట్లయితే ఐక్యత విచ్ఛిన్నంకాదు లేకపోతే అంధ్రులను ఏ ప్రభుత్వాలూ ఆపలేవని వారు జ్ఞాపకం పెట్టుకోవాలి. కీ శే. శ్రీ పొట్టి శ్రీరాములుగారు చనిపోయిన మరుసటిరోజున దేశానికి ప్రభుత్వం ఏమి చెప్పింది? ఆంధ్రరాష్ట్రం యివ్వడమా. లేక ప్రభుత్వాన్ని పడిపోనివ్వడమా అనేది వచ్చింది ఆంధ్రరాష్ట్రం యిచ్చినట్లయితే సెంట్రలుగవర్నమెంటు ఉంటుంది, ఆంధ్రరాష్ట్రం ఉంటుంది అనుకున్నారు. ఆంధ్రరాష్ట్రం యిచ్చాము అన్నారు సెంట్రలు గవర్నమెంటు మనం అంతా హాయిగా నున్నాము. ఆంధ్రజాతి త్యాగాలకు వెనక్కు తీసేదికాదు. వీరావేశాలను ప్రదర్శించడంలో వెనక్కు తగ్గదు. ఇందుకు నాయకత్వం వహించేవారు చాలమంది ఉన్నారు. చేతకానివారున్న దేశంలో నాయకులుండరు కాని, చేతనై, చైతన్యం గల వారు ఉత్సాహంతో ముందుకువచ్చి నాకై నేను చేస్తానంటారు. ఇందులో తప్పేమీలేదు. ఈనాడు పాత ఒడంబడికయే అమలు జరగాలి అక్షరాలా అమలు జరిగి తీరాలి దానినుంచి కదలడానికి వీలులేదు. ఈ ఒడంబడికకుమించి వేరే ఎటువంటి ఒడంబడిక అయినాకూడ ఒప్పుకోనక్కర లేదని నేనొక సవరణ యిద్దామని అభిప్రాయ పడ్డాను కాని, దాంట్లోనే ఉన్నది కనుక నేను యివ్వలేదు. ఈ సందర్భంలో నేను ప్రభుత్వానికొక హెచ్చరిక చేస్తున్నాను. ఇక్కడ ఉన్నది కాంగ్రెసు ప్రభుత్వం. హైకమాండు యీ stand ను త్రోసేసి యింకొకటి చేయండి అంటే డిసిప్లిన్‌కు భంగం వస్తుందేమోనని మారుస్తారేమోననే అనుమానంకూడ వస్తుంది. కాని, అట్లా చేసినట్లయితే వీరు ఆంధ్రుల అభిమానం చూరగొనలేరు. వ్యతిరేకత వస్తుంది. అందువల్ల ఆంధ్రదేశం గట్టిగా నిలబడిందని ఒకసారి చూపవలసియున్నది. ఈనాడు మన ప్రభుత్వం తీసుకున్న stand చాల అభినందించదగినది. ముఖ్య మంత్రిగారికి అభినందనలు. పబ్లిక్ వర్క్స్ శాఖామంత్రిగారైన శ్రీ సత్యనారాయణరాజుగారికి అభినందనలు. అంతకుముందున్న మంత్రులకుకూడ నా అభివందనలు. ఈ ఒడంబడికను ఎట్టి పరిస్థితులలోనూ మార్చడానికి వీలులేదని మనవిచేస్తూ నేను విరమిస్తున్నాను.

శ్రీ పి రాజగోపాలనాయుడు అధ్యక్షా, మంత్రిగారు initiative తీసుకొని యీ తీర్మానాన్ని ప్రవేశపెట్టి, మిగతా పార్టీలనుకూడ బలపర్చమని కోరడం చాల సమంజసముగా నున్నది. ఇందుకు నేను చాల సంతోషిస్తున్నాను. మంత్రిగారు, ప్రతిపక్షనాయలు శ్రీ సుందరయ్యగారు వెలిబుచ్చిన ఆవేదనలతోను, శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారు వారి ఉపన్యాసంలో చూపిన ఆవేశముతోను మా స్వతంత్రపార్టీకూడ భాగం పంచుకుంటున్నది అయితే నేను ఒక్క విషయం చెప్పవలసియున్నది. ఇంతకుముందు శ్రీ గోపాలకృష్ణయ్యగారు శ్రీ సంజీవరెడ్డిగారిచ్చిన statement గురించి చెప్పారు ఈనాడు సంజీవరెడ్డిగారు ఒక సామాన్యవ్యక్తిగాదు, వారు All India Congress President ఆంధ్రదేశములోను, మైసూరు, మహారాష్ట్రిలలోను కాంగ్రెస్ ప్రభుత్వాలే పరిపాలన చేస్తున్నాయి శ్రీ గోపాలకృష్ణయ్యగారికి వలెనే నాకుకూడ శ్రీ సంజీవరెడ్డిగారు అటువంటి statement యిచ్చివుంటారా అనే సందేహం ఉన్నది వారు దీనిని తప్పనిసరిగా contradict చేయవలసియున్నది. లేకపోతే యిది చాల ప్రమాదానికి దారితీసేటట్లుగా ఉన్నది ఇది ముక్కోటి ఆంధ్రులు తమ హక్కుకోసం ఒక్కటిగా నిలబడవలసిన రోజు ఆంధ్రులకు సంబంధించిన హక్కులకోసం పోరాడడానికి యీ ప్రభుత్వానికి హక్కు ఉన్నది. ఈ ప్రభుత్వంలో పబ్లిక్ వర్క్సు మంత్రిగావున్న శ్రీ రాజుగారికే యీ వ్యవహారమంతా వదిలివేయాలని నేను వారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

ఇక శ్రీ పి వి. జి రాజుగారిచ్చిన statement విషయం ఉన్నది

R. T. C. on River Waters Issue soon.

C. M. Taking Initiative.

Mr. P. V. G Raju's Disclosure.

Nuzvid, Nov. 26: 'A Round-Table Conference of Ministers from States concerned with the sharing of the Krishna, Godavari River waters will be held shortly at a suitable place convenient to all the parties to thrash out the points of difference and arrive at an honourable settlement.

x x x

He also hinted that Chief Minister Sanjiviah had initiated the move."

ఇందులో ఇతరరాష్ట్రాల అధికారులనుకూడ పిలిపించి ఒక Round Table Conference జరపాలని, దానికి ముఖ్యమంత్రిగారు initiative తీసు

కొంటున్నారని ఉన్నది ఈ నాడు అసలు point of difference ఏమిటి ? ఇది ఒక right కు సంబంధించిన విషయం ఉన్న right ను కాదని అవతలి వారు అంటున్నారు అటువంటప్పుడు రౌండు టేబుల్ కాన్ఫరెన్సు జరుగుతుంది, దానికి ముఖ్యమంత్రిగారు initiative తీసుకొంటున్నారనడంవల్ల అది ఒక సందేహానికి కారణమవుతున్నది ఈ నాడు P W D. మంత్రిగారు తనను బలపరచమని యీ సభను కోరుతున్నాను మేమంతా వారిని బలపరుస్తూనే ఉన్నాము అందువల్లనే ముందుగనే తీర్మానాలు పంపాము దీనికి సంబంధించి ముఖ్యమంత్రిగారు యింతవరకు ఏమీ Statement యివ్వలేదు.

*(Srimathi T Lakshmikanthamma occupied the Chair)*

అసలు ఇలాంటి సమావేశం జరుగబోతున్నదా, అయితే ఎందుకోసం జరుగబోతున్నదీ కూడ మంత్రిగారు చెప్పవలసిన అవసరం ఉన్నది ఈ విషయంలో ముక్కోటి ఆంధ్రులు ఒక్క త్రాటిమీద నిలబడాలంటే initiative తీసుకున్న మంత్రిగారు ఒక్కడే ప్రభుత్వంతరఫున మాట్లాడడం చాల అవసరం. అలాకాక, ప్రతిమంత్రిగారు తమ యిష్టంవచ్చినట్లుగా Statements యిస్తుంటే తప్పనిసరిగా అపోహలు కలుగుతాయి. పాలసీ enunciate చేసిన మంత్రిగారే ప్రభుత్వం తరఫున వ్యవహరించడానికి, అవకాశం కలిగించాలని ఇరత మంత్రులకుకూడ విజ్ఞప్తి చేస్తున్నాను. ఈనాడు ఒక్క ప్రభుత్వమే కాకుండ, అన్ని పార్టీలవారుకూడ ఆంధ్రులహక్కులను కాపాడడానికి సంసిద్ధంగా ఉండవలసిన అవసరం ఉన్నది. అసెంబ్లీకి బాధ్యత వహించిన ప్రభుత్వం అన్నిపార్టీల తరఫున యీ పోరాటాన్ని సాగించాలి. ముక్కోటి ఆంధ్రుల తరఫున వ్యవహరించేటప్పుడు మంత్రిమండలి ఒకేఒకవిధానం అవలంబించి, ఏకగ్రీవమైన నిర్ణయంతో ఒక్కరే దానిని గురించి మాట్లాడవలసి యున్నది. అందువల్ల P W D. మంత్రిగారికి ఇతరమంత్రులు అట్టి అవకాశం కల్పించాలని కోరుతున్నాను. వారికి విజ్ఞప్తి చేస్తున్నాను మన హక్కులకు భంగం కలిగించే Statement ఎవ్వరిమంచీ రాకూడదు. శ్రీ సంజీవరెడ్డిగారైనా, ముఖ్యమంత్రిగారైనా ఎవరైనా సరే Statement యిచ్చేటప్పుడు ఆమాటలలోని అంతరార్థమేమిటో అవతలివారు ఏమి అపార్థాలు తీయబోతారో ముందుగా ఆలోచించుకోవాలి. శ్రీ వి. వి. జి. రాజుగారు, శ్రీ సంజీవరెడ్డిగారుకూడ యిచ్చిన statements విషయమై వారి దృక్పథాలను clarify చేయాలని కోరుతున్నాను

ఆర్బిట్రేషన్ అనే పదం తెచ్చారు. ఇది ఏమిటో దానికి సంబంధించిన కొన్ని వివరాలు మనం తెలుసుకోవలసి ఉంది ఇదిమొదలు ఎట్లా ప్రారంభమైనదో తెలుసుకోవాలి. రాజ్యాంగంలో ఆర్టికల్ 262 (1)లో

"Parliament may by law provide for the adjudication of any dispute or complaint with respect to the use, distribution or control of the waters of, or in, any inter-State river or river valley."

ఒకవేళ అంతరాష్ట్ర నదీజలాల వివాదం ఏర్పడితే ఆ వివాదానికి సంబంధించి ఎడ్జుడికేషన్ ఏర్పాటు చేయవచ్చును అన్నారు ఎవరు ఏర్పాటు చేసేది ? పార్లమెంటు ఏర్పాటు చేయాలి అని రాజ్యాంగంలో పొందుపరచబడి ఉంది. దానిని అనుసరించి 1956 వ సంవత్సరంలో Inter-State Water Disputes Act చేయబడిఉంది. అందులో ఈ విధంగా ఉంది

Section 2 (c) of the inter-State Water Disputes Act, 1956 says:

" 'water dispute' means any dispute or difference between two or more State Governments with respect to—

(i) the use, distribution or control of the waters of, or in, any inter-State river or river valley ; or

(ii) the interpretation of the terms of any agreement relating to the use, distribution or control of such waters or the implementation of such agreement ; or

(iii) the levy of any water rate in contravention of the prohibition contained in section 7."

Section 3 says :

"If it appears to the Government of any State that a water dispute with the Government of another State has arisen or is likely to arise by reason of the fact, that the interests of the State, or of any of the inhabitants thereof, in the waters of an inter-State river or river valley have been, or are likely to be, affected prejudicially by—

(a) any executive action............

(b) ... ........

(c) ............

the State Government may, ............ request the Central Government to refer the water dispute to a Tribunal for adjudication."

ట్రిబ్యునల్ ఏర్పాటు చేయాలని ఉంది. ఒక dispute ఏర్పడితే పార్లమెంటు adjudication కు ప్రభుత్వంద్వారా ఒక ట్రిబ్యునల్ వేయవచ్చునని

ఉంది అసలు dispute అనేది ఉందా అనేది సమస్య మంత్రిగారు dispute లేదని చెప్పారు. ప్రతిపక్షనాయకులు dispute లేదని చెప్పారు వావిలాల గోపాల కృష్ణయ్యగారు dispute లేదని చెప్పారు మేముకూడ చెబుతున్నాము dispute లేదని దానికి కారణాలు చెబుతాను ఒక ఒప్పందం లేనప్పుడే dispute అవుతుంది దానికి సంబంధించిన వివాదం అనేది ఉండాలి నదీ జలాలకు సంబంధించిన వివాదం ఉందా, లేదా అంటే—ఒప్పందం ఉందా లేదా అనేది మొదటి criterion ఒప్పందం ఉంటే వివాదం లేదనే అర్థం ఏ వివాదంరెంటికి సంబంధించి రావచ్చును అందులో క్లియర్‌గా చెప్పారు. "the use, distribution or control of the waters of, or in, any inter-State river or river valley;"

నదీజలాల ఉపయోగం గురించి పంపకం గురించి అజమాయిషీ గురించి వివాదం ఉందా అనేది ప్రశ్న. వివాదం ఉందని వారు చెబుతున్నారు. అసలు, ఒక ఒప్పందం ఉంది, దానికి మేము కట్టుబడము అని వారంటున్నారు. తప్పని సరిగా ఒప్పందం ఉంది, దానికి వారు కట్టుబడి వున్నారు వారి వాదం ఏమిటి? ఆనాడు వివాదం పరిష్కారం చేసుకోడానికి ఏ ఏ రాష్ట్రాలు ముందుకు వచ్చాయి—

A conference was held in the Planning Commission, New Delhi, on the 27th and 28th July 1951, with representatives of Bombay, Madras, Hyderabad, Madhya Pradesh and Mysore Governments to discuss the utilisation of supplies in the Krishna and Godavari River basins so that an assessment could be made of the relative merits of the projects proposed for inclusion in the second part of the Five Year Plan.

ఇక్కడ క్లియర్‌గా ఉంది. Participants ఎవరు?

Madras, Bombay, Hyderabad, Madhya Pradesh and Mysore Governments.

అందులో అన్ని ప్రభుత్వాలు ఉన్నాయి, మేము ratify చేయలేదని మైసూరు ప్రభుత్వంవారు అంటున్నారు, ముందు ఒకమాట చెప్పాలి. ఆ సమావేశానికి ఎవరెవరు attend అయినారో తెలుసుకోవాలి.

*Planning Commission :*

Sri V. T. Krishnamachari, Member - Chairman

Sri G. R. Garg, Chief of Natural Resources Division

Sri K. S. S. Murthy, Asst. Executive Engineer, Natural Resources Division.

Hon'ble Shri N. V Gadgil, Minister for Works Production and Supply attended by invitation

*Bombay*

Hon'ble Dr. Jivraj Mehta, Minister, P.W.D.

Hon'ble Sri Naik Nimbalkar, Development Minister

Sri G. V. Bedekar, I.C.S., Secretary, P.W.D

,, Mirchandani, Chief Engineer, Electricity

,, Champhekar, I.S.E., Chief Engineer, Irrigation

*Madras*

Hon'ble Sri M. Bhaktbavatsalam, Minister, P.W.D.

Sri T. M. S. Mani, I.C.S., Secretary, P.W.D.

,, A. R. Venkatacharya, Chief Eegineer, Irrigation

. .

. .. ..

*Hyderabad*

Hon'ble Sri M. K. Vellodi, Chief Minister

,, Nawab Zain Yar Jung, Minister, P.W.D.

. . .. ... . ....

.. . .

*Madhya Pradesh*

Hon'ble Sri R. Agnibhon, Minister, P.W.D.

*Mysore*

Hon'ble Sri K. C. Reddy, Chief Minister

అక్కడ జరిగిన minutes కూడ ఇక్కడ ఉన్నాయి వారు ఏమేమి మాట్లాడుకున్నారో కూడ ఉంది ఏ ఏ rights ఎవరు press చేశారో చూద్దాం—

"Hon'ble Shri N. V. Gadgil drew attention to the extremely backward condition of certain districts of Bombay State, Poona, Sholapur, Bijapur, etc. He specially stressed the needs of the Karnatic areas. The development of these regions depended on the availability of power and irrigation and should have high priority. Their needs should be provided for."

మా రాష్ట్రంలో వెనుకబడిన ప్రాంతాలు చాల ఉన్నాయి మాకు ఎక్కువ నీరు కావాలి అని ఆనాడు మహారాష్ట్రుడుగా ఉండి కేంద్రప్రభుత్వంలో మంత్రిగా ఉన్న గాడ్గిల్ గారు చాల వత్తిడిచేశారు. మహారాష్ట్రుల హక్కులను భద్రపరచడానికి ఆయనపై నుండి తాను పెత్తనం చేస్తూ మహారాష్ట్రుల తరఫున తానుగా మాట్లాడారు ఇక కె సి రెడ్డిగారు —

"Hon'ble Shri K. C Reddy, Chief Minister of Mysore, stated that so far as the Krishna River basin was concerned, Mysore had certain agreement with Madras and Hyderabad and the new agreement, that might be arrived at, should take note of the existing agreement."

వారు చెప్పినదానిలో, 'మాకు ఇతర ప్రాంతం ఉంది దానికి నీరు కావాలి కాబట్టి మాకు ఇవ్వాలి' అని ఎక్కడా లేదు మహారాష్ట్రుల తరఫున గాడ్గిల్ గారు చెప్పారు తమకు ఎక్కువ నీరు ఇస్తే తప్ప వెనుకబడిన ప్రాంతాలకు ఏమీ చేయడము సాధ్యంకాదని, తమకు కూడ వెనుకబడిన ప్రాంతాలు వుంటే, 1944 లో చేసుకున్న ఎగ్రిమెంటు ఇష్టంలేకపోతే, మాకుకూడా వెనుకబడిన ప్రాంతాలున్నాయి, ఎక్కువనీరు కావాలి అని కె సి రెడ్డిగారు గట్టిగా చెప్పి ఉండేవారు. అలా కాకుండా ఇందులో ద్యోతకం అవుతున్న దేమిటంటే — తమకు అప్పటికే ఇచ్చిన నీరు ఎక్కువ అని ఆంధ్రులు ఎక్కడ పట్టుపడతారేమో అనే భయం ద్యోతకం అవుతోంది. కనీసం ఉన్న ఎగ్రిమెంటైనా నిలిస్తే చాలునని కె సి. రెడ్డిగారు అనుకున్నట్లు కన్పిస్తున్నది ఇతర అవసరాలకై మైసూరుకు ఎక్కువ నీరు ఇవ్వాలని ఎక్కడా అందులో లేదు, కాబట్టి వారు పూర్తిగా ఒప్పుకున్నట్లుగానే అనుకోవలసిఉంది మేము ratify చేయలేదని వారు చెబుతున్నారు Ratifictaion అంటే ఏమిటి అనేది చూసుకోవాలి. ఈ విషయంలో ఆ రాష్ట్రాలు చెబుతున్నదానికి మనం agree కాకూడదని చెబుతున్నాను. international law, municipal law అని law రెండు విధాలు municipal law అనేది internal relations కు సంబంధించినది International law అనేది external relations కు సంబంధించినది.

"In municipal law, and thus in federal law also, the sanctions of international law such as self-help, retortion, reprisal, intervention, the breaking of diplomatic relations, economic war, tariff war, cold war, even actual war, which are an intrinsic part of sovereignty, do not exist. The primary purpose of muncipal law, on the other hand, whether in a unitary or in a federal State, is to ensure the peace and order of the State as a whole."

International Law కు సంబంధించి ప్రత్యేకమైన విధానం ఉంది ఆంతరంగిక సంబంధాలను గురించి ప్రత్యేకమైన Law ఉంది, Ratification అనేది ప్రత్యేకమైన technical word International treaties కు సంబంధించి ratification ఉంటుందికాని ఆయా రాష్ట్రాలకు సంబంధించిన ప్రతినిధులు ఒకేచోట కూర్చుని మాట్లాడుకున్నారు, అనుమతించుకున్నారు తరువాత ratification అనేది వేరేలేదు. ఈ పదానికి simple meaning ఒకటి ఉంది confirmation అని, Confirmation అనేది లేదనడానికిలేదు మంత్రిగారు దానికి చక్కగా జవాబు చెప్పివున్నారు ఎప్పుడైతే 1951 లో జరిగిన ఎగ్రిమెంటు గురించి 1960 వరకు ఎప్పుడూ కాదని అనలేదో అది affirmation అవుతుందేకాని contradiction కానేకాదు

కాబట్టి వారు దీనికి తప్పసరిగా బద్ధులై ఉన్నారు. అగ్రిమెంటు అనేది యేమిటో దానికి సంబంధించి భారత ప్రభుత్వానికి River waters మీద Adviser గా పనిచేసినవారు "Rivers in Internatinal Law" గురించి చెప్పిన మాటలు నేను చెబుతున్నాను

"The substantive content of the compromise can take any form. It usually represents a reasonable middle position between two opposing stand points whereby each party gives up a part of its claims not out of legal considerations but from considerations of expediency."

ఇక్కడ ఒక అగ్రిమెంటు అనేది ఎప్పుడైతే చేసుకున్నారో అది legal rights కు సంబంధించి 'మా హక్కు. మా హక్కు' అనేది కాకుండా కొన్ని హక్కులు expediency కోసం వదులుకుంటారు. ఆవిధముగా ఎవరైనా హక్కులు వదులుకున్నారా అంటే ఆంధ్రదేశం వదులుకుంది ఆనాడు అని మన మంత్రిగారు యిచ్చిన దీనిలో clear గా ఉంది.

"After some discussion, the Conference agreed to a modification of the proportion of Krishna waters, Bombay's share being increased by 4 per cent, 2 per cent being surrendered by Hyderabad and 2 per cent by Madras."

కనుక ఆనాడు హైదరాబాదు, మదరాసు ప్రభుత్వాల అంగీకారంవల్ల ఆంధ్రప్రదేశ్ యొక్క హక్కులను మనం పోగొట్టుకున్నాం. ఎందువల్ల పోగొట్టుకున్నాం?

"Sri Gadgil attended the meeting even on the second day of the Conference and stated that the proportions for the Krishna waters worked out on the previous day were not equitable as they would prejudice the development of the economically backward areas. He mentioned that these areas were entitled to a larger share. After some discussion, the Conference agreed to a modification of the proportion of Krishna waters, Bombay's share being increased by 4 per cent, 2 per cent being surrendered by Hyderabad and 2 per cent by Madras."

కాబట్టి యీనాడు ఎవరైనాసరే మా "rights" పోయాయని పోరాడవలసి వస్తే ఆంధ్రులు పోరాడవలసి ఉందేకాని మహారాష్ట్రులు, మైసూరు వారు పోరాడవలసిన అవసరం లేదు పోనీ ఒక అగ్రిమెంటు అనేదానికి భారత ప్రభుత్వం Adviser చెప్పినదాని ననుసరించి, ఆ దినం expediency అనుసరించే కాకుండా మన భారతదేశ ఐక్యత కావాలని ఆంధ్రులు కోరినందువల్ల ప్రజలతో నిమిత్తం ఉండినా లేకపోయినా అక్కడున్న యితర రాష్ట్రులు మిత్ర రాష్ట్రులు కాబట్టి వారితో యుద్ధం cold war ప్రచ్ఛన్న యుద్ధంలాంటి అవసరాలు లేవు కాబట్టి మనం మన హక్కులను తగ్గించుకుని ఆనాడు దత్తం చేసినాము, ఆ కోర్కెలను మరల assert చేసినామా ? లేదు ఎందువల్లనంటే ఒక అగ్రిమెంటుకి వచ్చిన తరువాత యేమైనాసరే ఆ అగ్రిమెంటుకోసం నిలబడదామని రుజువు చేసుకోడానికి మన ప్రభుత్వం ఒప్పుకుని 4% కూడా యీనాడు claim చేయడంలేదు కాని ఆ అగ్రిమెంటుకి వారుకూడ తప్పనిసరిగా bow down కావాలి. అగ్రిమెంటు అయినప్పుడు legal rights ఉన్నవని కోరడానికి వీలులేదు. ఈ నది నీళ్ళ use గురించి పంపకాన్ని గురించి అజమాయిషీకి సంబంధించి వివాదంలేదని clear గా తేలిపోయింది. అంతేకాదు. ఇంకొక వివాదం లేవదీయడానికి వీలుంది.

**"the interpretation of the terms of any agreement relating to the use, distribution or control of such waters or the implementation of such agreement."**

అగ్రిమెంటుకు భాష్యం చెప్పే విషయంలో రాష్ట్రాలమధ్య వివాదంవస్తే అప్పుడు తప్పనిసరిగా వారు ఆర్బిట్రేషను,కోరవచ్చునని ఉన్నది. మనం ఏమి అగ్రిమెంటు చేసుకున్నాం ? ఆ అగ్రిమెంటుకు భాష్యం చెప్పడంలో తప్పు చేసినామా ? అలాగని వారు చెప్పగలరా ? సరిగా భాష్యం చెప్పమంటే ఆర్బిట్రేషను అడగడానికి అభ్యంతరంలేదు. ఇంకా ఇంజనీర్ల పరిశోధనల ఫలితంగా

అదనపు కేటాయింపు సర్దుబాటు చేయవలసి ఉంటుంది దానికి మనం కాదన్నామా ? మన మంత్రిగారు వెళ్ళినారని ఉన్నది మైనరు అడ్జస్టుమెంట్సు చేసుకొనడానికి ఆంధ్రప్రభుత్వము, ఆంధ్రప్రజలు అనుకూలంగా ఉన్నారు. Interpretation కు సంబంధించినంతవరకు ఎప్పుడైనాసరే ఆంధ్రప్రభుత్వముగాని ఆంధ్ర ప్రజలుగాని అగ్రిమెంటుకు వ్యతిరేకంగా మాటలాడినారా ?

*శ్రీ ఎ సత్యనారాయణరాజు స్వతంత్రపార్టీ నాయకులు శ్రీ నాయుడు గారు తమ ఉపన్యాసములు మైనరు అడ్జస్టుమెంట్సు గురించి చెప్పారు రాష్ట్రాల పునర్విభజనకు సంబంధించి ఎవరికి ఏ ఏర్పాట్లు చేయవలసి వచ్చిందో ఆ మైనరు అడ్జస్టుమెంట్సు గురించి అజెండాలో ఉంది ముందు ఇంజనీర్లు అధికార్ల కాన్ఫరెన్సు జరిగింది. తరువాత మంత్రుల లెవెల్ లో కాన్ఫరెన్సు జరిగింది. దానికి ముందు దీనిపైన అడ్జస్టుమెంట్సు చేయడానికి కావలసిన ఏర్పాట్లు చేసుకుని, అంకెలు తయారు చేసుకుని దాంట్లో భేదాభిప్రాయములు అక్కరలేకుండా ఏర్పాట్లు చేసుకుని అక్కడికి వెళ్ళాను అని తమయొక్క ఇన్ఫర్మేషను కోసము చెబుతున్నాను.

*శ్రీ పి రాజగోపాలనాయుడు · Thanks మంత్రిగారు చెప్పారు మైనరు అడ్జస్టుమెంట్సు చేసుకోడానికి యేమీ అభ్యంతరంలేదు ఆ విషయంలో interpretation wrong అని చెప్పడానికి యేమీలేదు. "కృష్ణా, గోదావరి జలాల కేటాయింపు సంవత్సర ప్రాతిపదికపై జరిగింది. ఇప్పటి ప్రాజెక్టులకు జరిగే రోజువారీ నీటి వినియోగము క్రొత్తప్రాజెక్టులకై అంగీకరింపబడిన నీటి వినియోగములకు భంగం కలుగకుండా క్రొత్తగా కలిగే అవసరాలను సర్దుకోవాలి "

దీనికి మనం యేమీ వ్యతిరేకంకాదు "ఏదైనా ఒకరాష్ట్రం తనకు జరిగిన కేటాయింపునుండి దిగువభాగములో తాను వినియోగించుకొనుటకై వదలిన నీరు మరొక రాష్ట్రపు రిజర్వాయరులోనుండి ప్రవహించే సందర్భములో రెండవ రాష్ట్రము దానిని విద్యుచ్ఛక్తి ప్రయోజనాలకు వినియోగించుకోవచ్చు. ఈ ఉభయరాష్ట్రాలు అంగీకరించిన కాలపరిమితికంటె ఎక్కువగా ఆ నీరు అక్కడ నిలువవుండకూడదనే షరతుకు లోబడి పై ఏర్పాటు అమలుపరచు కోవాలి నిర్హేతుకంగా అట్టి ఒడంబడిక ఉల్లంఘింప బడకూడదు".

దీనికి మనం వ్యతిరేకం కాదు. "పూర్తిగా తనిఖీజరిగి వివరమైన అంచనాలు తయారై పరిశీలన జరిగేవరకూ ఏ రాష్ట్రంగాని పెద్ద ప్రాజెక్టులను నిర్మించకూడదు".

దీనికికూడ మనప్రభుత్వం వ్యతిరేకంకాదు. కాబట్టి అగ్రిమెంటును అమలుజరపాలని, దానికోసం నిలబడి ఉండాలని మన సుందరయ్యగారు చెప్పి

నారు, మంత్రిగారు చెప్పినారు, వావిలాల గోపాలకృష్ణయ్యగారు చెప్పినారు, చాల పత్రికలలోకూడ వచ్చినాయి ఆనాడు జరిగిన అగ్రిమెంటులో మనకు రావలసిన నీరు లేదని నేనుకూడ అంగీకరించను చిత్తూరు ప్రాంతానికి నీరు తీసుకురావాలి చిత్తూరు ప్రాంతమును సస్యశ్యామలం చేయడానికి పుత్తూరు, కాళహస్తిలకు పడమటి తాలూకాలకు సకాలంలో సరఫరా చేయాలి. పాలారు బేసిన్‌రూల్సువల్ల చిత్తూరు తాలూకాలో ఏదైనా కాలువ త్రవ్వడానికి వీలులేకుండా పోగొట్టుకున్నాం. 1951 ఒడంబడిక ప్రకారం నీరు అంతా పోగొట్టుకున్నాం ఒక దురదృష్టం ఏమంటే రాయలసీమలో చిత్తూరును చేర్చనే లేదు చిత్తూరు రాయలసీమ ప్రాంతం, చిత్తూరు జిల్లాను కూడా కరువు ప్రాంతంలో చేర్చాలి. చిత్తూరు సస్యశ్యామలం చేయాలంటే 1951 లోనే వీరందరు ఎంతదూరం హక్కులు పోగొట్టుకున్నారో అంతదూరం ఆ నీటిని రానివ్వాలి. రాష్ట్రాల పునర్విభజన జరిగి క్రొత్తరాష్ట్రాలు ఏర్పడినవి కనుక ముందు జరిగిన ఒప్పందాన్ని కాదనవచ్చునా అని నా పాయింటు మంత్రిగారు యిప్పుడే చెప్పినారు. ఒక ఎగ్జాంపుల్ చెబుతాను అన్నదమ్ములు ముగ్గురున్నారు వారు భాగాలు పంచుకున్నారు భాగాలు పంచుకున్నప్పుడు భూమిలోనే కాకుండా బావిలో భాగం పంచుకున్నారు. ఒకనికి ½ భాగం మిగతావానికి ¼ భాగం వచ్చింది "A" అనే అయన "B" దగ్గరనుంచి కొంత భూమిని తీసుకున్నాడు "C" అనే ఆయన "A" దగ్గరనుంచి కొంత భూమిని తీసుకున్నారు. ప్రాపర్టీస్ reorganise అయినాయి అయినప్పుడు నీటిలో భాగాలు reorganise కావాలా వనిలేదా? అర్ధలు పావులాలు తలక్రిందులు చేయాలా? మహారాష్ట్ర, మైసూరురాష్ట్ర ప్రభుత్వాలు చెప్పవలసి ఉంది Simple mathematics ఎవరైనా చెప్పగలరు. అర్థరూపాయిలోను పావలా పోతే మిగిలేది పావులా అని అంగీకరించక అర్ధరూపాయి రావాలంటే అది ఏమి mathematics, ఏమి తర్కమో ఆలోచించాలి.

Re-allocation of waters as per the rights incurred already through an agreement. అది వారికి కావలసి వుందా? Reorganisation వచ్చింది కాబట్టి పాత రైట్సు పోయినవి క్రొత్త రైట్సు కావాలని వారు కోరుతున్నారా అనేది ఆ రెండు ప్రభుత్వాలు చెప్పవలసి వుంది. Reorganisation వల్ల క్రొత్త రైట్సు create కావు. పాతరైట్సులోనే allocation వస్తుంవి కాని క్రొత్తరైట్సు create కావు. క్రొత్తరైట్సు create చేయవలెననే వాదనను ఎవరైన వ్యతిరేకిస్తారు. మన భారతదేశము వ్యవసాయిక దేశము. మహారాష్ట్రలో గాని, మైసూరులో గాని ఆ రైతుల దగ్గరకు వెళ్ళి

'ఏమయ్యా, మీవాళ్ళు చెప్పేది సక్రమముగా వుందా ? న్యాయముగా ఉందా' అని అడిగితే వారు న్యాయముగా లేదనే చెపుతారు. ఈ సామాన్య సూత్రాన్ని ఈ రెండు ప్రభుత్వాలు ఎందుకు మర్చిపోయారో అర్థము కాకుండా వుంది. ఒప్పందమును కాదనడానికి అది నిర్బంధ పరిస్థితులలో చేయబడిందా ? ఇంగ్లీషు వారితో ఏమైనా ఒడంబడిక చేసుకొన్నారా ? లేక మన ప్రభుత్వాలు చేసు కొన్నవా ? ఇంగ్లీషువారిని అటు పెడదాము. కేంద్రప్రభుత్వము allocate చేసి 'అయ్యా, మీకు ఇంత వాటా, మీకు ఇంత వాటా' అని ఇచ్చిన తరువాత అక్కడున్న ప్రభుత్వముతో మాకు ఏమి సంబంధము ? మా రాష్ట్రములోని ప్రజలతో నిమిత్తము లేకుండా ఇది జరిగింది' అనడము ఏమి న్యాయము ఆ రాష్ట్రములో వున్న ప్రజలు తాముగా వచ్చి చేసుకొన్న ఒడంబడిక ఇది. దీన్ని ఎవ్వరూ కాదనలేరు. ఇది ఫెడరల్ స్టేటు. Autonomy వున్న state లో ఒక స్టేటుకు ఇంకో స్టేటుమీద ఏమీ అధికారం లేదు. ఆనాడు నిర్బంధము ఏదైనా వున్నట్లయితే కేంద్ర ప్రభుత్వమునుంచి వచ్చిన గాడ్గిల్ గారి నిర్బంధమే వుంది దాన్ని అనుసరించి మనము 4% పోగొట్టుకొన్నాము. ఏమైన నష్టము జరిగిందా అని అనుకొంటే అది మనకే జరిగింది వారికేమీ నష్టము జరగలేదు. వివరాల విషయము చూసుకొందాము. దాన్ని గురించి సుందరయ్యగారు, వావిలాల గోపాలకృష్ణయ్యగారు చెప్పివున్నారు వివరాల సంగతిచూస్తే చాల హెచ్చుగా చెప్పవలసి వస్తుంది. కేంద్రప్రభుత్వము చెప్పినా, ప్లానింగు కమిషన్ చెప్పినా ఈ నీటిని అంతా వృథా చేయవలసిన అవసరము వుందా ? లేకపోతే ప్రతిబొట్టు ఉపయోగించుకోవలసి వుందా ? ఎవరు ఏ విధముగా వాడుకొంటున్నారో సుందరయ్యగారు చెప్పారు. అలాంటి వాడకాన్ని ఈ దేశములో అనుమతించ వలసినదేనా ? అలాంటి వాడకాన్ని నిషేధించాలనే మన ప్రభుత్వము పట్టు బట్టాలి. ప్లాను అని చెపుతున్నారు. మాకు మొట్టమొదటినుంచి భయమే కేంద్ర ప్రభుత్వములో ఎవరికయితే పలుకుబడి ఉందో వారు తమ కిష్టమొచ్చినట్లు లెక్కలు వేయించుకొని తమకు సంబంధించినది వ్రాసుకొనేది ప్లానా ? ఈ ప్లానుకు సంబంధించి మన ఆంధ్రరాష్ట్రానికి ఎలా నష్టము వచ్చిందో అందరికి తెలిసినదే. విద్యుచ్ఛక్తిని తయారు చేయడానికి ఈ నీటికంటె వేరు వస్తువు లున్నపుడు—థర్మల్ స్టేషన్సు ఉన్నపుడు, diesel engines ఉన్నపుడు— ఈ నీటిని ఉపయోగించి విద్యుచ్ఛక్తిని తీసుకొని రావాలని చెప్పి ప్లానులో ఎందుకు పొందుపరచాలి. ఇప్పుడు మనకు నీరు చాల ఉపయోగము. నీరు వచ్చిన తరువాత విద్యుచ్ఛక్తి అవసరమయితే కావచ్చు. మొట్ట మొదట ఈ విద్యుచ్ఛక్తి కోసము నీటిని పోగొట్టుకొంటారా ? దేనికోసము ఈ విద్యు చ్ఛక్తి, ఈ నాడు మా చిత్తూరు జిల్లాలో భూమిలోవున్న నీటిని పైకి తోడ

డానికి ఈ విద్యుచ్ఛక్తి కావలసివస్తోంది పరిశ్రమలకు విద్యుచ్ఛక్తి కావలసి వస్తోంది చిత్తూరు జిల్లాలోను, కర్నూలు జిల్లాలోను, కడప జిల్లాలోను, తెలంగాణాలోని మెదక్‌గాని ఇతర జిల్లాలలోగాని నీరు లేకుండా ప్రజలు అలమటిస్తూవుండే ఈ జిల్లాలకు నీరు తీసుకొని రావలసిన అవసరము వుందా లేదా ? ఎక్కువగా high level pumping పెట్టి అన్ని ప్రాంతాలను సస్య శ్యామలం చేయవలసిన అవసరము వున్నదా లేదా ? కాబట్టి నీటిని వాడుకో డానికి ప్రయత్నం చేయాలి కొయినా ప్రాజక్టుల సంగతి నా కర్థము కాదు. అలాంటి ప్రాజక్టు కోసము ఎందుకు సముద్రములోకి వదిలేదానికి నీరు వదిలి పెట్టడము? ఈ విషయమై మొట్టమొదట fight చేయాలి ఈనాడు N D C లో మన Chief Minister గారు వున్నారు అక్కడ తగాదా పెట్టాలి. మన resources ను అనవసరముగా వాడుకొనేటట్లు ప్లానులు తయారు చేస్తూంటే మన ముఖ్యమంత్రిగారు ఎందుకు అంగీకరించాలి. గంగానదిని కావేరి నదితో కలిపి దేశాన్ని అంతా నీటిమయము చేయాలనుకొంటూవుంటే ఈ నీటిని తీసు కొనిపోయి అరేబియా సముద్రములోను, బంగాళా ఖాతములోను పోసేదానికి ఎవరయినా అంగీకరిస్తారా ? మాపార్టీ తరఫున ఒక ఉద్దేశముతో ఒక విశ్వాస ముతో మీకు బలాన్ని ఇస్తున్నాము. మొట్టమొదటినుంచి మేము ఈ సమస్యను బలపరుస్తున్నాము, అందువల్లనే మేమే మొట్టమొదట తీర్మానము పంపించాము. మంత్రిగారు దీనిలో ఉత్సాహవంతులై initiative తీసుకొన్నందువల్ల సంతోష పడి, వారు గట్టిగా నిలబడుతారనే నమ్మకముతోను బలపరుస్తున్నాము. మన హక్కులు నెహూర్రిగారి చేతుల్లోను, పార్లమెంటు చేతుల్లోను లేవు. అవి Constitution ద్వారా పార్లమెంటు కేంద్రప్రభుత్వానికి దత్తం చేసినది. కేంద్రప్రభుత్వము ఈనాడు River Waters Dispute Act ప్రకారము ఒక machinery ని create చేస్తున్నది కాబట్టి మన హక్కులను రక్షించుకొనే దానికి మనము ఎవరిమీద ఆధారపడవలసిన అవసరంలేదు. ఎవరి ప్రచారానికి లొంగవలసిక అవసరంలేదు. కాంగ్రెసు ప్రెసిడెంటు అంతటివారు స్టేటుమెంటు ఇచ్చారు అంటే ఇతరులు ఎలాంటి pressure మంత్రిగారిమీద తీసుకొనివస్తారో అని భయమువుంది. కాంగ్రెసుపార్టీ మెజారిటీగావున్న ప్రభుత్వము కేంద్ర ప్రభుత్వము. మన మంత్రిగారు ఎంతగట్టిగా వుండినప్పటికి వత్తిడి తెస్తారేమో ననే భయము వుంది. మంత్రిమండలి వారుకూడ మన P. W. D మంత్రిగా రొక్కరే దీనిని నడిపేటట్లుగా చేసి, సక్రమముగా స్టేటుమెంట్లు ఇచ్చేటట్లుగా చేసి తోడ్పడాలని కోరుతున్నాను.

రేపు ఏ వత్తిడి వచ్చినా లొంగకుండా ఆంధ్రుల హక్కులను కాపాడా లని కోరుతున్నాను. హక్కువరకే మనం గట్టిగా పట్టుపట్టాలని సుందరయ్య

గారు చెప్పారు Fundamental rights కోసం మనం పోరాడాము వాక్ స్వాతంత్ర్యంకోసం పోరాడాము ఆంధ్రరాష్ట్రంకోసం పోరాడాము. చివరకు ఆంధ్రప్రదేశ్ కూడ తెచ్చుకొన్నాము మన హక్కుకోసం పోట్లాడటంలో పై నాయకత్వాన్ని కూడ ఎదిరించగల శక్తిసామర్థ్యాలు కలవారు మనవారని ఇదివరకే ఋజువు చేయబడింది సుందరయ్యగారు చెప్పినట్లు వారికి నీరు కావాల్సివుంటే ఆంధ్ర ఇవ్వగలదు. అన్నపూర్ణవంటిది మన ఆంధ్రదేశం మన దేశంలో పండుతున్న ధాన్యాన్ని ఇతర రాష్ట్రాలను సప్లైయి చేస్తున్నది అలాగే వారికి నీరు అవసరమైతే తప్పనిసరిగా ఇవ్వటానికి ఎవ్వరూ ఆక్షేపణ చెప్పరు దానిని మేమంతా బలపరుస్తాము ముందుగా అక్కడికి వెళ్ళేముందు కాన్ఫరెన్సులో మాట్లాడటానికా ? right గురించి మాట్లాడటానికా అనేది ముందు తెలుసుకోవాలి. ఎవరైనా మనలను సంప్రదింపులకు పిలిచినప్పుడు rights గురించి అయితే మేము ఆ సంప్రదింపులను వెళ్ళటానికి ఒప్పుకోమని ఈప్రభుత్వం ఈ సభవారికి హామీఇవ్వాలి "Rights గురించి గాక అందరం కలసి మాట్లాడుకొందాం మాకు కాస్త నీరు కావాలి. ఏదో adjust చేసు కొందాము " అని చెబితేనే ఈప్రభుత్వం attend కావాలని మనవిచేస్తు ఇంత టితో సెలవు తీసికొంటున్నాను.

*శ్రీమతి వై. సీతాకుమారి (బన్సావడ) : అధ్యక్షా ! కృష్ణా గోదావరి నీటి పంపిణీ విషయములో సభ్యులు ఎక్కువగా మాట్లాడవలసిన అవసరం లేకుం డానే P. W. D. మంత్రిగారు సమగ్రమైన నివేదికను అందచేశారు. సభ్యులు కూడ చాల వివరంగా విషయాలను తెల్పారు. ఈ నీటిపంపకం విషయంలో ఆంధ్రదేశానికి చాల నష్టంకలిగింది. మనం ఉమ్మడి మదరాసు రాష్ట్రంలో వున్నప్పుడు అనేక కారణాలవల్ల మన డెవలప్ మెంట్ పనులు వెనుకబడ్డాయి ఇప్పుడు మనకు unity వచ్చింది. మనం మనరాష్ట్రాన్ని సాధించుకున్నాము. మూడుకోట్ల ప్రజలం మనం. ధైర్యంతో నిలబడి ఇతరులు ఆడించినట్లు ఆడే పరిస్థితిలో ఈనాడు లేము మనం ఇంతవరకు ఇచ్చిన నీరే అన్యాయంగా ఇచ్చాము. వారు సముద్రంలోపోసి విద్యుచ్ఛక్తిని సంపాదించడానికి ప్రయ త్నిస్తున్నారు. అందుకు అమూల్యమైన నీటిని దుర్వినియోగం చేయటానికి మనం అంగీకరించకూడదు. యావత్ భారతదేశంలో మన రాష్ట్రస్థితిని చూస్తుంటే మనకు Central Government కల్పించవలసిన సౌకర్యాలు కల్పించటంలేదు. పరిశ్రమలు ఇవ్వలేదు ప్రకృతి, దేవుడు మనపై దయతలచి సస్యశ్యామలమైన నదులను ఇవ్వటంవల్ల మనకువున్న భూములను పండించుకో గల్గుతున్నాము. మనకువున్న ఆ నీటినికూడ లేకుండ చేయాలని, దానిని తీసు

ోవాలని వారు ప్రయత్నించటం మన దురదృష్టమనే అనుకోవాలి అయినా మించిపోయింది ఏమీ లేదు మనం బలంతో ధైర్యంతో నిలబడి మన ప్రభుత్వానికి బలాన్ని ఇస్తాము వారు చివరివరకు పోరాడవలసి వుంటుంది

(*The Deputy Speaker in the Chair*)

శ్రీ గోపాలకృష్ణయ్యగారు చెప్పినట్లు ఏదో పేచితెచ్చి పోట్లాట జరిగిన తరువాత మీకుసగం, వారికిసగం అని అనిపించుకొనే అవకాశం వారికిరావచ్చు అప్పుడు మనకుగల హక్కును వారు లాక్కునే ప్రమాదం వుండవచ్చు అందువల్ల మనం ఐక్యంగా నిలబడి మనవాక్కులకు ఏమాత్రం భంగం కలుగకుండా చూసుకోవాలి మనకు ఇవ్వని పరిశ్రమల గురించి మనంకూడ పేచీ ప్రారంభిస్తేకాని మనకు ఇప్పుడువున్న హక్కు నిలబడదేమోనని అనుకొంటున్నాను. ఎన్ని పరిస్థితులు ఏర్పడినా 1951 ఒడంబడిక కొంచెమైనా ముందుకు పోవటానికి మనమెవ్వరమూ అంగీకరించమని మనంమందరం చెప్పాలి మనం ధైర్యంతో నిలబడి ఎదిరించి అయినా సరే మన కోర్కెలను కేంద్ర ప్రభుత్వం మన్నించేటట్లుగా చేసుకోవాలని మనవిచేస్తూ ఇంతటితో సెలవు తీసికొంటున్నాను

*شری مادھو راؤ (جوکل) — محترمہ صدر صاحبہ — ہمارے پی۔ ڈبلیو منسٹر شری الوری ستیہ ناراین صاحب نے جو رزولیوشن ہمارے سامنے دریائے کرشنا اور گوداوری کے پانی کی تقسیم سے متعلق پیش فرمایا ہے اوسکی میں پوری پوری اور کماحقہ تائید کرتا ہوں۔ میں اس موقع پر اپنا ضروری فرض سمجھتا ہوں کہ اپنے خیالات کا اظہار کروں۔ ہمارے آندھرا پردیش کی حکومت اور عوام خاموشی کے ساتھ مہاتما گاندھی کے بتائے ہوئے اصولوں پر ترقی کے راستے پر گامزن ہیں اور ملک خوشحالی کی طرف اپنی محنت کے ساتھ چل رہا ہے۔ ایسے موقع پر مجھے یہہ سن کر بہت دکھہ ہوتا ہے کہ ہمارے ساتھی اور بھائی اسکی ترقی کے وقت پر رکاوٹ پیدا کر رہے ہیں۔ کیوں ایسا کیا جارہا ہے میں یہہ سمجھنے سے قاصر ہوں۔ اس طرح غلط قسم کی ترجمانی اور چھیڑ چھاڑ کیوں پیدا کیجا رہی ہے۔ آنریبل منسٹر صاحب نے ہمارے سامنے پانی کی تقسیم سے متعلق ایک کتابچہ پیش فرمایا ہے اسکو میں نے سنجیدگی سے پڑھا اور کل جو تقریر انہوں نے فرمائی اسکو بھی غور سے سنا۔ اس کے بعد اپوزیشن کے قائد پی۔ سندریا صاحب نے جو قانونی اور واقعاتی دلائل پیش فرمائے ہیں انکو سنا۔ ان تمام واقعات کو جاننے کے بعد یہہ ادعاء درست پایا جاتا ہے۔ گویا یہہ ہمارا جواب دعوی ہے۔ یہہ جواب دعوی بالکل درست ہے جو معہ خرچہ ڈگری ہونا چاہئے۔ مجھے اسکا افسوس ہے کہ یہہ امر منفصلہ کیوں تازہ کیا جارہا ہے۔ کئی نظائر ہائی کورٹ اور سپریم کورٹ کے اس بارے میں ہونگے کہ امر منفصلہ تازہ نہیں کیا جا سکتا۔ اس کے متعلق

سوچنا ضروری ہے۔ میں کوئی قانون داں آدمی نہیں ہوں اور نہ ٹکنیکل آدمی ہوں۔ لیکن جو سمجھہ میں آرہا ہے وہ پیش کر رہا ہوں۔ معلوم ایسا ہوتا ہے کہ اس میں مہاراشٹرا اور میسور کے علاوہ کوئی اور قوت بھی کام کر رہی ہے جو آندھرا کو پریشان کر رہی ہے۔ اس طرح پریشان کرنے کی وجہہ میں یہہ سمجھتا ہوں کہ بھاشا واری پرانتوں کی تقسیم عمل میں آئی۔ یہی وجہہ ہے کہ آندھرا پردیش کو پریشان کیا جا رہا ہے۔ اس لئیے کہ آندھرا پردیش ہی وہ ریاست ہے جس نے زبان واری پرانتوں کے بنانے کی کوشش کی۔ اور یہاں کے لوگوں نے تیاگ اور تپسیا کرکے اور مہاتما گاندھی کے اصولوں پر چل کر اپنے مقصد کی تکمیل کی۔ لیکن اب بھی ایسے عناصر موجود ہیں جو اس نظام کو درہم برہم کرنا چاہتے ہیں۔ میں یہہ واضح کر دینا چاہتا ہوں کہ اس قسم سے غلط خیالات پیدا کرکے ہمارے پیچھے ایك شڈھیتر رچایا جا رہا ہے۔ لیکن ہمیں اس موقع پر پریشان ہونے کی ضرورت نہیں ہے۔ نومبر سنہ ۱۹۵٦ء میں ہمارے دیش میں بھاشا وار پرانت کی تقسیم عمل میں آئی۔ اوس وقت بمبئی اور گجرات مہاراشٹر کے علاقے میں تھے۔ مہاراشٹر کے لوگوں نے اوس وقت بمبئی کو علحدہ رکھنے کی مخالفت کی اور آندھرا پردیش کے عوام نے بھی اون کا ساتھہ دیا نتیجہ یہہ ہوا کہ اون کو بمبئی کے ساتھہ مہاراشٹر مل گیا۔ اسی لئیے میں مہاراشٹر اور میسور ریں بھائیوں سے اپیل کرتا ہوں کہ وہ جلد بازی سے کام نہ لیں اور اپنے خیالات کو پراگندہ نہ کریں۔ آگ لگانے والے آگ تو لگا دیتے ہیں لیکن بجھانے کے لئے نہیں آتے۔ بھائی بھائی کا ساتھہ دیتا اور پڑوسی پڑوسی کا ساتھہ دیتا ہے۔ اسلئیے رائی کا پہاڑ نہ بنایا جائے اور اوس پہاڑ کو کھود کر چوہا نہ نکالا جائے۔ میں مہاراشٹر یں بھائیوں سے یہہ اپیل کرتا ہوں کہ وہ غلط قسم کے جو دعوے کر رہے ہیں اونہیں واپس لے لیں۔ مین حکومت ہندوستان سے بھی اپیل کرونگا کہ وہ چشم پوشی سے کام نہ لے اور ایك تماشائین کی حیثیت اختیار نہ کرے۔ مین خاص طور پر پنڈت جواہر لال نہرو سے اپیل کرونگا کہ وہ اس مسئلہ پر کافی غور و خوض کریں۔ اور ان پرانتوں سے صاف طور پر کہدیں کہ جو فیصلہ ہوا ہے اوس پر عمل کیا جائیگا۔ میں یہہ بھی واضح کر دینا چاہتا ہوں کہ بعض لیڈران اب بھی ایسے موجود ہیں جو جنوبی ہندوستان میں جھگڑے پیدا کرکے اپنی حکومت چلانا چاہتے ہیں۔ لیکن اب وہ زمانہ گذر گیا ہے اونکی حکومت اب قائم نہیں رہیگی۔ جو لوگ دوسروں کے لئیے باؤلی کھودتے ہیں وہ خود باؤلی میں گرتے ہیں۔ میں آخر میں ایشور سے پرارتھنا کرتا ہوں کہ وہ ہمین سدبدھی اور قوت روحانی عطا کرے تاکہ جو ارادے ہم رکھتے ہین اوس میں ہمیں کامیابی ہو —

*శ్రీమతి సి. అమ్మన్నరాజా (అత్తిలి) : అధ్యక్షా! ప్రభుత్వంవారు ఈ తీర్మానాన్ని తీసుకొనివచ్చినందుకు చాలసంతోషము. ఇది తీసుకు వచ్చారని తెలియక ముందు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారు ఒక **adjournment motion**

ఇచ్చారు. దాని తరువాత స్వతంత్ర పార్టీనుంచి నేనుకూడా ఒక తీర్మానాన్ని ప్రతిపాదించాలని అనుకొన్నాను, కాని గవర్నమెంటు ఈ తీర్మానాన్ని ప్రవేశ పెట్టడం ఇంకా సముచితంగా ఉన్నది ఎందుకంటే ప్రభుత్వం తరఫున ఒక తీర్మానం పెట్టి మన అసెంబ్లీ అంతాకూడ మన ప్రజలంతాకూడ దానిని ఆమోదిస్తున్నారనే సంగతి గట్టిగా తెలియజేసినట్లయితే, దానికి ఇంకా ఎక్కువ విలువ ఉంటుందని నా అభిప్రాయము నిన్న దీనిని ప్రతిపాదించినప్పుడు, మంత్రిగారు ఇంగ్లీషులో ఈ తీర్మానాన్ని చదివారు, తరువాత తెలుగు **translation** వచ్చింది దానిని ఎవరైనా చదివారో లేదో నేను గమనించ లేదు అయినప్పటికిని దానిని ఒక్కసారి చదివినట్లయితే ఉపయోగంగా ఉంటుందని నేను చదువుతున్నాను.

"కృష్ణా, గోదావరి నదీజలాల పునః పంపిణీని గురించి పొరుగు రాష్ట్రాల వారు చేయు ప్రయత్నములను యీ సభవారు అత్యంత ఆందోళనతో గమ నించుచున్నారు అన్ని ప్రభుత్వములు ప్లానింగు కమిషను కలసి అన్ని విషయ ములు అందలి ప్రయోజనములు జాగ్రత్తగా పరిశీలించిన పిమ్మటనే తొలుత పంపిణీ జరిగినది రాష్ట్రముల పునః వ్యవస్థీకరణమునకు సంబంధించినంత వరకు గాక యేమైనా తీవ్రమైన మార్పులు చేసినట్లయిన ఆంధ్ర ప్రజల న్యాయ సమ్మతమైన సమంజసమైన హక్కులకు గొప్ప ప్రమాదకారి కాగలదు.

రాష్ట్ర పునః వ్యవస్థీకరణ ఫలితముగా కొద్ది ప్రాంతీయ మార్పుల దృష్ట్యా అవసరమైన సవరింపులు మినహా యీ జలాల విషయమై 1951 లో చేసికొనిన ఒడంబడిక అందులో నిర్దేశింపబడిన రీతిగా అమలులో నుండవలెను. కృష్ణా, గోదావరి జలాల విషయమై యిటీవల అంతర్ రాష్ట్రీయ సమావేశా లలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంవారు అవలంబించిన వైఖరిని, యీ విధాన సభ వారు పూర్తిగా బలపరుచుచున్నారు".

దీనిలోనే పూర్తిగా మనప్రజల అభిప్రాయమంతా కూడ స్పష్టంగా చెప్పబడి ఉన్నది. అంతేకాకుండా, మన మంత్రిగారు చక్కగా వివరంగా తెలుగులోను, ఇంగ్లీషులోను కూడ మనకు ఆ **Note circulate** చేసి నందుకు నేను వారిని అభినందిస్తున్నాను, వారికి కృతజ్ఞత తెలుపుతున్నాను. ఎందుకంటే, విషయాలన్నీకూడా వివరంగా దానిలో స్పష్టీకరించబడినాయి. ఆ విషయాలు మొదటినుంచి **follow** కానివాళ్ళుకూడ **follow** అయేలాగు చేశారు. ఇంతకంటె ఎక్కువ వివరాలు ఉన్నట్లయితే, పనికివచ్చే వివరాలు అన్నీ మాకు అందజేయవలెనని సుందరయ్యగారు చెప్పారు. ఈ ప్రమాద పరి స్థితి ఏర్పడుతున్నందువల్ల అది అవసరమైంది. కొన్నాళ్ళకుముందు నాగార్జున

సాగర్ Estimates Committee report తయారుచేసేటప్పుడు వావిలాల గోపాలకృష్ణయ్యగారు 1951 ఒప్పందము ఏ పరిస్థితులలోను re-open చేయకూడదని వ్రాస్తే ఎందుకైనామంచిది, అది వ్రాయమని అన్నారు ఇదేమిటి అయన పిచ్చాయనగా ఉన్నాడే, 25 సంవత్సరాలు దీనిని re-open చేయకూడదని దానిలోనే ఉన్నదికదా, ఎందుకు ఇట్లా వ్రాయమని అంటున్నారు అయినా ఎందుకైనా మంచిదని వ్రాస్తామని అనుకొన్నాము అనుకోండి అప్పటికి, ఈ పరిస్థితిఏర్పడుతుందని తెలియదు కాబట్టి ఇటువంటి చాల sanctity తో కూడిన పవిత్రమైన ఒప్పందాలుకూడ, తిరగదోడాలని కొంతమంది వ్యక్తులు ఉంటే ఉండవచ్చుగాని, రాష్ట్రాలు, ప్రభుత్వాలుకూడ కోరుతున్నాయంటె చాల విపరీతంగా ఉన్నది ఇది ఎవరు అనుకోని విషయము. లేకపోతె ఏమిటి. రాష్ట్ర విభజనలు జరిగాయి. అందుచేత కొన్ని ప్రాంతాలు ఇతర రాష్ట్రాలతో చేరవలసియున్నది దానిమూలంగా కొన్ని సర్దుబాట్లు చేయవలసియున్నది. కాని ఆ అవకాశం తీసుకొని, ఆ వీలు చూచుకొని అంతాకూడ re-open చేయాలని, ఏదో ఒకవంక దొరికిందని, ఈ విధంగా మహారాష్ట్ర, మైసూరుప్రభుత్వాలు చేయడం అనేది చాల అన్యాయయిమన విషయం, శోచనీయమయినవిషయం ఈవిధంగా ఏ ఒప్పందం కూడ ఎప్పటికప్పుడు re-open చేయడానికి అవకాశం ఉన్నదన్నట్లయితే దేనికి కూడ finality లేదు, దేనికికూడా ఒక నికరంలేదు. మనం ఎక్కడ వున్నామో, ఏమిచేసుకోవాలో, దానికి ఏదో ఒక దానిని బట్టి మనం constructive programmes ఏర్పాటు చేసుకోవాలా అక్కరలేదాఅనే విషయంకూడా తేల్చుకోడానికి వీలులేదు కాబట్టి వారు అడగడంలో నేను అంత ఆశ్చర్య పడడంలేదు అనుకోండి. కాని Planning Commission వారు కేంద్రప్రభుత్వం వారు పూర్తిగా బాధ్యత పొందినవారు, బాధ్యతా పరిస్థితులలో ఉన్నవారు ఇది తిరగదోడడానికి వీలులేదని ఒక మాట చెప్పకుండా, ఈ controversy ని పెంచుతున్నారు. వారు మెదలకుండా ఊరుకున్నందువల్ల వీలున్నదేమోనని ఎవరంతటవారు ప్రయత్నాలు చేసుకొంటున్నారు. ఇది చాల విచారకరమైన విషయం. మన ఆంధ్రజాతి, నిన్న మన మినిస్టరుగారు చెప్పినట్లు, ఇదివరకు చాల త్యాగాలు చేసినారు. మనకంటె దేశభక్తిగల వారు దేశంలో వున్నారోలేదో నాకు చాల సందేహం. ఇతరులకొరకు ఎంత త్యాగము చేయాలన్నా, సిద్ధముగా వున్నారు. కాని మన ప్రభుత్వము అనేది ప్రజల హక్కులను కాపాడ డానికి ఉన్నది. వారి స్వంతసొమ్ము కాదిది ధార పోయడానికి. స్వంతగా కావలసివస్తే జైలుకు పోవచ్చు, నాశనం కావచ్చు, అంతా sacrifice చేయవచ్చు, individual గా, కాని, గవర్నమెంటును sacrifice చేయడానికి ఎవరికి హక్కులేదు. గవర్నమెంటుయొక్క హక్కులను

బాధ్యతలను, ప్రజలను కాపాడవలసియున్నది ఒక బాధ్యతలను sacrifice చేసుకోడానికి, ఒకరిని ఒకరికి దానం చేయడానికి ఎవరికి హక్కులేదు.

ప్రభుత్వాలు ప్రజల తరపున ట్రస్టీలుగా ఉన్నవి ఎవరినో మెప్పించడానికి గాని, సంతోషపరచడానికి గాని, దేశసంపదను ఎవరికో ఇష్టమువచ్చినట్లు ధారపోయడానికి లేరు ఈ సమస్యలో ప్రజాప్రతినిధులమైన మేమందరము ప్రభుత్వాన్ని పూర్తిగా నూటికి నూరుపాళ్ళు బలపరుస్తున్నాము. అవసరమైతే ఎంత త్యాగమైనా చేయడానికి తయారుగా ఉన్నాము—ఏ పరిస్థితులలోను 1951 ఒడంబడికను తిరగతోడడానికి వీలులేదు ఆ విధముగా చేసినట్లయితే మన ప్రాజెక్టుకు నష్టము, మన జనానికి నష్టము, మన వ్యవసాయానికి నష్టము మనకు ముఖ్యమైన ఆధారమే వ్యవసాయం ఏ కారణాలవల్ల ఐతేనేమి కేంద్ర ప్రభుత్వం గాని, ఎవరూకూడ, మనకు న్యాయంచేస్తున్నారని అనుకోవడము లేదు. మనకు industries లేవు, సెంట్రల్ ప్రాజెక్ట్సు ఏమీ లేవు States Re-organisation సందర్భంలోకూడ అనేకవిధాల మనకు అన్యాయాలు జరిగినవి. అది మనపొరపాటే ముందునుంచి ఆలోచించి రాబోయే అన్యాయాన్ని ఎదురుచూచి జాగ్రత్త పడియుంటే ఆ విధంగా అన్యాయాలు జరగకపోయి ఉండేవి. ఇంకా యిప్పటికీ, బళ్లారిపోవడం అన్యాయమని అనుకొంటున్నాను-ఏదో జరిగిపోయింది కాబట్టి యిప్పుడు చేసేది ఏమీలేదు మనం అనేక సందర్భాలలో అనేక త్యాగాలు చేశాము. మనకి ఒక విధంగా generousగా ఉండే అలవాటు ఉన్నది. **Generous to a fault,** కాని ప్రజలకు అన్యాయము చేయుటకు వీలులేదు. 1951లో మనకు ప్రత్యేక రాష్ట్రంలేదు. అప్పుడు మద్రాసు రాష్ట్రంలో మంత్రిగా ఉన్న భక్తవత్సలంగారు ఆ ఒడంబడిక జరిగినప్పుడు హాజరు అయినారు. వారు మొన్న చెప్పారు; ఆ ఒడంబడిక న్యాయమైనదని, re-open చేయుటకు వీలులేదని, ఏ పరిస్థితులలోను consequential changes గాని, adjustments గాని, మొదటినుంచి పునఃపరిశీలించడానికి వీలులేదని చెప్పారు. మనకు అనేక విషయాలలో వారు అంతగా కలిసిరాక పోయినప్పటికీ, మద్రాసులో ఉన్న ఆంధ్రులకు న్యాయము కలుగ చేస్తున్నారని నేను అనుకోక పోతున్నప్పటికీ కూడ, ఈ ఒడంబడిక విషయంలో కనీసం మాట సహాయమైనా చేసినందుకు వారిని అభినందిస్తున్నాను. **He has done us a good turn at least by this 'A silver lining in the sky'** అన్నట్లు వారైనా తోడ్పడినందుకు సంతోషం.

ఇక ఈ సమస్యకు సంబంధించిన వివరాలు గంటన్నరసేపు మంత్రిగారు చక్కగా తయారుచేసిన నోటునుంచి చదివారు. అంతకన్నకు 1½ గంటలసేపు

సుందరయ్యగారు చెప్పారు. ఇక వావిలాల వారికి యీ విషయాలన్నీ కంఠో పాఠం. మనకు యిప్పుడు అంకెలతో సంబంధంలేదు Re-open చేయుటకు agree అవుతూంటే, దానికి కావలసిన arguments యివన్నీ చెప్పాలిగాని, యిప్పుడు ఆ విషయమేలేదు. ఏమైనా minor adjustments ఉంటేతప్ప, మొదటినుంచీ మళ్ళీ మొదలు పెట్టాలంటే ఒప్పుకోము—అని మంత్రిగారు చెప్పారు అందువల్ల యిప్పుడు యీ అంకెలతో పనిలేదు. 1951 లో జరిగిన ఒడంబడిక సమయంలో ఈ మూడు రాష్ట్రాల technical experts, ప్లానింగ్ కమిషన్, సెంట్రల్ గవర్నమెంటు వారంతా బాగా ఆలోచించి చేసినట్లు చెప్పారు. ఆరోజున సెంట్రల్ గవర్నమెంటు ఇర్రిగేషన్ మినిష్టరుగా ఉన్న గాడ్గిల్‌గారు దానికి preside చేశారు. ఆరోజున ఒప్పుకొన్న విషయం మళ్ళీ ఆలోచనకు వచ్చి బొంబాయి రాష్ట్రానికి తక్కువ వాటా వచ్చిందని, నష్టము జరుగుతోందని అంటే పోనీకదా అని మద్రాసు 2%, హైదరాబాదు 2%,—మొత్తం ఆంధ్రుల వాటా 4% వదులుకొన్నాము. గాడ్గిల్‌గారు ప్రెసిడెంటు అవడంవల్ల అది వదులుకోవలసి వచ్చింది. ఇంత జరిగినతరువాత యిప్పుడు మళ్ళీ arbitration విషయం ఎందుకు? ఆ ఒడంబడికకు మైసూరు గవర్నమెంటు తాము ఒప్పుకొన లేదంటున్నారు. మరి ఈ పదిసంవత్సరాలనుంచి ఏమిచేస్తు న్నారు?

శ్రీ ఎ. సత్యనారాయణరాజు. మైసూరు ప్రభుత్వంకూడ తాము ఒప్పు కొనలేదు అనేమాట ఏ సందర్భంలోను వాడలేదు. జరిగిన ఒప్పందాన్ని ధృవపరచలేదని అంటున్నారు అది నోట్‌చేస్తే మంచిదని సోదరి అమ్మన్నరాజా గారికి మనవిచేస్తున్నాను.

శ్రీమతి సి. అమ్మన్నరాజా: కొంచెం తేడా ఉన్నదేమో—దానికీ దీనికీ; ధృవపరచలేదు—అంటే approve చేయలేదని. అయితే వారికి ఒక Brain-wave వచ్చింది. ఇప్పుడు ఆంధ్రులకు కుటుంబ పోరుపులు ఉన్నవి. అందువల్ల దీనిలో ఆంధ్రులందరు కలసిరారేమో? ఈ అవకాశం చూచుకొని exploit చేద్దామని వారికి ఆశ కలిగిందేమో. ఈ విధంగా ఆ రెండు రాష్ట్రప్రభుత్వాలు ఆలోచించుకొని booklets అచ్చువేయించి, distribute చేసి ప్రచారం చేశారు. మనం అమాయకులముగా యిదివరకు ఉన్నాము. అది చూచుకొని వారు ఈ విధంగా చేయడానికి పూనుకొనుట చాల అన్యాయం. ఆ ఒడంబడికమీద సంత కము లేకపోయినా తరువాత వారు correspondence ద్వారా ఒప్పుకొన్నట్లు తెలుస్తోంది. ఇప్పుడు వారికి ఎక్కువ నీటి అవసరం కనపడింది కాబట్టి, ఎక్కువ నీరు యివ్వాలని, arbitration ప్రకారం చేయాలని అంటున్నారు. ఇప్పుడు

నీరు ఎక్కువ కావాలంటే ఎక్కడనుంచి వస్తుంది డబ్బు అయితే, ఒక వంద రూపాయలుండి నలుగురు పంచుకోవాలనుకొన్నప్పుడు అది సరిపోదు అనుకుంటే ఎక్కడనుంచి అయినా అప్పు తెచ్చుకోవచ్చు. మన కేంద్ర ప్రభుత్వమువారు అనేకసార్లు విదేశాలనుంచి డబ్బు అప్పు తెచ్చుకొంటున్నారు. కాని నీరు ఎక్కడినుంచి తెచ్చుకొంటాము? ఉన్నదానిని సర్దుకోవాలి ఇలాంటి వాదోపవాదాలు వస్తాయనే 25 సంవత్సరాలవరకు, ఏవైనా మైనర్ adjustments ఉంటే తప్ప, ఆ ఒడంబడిక ముట్టుకోడానికి వీలులేదని ఆ ఒడంబడికలో ఉన్నది దానిని బట్టి మనం ప్రాజెక్ట్సు నిర్మించుకొంటున్నాము తిరిగి వారుకోరిన నీరుయిస్తే మన ప్రాజెక్ట్సుకు కావలసిన నీరు ఎక్కడనుండి వస్తుంది? మనకు కాకుండా వారికి ఎలా యిస్తాము? మనం నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు 1955 లో **foundation** వేసుకొన్నాము. మనకు ఎంతనీరు కావాలో మన **plans** ను బట్టి వారికి తెలుసు **Planning Commission, Central Water Power Commission** వారంతా వచ్చి చూచి మన **plans approve** చేసిన తరువాత, యిప్పుడు మనవాటా నీరు వాడుకొనుటకు వీలులేదంటే ఎట్లా? అటువంటప్పుడు కేంద్ర ప్రభుత్వంవారు వారికి గట్టిగాచెప్పాలి. దీనిని ఏ విధంగా **encourage** చేసినా చాలా ప్రమాదాలకు కారణం అవుతుంది డబ్బు అయితే దానం చేయవచ్చు, సంపాదించుకోవచ్చు, నీరు ఎక్కడనుంచి వస్తుంది? యిప్పుడు మంత్రిగారు చెప్పారు—

మనం నిర్మించదలచుకొన్న ప్రాజెక్టులు వేటినీ నిలిపే అవసరం కలగదని మంత్రిగారు చెప్పారు. అసలు అందరికంటె ఎక్కువగా నీరు కావలసింది మనకే. కాని మనం 51 ఎగ్రిమెంటుకు లోబడి అదనంగా నీరు కావాలని అడగటం లేదు మనది పూర్తిగా వ్యవసాయంపైన ఆధారపడిన రాష్ట్రము. మనం ఇంత పంట (ఎంతో పంట) పండించుకుంటున్నామని వారికి కన్నుకుడితే ఎట్లా? ఎక్కడైతే నీరు అవసరమో అక్కడ నీరు వాడుకొని ఎక్కువ పంట పండించినట్లయితే మొత్తం దేశం అంతటికి ఆహారం దొరుకుతుంది అని సంతోషించుటకు బదులు "మీ ప్రాజెక్టులు ఆపుకొని మాకు ఎక్కువ నీరు ఇమ్మనమని" అడగటం ఏమి న్యాయం? ఒకసారి మా ప్రాంతానికి ఒక మినిష్టరుగారు వచ్చారు. నిడదవోలు ప్రాంతంలో మూడుపాయలుగా పెద్ద కాలవలు పారుతూ ఉంటాయి. ఆ ప్రాంతమంతా చెట్లు చేమలతో, తోటలతో, వరి పొలాలతో పచ్చగా కనబడుతూ ఉంటుంది. ఆ పచ్చదనమంతా చూస్తే మా రాయలసీమ వారికి కడుపుమండిందంటే మండదా? - అని అన్నారు. నేను వెంటనే అన్నాను. "భగవంతుడు ఇచ్చినదానికి మీరు బాధపడటం దేనికి? మా ప్రాం

తంలో మురికినీరు పోయే సౌకర్యాలు లేనందుకు విచారపడండి -" అని అన్నాను. అందువల్ల ఒకరు ఎక్కువపంట పండించుకొంటున్నారని బాధపడి నందువల్ల ఎవరికీ ప్రయోజనం లేదు మననీరు వాళ్ళు తీసుకువెళ్ళేదానికి వీలు లేదు. కాబట్టి ఎవరో, ఎక్కడో బాగుపడుతున్నారని బాధపడితే లాభంలేదు. మహారాష్ట్ర, మైసూరు వారికి బోలెడు ఇండస్ట్రీస్ ఉన్నవి వారు అనేక విధాల మనకంటె బాగా డబ్బు సంపాదిస్తున్నారు అందరం సమానం కావటానికి ప్రయత్నం చేయటానికి బదులు, యీ నీరు వేస్ట్‌చేయటానికి ప్రయత్నం చేయటం అన్యాయము ఆ నీటి పంపకం విషయంలో జరిగిన 51 ఒప్పందాన్ని ఏ విధంగాను మార్చటానికి వీలులేదని ఎక్స్‌పర్ట్స్ చెప్పినారు మననీరు వారికి ఇవ్వటం ఎందుకు? మన రాష్ట్రంలోనూ కరువుప్రదేశాలు ఉన్నవి. తెలంగాణా, రాయలసీమ, విశాఖ, శ్రీకాకుళం జిల్లాలకు నీరు అందించి. అభివృద్ధిలోకి తేవలసిన అవరం ఉన్నది ఎంతో అభివృద్ధి చెందిందన్న గుంటూరుజిల్లాలో కూడ ఎంతో వెనుకబడిన ప్రదేశాలు - మెట్టప్రాంతాలు - ఉన్నవి. ఆ ప్రాంతాలకు నీరు డైవర్ట్ చేసుకొంటాము. అంతేగాని ఇతర రాష్ట్రాలకు మననీరు ఎందుకు ఇస్తాము ? మననీరు ఇతర రాష్ట్రాలకు ఇవ్వటానికి వీలులేదు ఈ విషయంలో మనకు అన్యాయం జరిగినట్లయితే, ఇదివరకు ఆంధ్రరాష్ట్రం రాదని అన్నప్పుడు ఎంత అలజడి, ఆవేశము, ఆందోళన జరిగిందో, అంత అలజడి, ఆవేశము, ఆందోళన జరిగితీరుతుందని మనవిచేస్తున్నాను. అయితే కేంద్రప్రభుత్వం అటువంటి పరిస్థితులకు అవకాశం కల్పించదని ఆశిస్తున్నాను. కృష్ణా గోదావరి నీటిని - మన నీటిని - ఇతర రాష్ట్రాలకు ఇచ్చినట్లయితే మనం ఆంధ్రదేశానికి, ఆంధ్ర ప్రజలకు అన్యాయం చేసినవారము అవుతాము. వారుచేసిన వాదనలగురించి నేను జవాబు చెప్పదలచుకోలేదు. వారి ఆర్గ్యుమెంట్స్‌కు మంత్రిగారు వివరంగా జవాబుచెప్పారు.

The only question is that there should be no re-opening of the 1951 Agreement. Minor adjustments which are consequential should necessarily be done.

మైనర్ ఎడ్జస్ట్‌మెంట్స్‌కు మనము సిద్ధంగానే ఉన్నాము. ఒరిస్సా విషయంలో మనం అవసరమైన ఎడ్జస్ట్‌మెంట్స్ చేసుకుంటాము వారికి కావలసింది ఇస్తాము. ఎలక్ట్రిసిటీ వ్యవహారంలో యీ మధ్య మనం (ఆంధ్రప్రదేశ్ - ఒరిస్సా) ఎడ్జస్టు కావలసి వచ్చింది. కోయినా ప్రాజెక్టు విషయంలో వారంత ఆందోళన చేయటం ఎంత అన్యాయమో ఆలోచించండి. అది లూజింగ్ ప్రొపోజిషన్. అక్కడ నీళ్ళన్నీ సముద్రంలోకి పోతున్నాయి. వారు అడుగుతున్నది ఆహారం పండించటానికి కాదు, కొద్ది ఎలక్ట్రిసిటీ ఉత్పత్తి

చేయటానికి ఎంతో నీరు సముద్రంలో పోయటానికిగాను అదనంగా వాటర్ అడుగుతున్నారు. "అయ్యో-వారు చాలా బాధలో ఉన్నారు తిండిలేక చచ్చిపోతున్నారు, వారు తిండికొరకు పంటలు పండించుకోటానికై మనం కొంత సేక్రిఫైస్ చేద్దాము" అని అనుకొందామన్నా, అక్కడ అటువంటి పరిస్థితులు లేవు ఆ రోజున అన్ని రాష్ట్రాల ప్రతినిధులు, ఎక్స్‌పర్ట్స్, ఇంజనీర్స్ కలిసి, చర్చించుకొని, వివరంగా ఆలోచించుకొని ఆ ఒడంబడిక చేసుకొన్నారు తొందరపడి ఒక్కరోజులో వ్రాసుకొన్న ఒడంబడిక కాదు, అది. ఆ రోజున ఒరిస్సా రాలేదని అంటున్నారు పోతే—వారితో మనకు వివాదం లేదని చెబుతున్నాము వారితో ఎడ్జస్టు అవుతామని చెబుతున్నాము మనకు యీ విషయంలో అన్యాయం జరిగితే, ఎంతటి త్యాగానికైనా ప్రతి ఒక్కరము సిద్ధముగా ఉన్నామని తెలియజేస్తున్నాను. ఇదివరకు మనకు అన్యాయాలు చేసినట్లుగా, ఈసారి కూడ చేయటానికి ప్రయత్నిస్తే, మనము ఊరుకొనేదిలేదు మనకు ఇది లైఫ్ అండ్ డెత్ క్వశ్చన్. ఇది చిన్న విషయంకాదు మనకు సెపరేట్ రైల్వే జోన్ ఉన్నా లేకపోయినా మనం బ్రతకగలము. మనకు ఎక్కువ, పెద్ద, ఇండస్ట్రీస్ ఉన్నా లేకపోయినా బ్రతకగలము. కాని మనకు ముఖ్యంగా ఉన్నదే నీరు మనకు ముఖ్యంగా కావలసినదే నీరు. ఆ నీటిని కూడ వారు తీసుకుపోవటానికి ప్రయత్నిస్తే మనం ఏమాత్రం సహించేది లేదు. మేము—స్త్రీలందరూ—శక్తిస్వరూపిణిలాగా మన ఆంధ్రప్రభుత్వము వెనుక నిలబడి తప్పకుండా బలం కలుగజేస్తామని చెబుతూ, యీ అవకాశం ఇచ్చినందుకు మీకు నమస్కారాలు అర్పిస్తున్నాను.

*శ్రీ బి. ఎల్లారెడ్డి : (బుగ్గారం) అధ్యక్షా, ఈ నదీజలాల విషయం వివాదంగా పరిణమించటం చాలా విచారకరమైన విషయము ఈ విషయం గురించి మంత్రిగారు వివరంగా మాట్లాడుతూ చాలా అంకెలు ఇచ్చారు. శ్రీ సుందరయ్యగారుకూడ చాలా వివరంగా మాట్లాడారు. వారు చెప్పిన విషయాలతో నేను ఏకీభవిస్తూ, అవే విషయాలు మళ్ళీ చెప్పి గౌరవసభ్యులను విసిగించదలచుకోలేదు. ఒకటి రెండు విషయాలు మాత్రమే నేను చెప్పదలచుకొన్నాను.

ఈ వివాదం ఏర్పడటం ముఖ్యంగా తెలంగాణా అభివృద్ధికి ఎట్లా నష్టదాయకమో, అది నేను ప్రధానంగా చెప్పదలచుకొన్నాను. 1951 లో యీ ఒడంబడిక జరిగింది. అన్ని విషయాలు దృష్టిలో పెట్టుకొని, అన్ని విషయాలు చర్చించిన తరువాతనే ఆ ఒడంబడిక జరిగిందనే విషయాన్ని మంత్రిగారు, సుందరయ్యగారుకూడ వివరంగా చెప్పారు. ఇప్పుడు మహారాష్ట్ర, మైసూరు, ప్రభుత్వాలుచేస్తున్న వాదన ఏమాత్రం మనం ఒప్పుకోవటానికి వీలులేదు.

నిర్మించదలచుకొన్న ప్రాజెక్టుల విషయాలు అన్నీ వారిదృష్టికి వచ్చిన తర్వాతనే ఆ ఒడంబడిక చేసుకోవటం జరిగింది. "మేము ఆనాడు అన్నివిషయాలు వివరంగా చర్చించలేదు అది తొందరపాటుగా జరిగిన ఒడంబడిక మేము ఆనాడు అన్ని విషయాలు పరిశీలించలేదు" అని వారు చేస్తున్న వాదనలో బలం ఏ మాత్రం లేదని మనవి చేస్తున్నాను వారు వితండ వాదన చేస్తూ, ఆ ఒడంబడికను తిరగదోడాలని ఏదైతే చెబుతున్నారో, దానిని మనం ఏ మాత్రం ఒప్పుకోకూడదు. 1951లో జరిగిన ఒడంబడిక మీదనే మనం నిలబడవలసి ఉన్నది దాని విషయంలో వారికి అన్యాయం జరిగిందని ఏ పార్టీవారుకూడ అనుకోనక్కరలేదు. ఆనాడు జరిగిన సమావేశములో ఆయా రాష్ట్రప్రభుత్వ ప్రతినిధులు, ఎక్స్‌పర్ట్స్, ఇంజనీర్స్ ఉన్నారు ఆ సమావేశంలో వారంతా పాల్గొన్నారు. వారందరిమధ్య జరిగిన చర్చల ఫలితంగా ఆ ఒడంబడిక వచ్చింది. రాష్ట్రాల పునర్ విభజన జరిగి, ఒక రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాలు ఇంకో రాష్ట్రంలోకి పోవచ్చును అయినప్పటికి ఇప్పుడు ఆ ఒడంబడికను తిరగతోడటానికి వీలులేదు. న్యాయంగా చూసినప్పటికీ, నైతికంగా చూసినప్పటికీ, లీగల్‌గా చూసినప్పటికీ ఆ ఒడంబడికను తిరగతోడవలసిన పనిలేదు. ఆనాటి ప్రభుత్వాలవారు న్యాయంగా ప్రవర్తించలేదని చెప్పటం ఏ విధంగా సహేతుకమయినదో నాకు అర్థం కావటం లేదు ఆ విధంగా వాదించడం—ఆనాటి కాన్ఫరెన్స్‌లో హృదయపూర్వకంగా పాల్గొని పనిచేసినవారికి అన్యాయం చేసినట్లు అవుతుంది. అటువంటి అన్యాయానికి పూనుకోవటం చాలా విచారకరమైన విషయము. ఆనాడు జరిగిన ఒడంబడికకు అన్ని ప్రాంతాలవారు బద్ధులై ఉండవలసి ఉన్నది.

ప్రాజెక్టుల ప్రాతిపదికమీద ఈ పంపకం జరిగింది. ఆ ప్రాజెక్టులకు నష్టం రాకుండా, యింకా నీరు ఉన్నట్లయితే దానిని సర్దుబాటుచేసుకొనే విషయంలో ఈ ప్రభుత్వానికి ఎలాటి అభ్యంతరం ఉండదని వారు చెప్పినదానితో నేను ఏకీభవిస్తున్నాను. నీరుఅదనంగాదొరికే అవకాశంఉన్నప్పుడు అటువంటివాటినిగురించి మనంఆలోచించుకోవచ్చు. తలపెట్టినప్రాజెక్టులను ఆధారంచేసుకుని ఈఒడంబడిక జరిగింది. తలపెట్టినటువంటి ప్రాజెక్టులకు నష్టంరానివిధంగా యిది చేయవలసి ఉంటుంది. దానిని ముఖ్యంగా మనం దృష్టిలో పెట్టుకొనవలసి ఉంటుంది. తెలంగాణాలో చాలభాగంయొక్క అభివృద్ధికి తోడ్పడే ప్రాజెక్టుకు గోదావరి వాలీ ప్రాజెక్టుఅని పేరుపెట్టారు. దానినే మనం యిప్పుడు పోచంపాడు ప్రాజెక్టుఅంటున్నాము. ఆ ప్రాజెక్టు తెలంగాణాకంతకు చాల ముఖ్యమైనది. తెలంగాణా ఆర్థికంగా అభివృద్ధి కావాలన్నా, సాంస్కృతికంగా, యితర విధాలుగా అభి

వృద్ధి చెందాలన్నా ఆ ప్రాజెక్టు రావడం చాల అవసరం. ఆ ప్రాజెక్టు లేకుండా తెలంగాణా అభివృద్ధి కావడం అసంభవమైన మాట. అందుకొరకే నైజాం ప్రభుత్వ కాలంలోనే, దాదాపు 20 ఏళ్ళక్రిందట Godavari Valley Project అనే పేరుతో పెద్దప్రణాళికను తయారుచేశారు. ఆ ప్రణాళికను ఆచరణలో పెట్టాలని ప్రయత్నంచేశారు. తరువాత మార్పులు జరిగినవి Police action జరిగింది Police action తరువాత ఈ ప్రభుత్వం ఏర్పడింది. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాతకూడ ఆ ప్లాన్‌ను అమలు జరపడానికి పూనుకున్నారు ఆ ప్రాజెక్టును 4 ఫేజ్‌లుగా పూర్తిచేయాలని అనుకున్నారు మొదటిభాగం కడం ప్రాజెక్టు రెండవ phase గోదావరికి ఆనకట్టకట్టి గోదావరికి దక్షిణభాగంలో కాలవతీసి వరంగల్‌దాకా నీరు అందించడం అనేది మూడవపేజ్‌లో ఆ కాలవను ఇంకా పొడిగించి వరంగల్‌జిల్లా కంతకు నీరు అందివ్వడం ఆఖరి phase లో నల్లగొండజిల్లాకు నీరు అందివ్వాలి ఈ రకంగా 4 ఫేజ్‌లతో ఆ ప్రాజెక్టును పూర్తిచేసుకోవాలని ఆనాడు రూపొందించారు. అందులో మొదటిభాగం యిప్పటికి 10 సంవత్సరాలక్రిందట ప్రారంభించారు మొదటిపంచవర్ష ప్రణాళికలో దానియొక్క మొదటిదశ కడం ప్రాజెక్టును ప్రారంభించారు. ఇప్పుడు ఏర్పడినటువంటి వివాదాన్ని దృష్టిలో పెట్టుకుని చూసినట్లయితే ఆనాడు ఆ ప్రభుత్వం కడం ప్రాజెక్టును మొదటి దశగా తీసుకుని ప్రారంభించడం తప్పు పని చేశారేమో ననిపిస్తుంది. అట్లాకాకుండా గోదావరికి ఆనకట్టకట్టి చేసే రెండవ దశను మొదటి దశగా తీసుకుని ప్రారంభించి ఉన్నట్లయితే ఎంతో బాగుండేది. ఈ నాటికి ఆ ప్రాజెక్టు పూర్తిఅయి గోదావరికి ఆనకట్ట కట్టబడి కొంతపని పూర్తిఅయ్యేది. ఈ వివాదాలు రావడానికి వీలులేకుండా పోయేదేమో. ముఖ్యంగా మహారాష్ట్ర ప్రభుత్వం గోదావరి జలాల గురించి ఏ వివాదాన్ని అయితే లేవదీసినదో దానిని లేవదీయక పోయేదేమోనని కూడ అనిపిస్తుంది. దీనినిబట్టి ఆనాటి ప్రభుత్వము ఒక పొరపాటు చేసినదని నేను ఇప్పుడు అనుకుంటున్నాను. మొట్టమొదశే యిది ప్రారంభించాల్సినది. కాని దురదృష్టవశాత్తు అట్లా జరగకుండా కడం ప్రాజెక్టు తీసుకోవడం జరిగింది. 51 సంవత్సరములో ఈ ఒడంబడిన జరిగిన కాలములో ఈ Godavari Valley Project ను, ఈనాడు పోచంపాడు ప్రాజెక్టు అంటున్నదానిని, దృష్టిలో పెట్టుకోవడం జరిగింది. దానికి కావలసిన నీరుకూడ కేటాయించడం జరిగింది. దేవనూర్ ప్రాజెక్టు, మహారాష్ట్రములో ఔరంగాబాద్ జిల్లాలో ఉన్నటువంటి పూర్ణ ప్రాజెక్టు యింకా కొన్ని ప్రాజెక్టులు దృష్టిలో పెట్టుకొని ప్రాజెక్టుల వారీగా నీటి పంపకం చేయడం జరిగింది. ఆ పంపకం ఆధారంగానే 51 ఒడంబడి జరిగింది. అందుచేత దానిని తిరగతోడడానికి ఏ విధంగా అవకాశం ఉన్నదో

నాకు అర్థం కావడము లేదు. దానిని తిరగతోడడానికి వీలే లేదు. దానిలో మార్పులు తీసుకురావడానికి ఈనాడు మహారాష్ట్ర ప్రభుత్వము ప్రయత్నము చేయడము చాల విచారకరమైన విషయము. ఈ విషయాలు వారికి తెలియక చేస్తున్నారా, లేక ఏ ఉద్దేశ్యముతో చేస్తున్నారు ? మరాట్వాడా ప్రాంతము హైదరాబాద్ సంస్థానంలో కలిసిఉన్నప్పుడు ఆంధ్రులు, మహారాష్ట్రులు సోదర భావంతో మిత్రత్వముగా అందరు కలిసి మెలసి పనిచేశారు. ఈ నాటికికూడ ఆ మిత్రత్వ భావం పోలేదు. మహారాష్ట్రులకు, తెలుగువారి మీదగాని, తెలుగు వారికి మహారాష్ట్రుల మీదగాని ఏ విధమైన ద్వేష భావము లేదు కాని దుర దృష్టంవల్ల ఈ నాడు మహారాష్ట్ర ప్రభుత్వానికి నాయకత్వం వహించినటు వంటి కొద్దిమంది వ్యక్తులు దురుద్దేశ్యంతో యిటువంటి లేనిపోని తగాదాలు తెచ్చిపెట్టి ఆంధ్రులకు మహారాష్ట్రులకు మధ్య భేదభావాలు కలుగజేయడానికి ప్రయత్నం చేస్తున్నారు. అది చాల విచారకరమైన విషయం తెలంగాణాలో ఉన్న తెలుగు వారికిగాని, ఆంధ్రలో ఉన్న తెలుగు వారికిగాని మహారాష్ట్ర ప్రజలు అంటే వేరు భావం లేదు. వారందరిని సోదరులుగా చూచుకుంటారు. మహారాష్ట్రకు భాషారాష్ట్రంయివ్వకుండా ఉన్నప్పుడు మహారాష్ట్రప్రజలు పెద్ద ఆందోళన లేవదీసిన సందర్భములో హైదరాబాద్ అసెంబ్లీలో ఆరోజు ఏకగ్రీవంగా తీర్మానం చేయడం జరిగింది. మహారాష్ట్రకు భాషారాష్ట్రం యిచ్చితీరాలి. బొంబాయి పట్టణాన్ని మహారాష్ట్రలో ఉంచాలి అని ఐక్యకంఠంగా ఆనాడు తీర్మానం చేయడం జరిగింది, ప్రతి సభ్యుడు ఆ సమస్యమీద మాట్లాడుతూ యిదే మాట నొక్కి చెప్పడం జరిగింది అందుచేత మహారాష్ట్రులు అంటే తెలుగువారికి గాని, తెలుగు వారంటే మహారాష్ట్రులు ఎంతో ప్రేమభావంతో ఉండి చాల అన్యోన్యంగా ఉంటూవచ్చారు. ఆ అన్యోన్యభావంతో భేదభావం ఉద్భవిస్తుందని ఈనాటికికూడ అనుకోలేదు. కొంతమంది అలాంటి ప్రయత్నాలు చేస్తున్నప్పుడు కొంచెం ఆవేశాలు రావడానికి అవకాశం ఉంటుంది. అలాంటి అవకాశం కలుగ జేస్తున్నందుకు నాకు చాలా బాధాకరంగా ఉన్నది. అటువంటి ప్రయత్నాలు మానుకొని సహేతుకంగా ఆలోచించడానికి మహారాష్ట్ర నాయకులు యిప్పటి కయినా పూనుకోవాలని నేను మనవి చేస్తున్నాను. 51లో జరిగిన ఒడంబడిక ప్రాజెక్టుల ఆధారంగానే చేయడం జరిగింది. పోచంపాడు ప్రాజెక్టును ఆనాడు కేటాయించిన నీరు ఆధారంగానే కట్టుకుందామని మనం ప్రయత్నం చేస్తూ ఉంటే మొట్టమొదలు కొంతకాలము కేంద్రప్రభుత్వం వారు ఆటంకము కలుగ జేశారు. కూడదు అని ఒకసారి, డబ్బులేదని ఒకసారి, ఆంధ్రప్రదేశ్ లో యిది వరకే ఒక పెద్ద ప్రాజెక్టు కట్టుకుంటున్నారుకదా ! రెండో పెద్ద ప్రాజెక్టు కట్ట డానికి ఎట్లా వీలు ఉంటుందని మరొకసారి, అదికాదు, యిదికాదు అని నూరు

కారణాలు చెబుతూ ఆలస్యము చేస్తూ దాటివేస్తూ వచ్చారు ఆఖరికి జవాబు చెప్పుకోలేనటువంటి సందర్భంలో మహారాష్ట్ర ప్రభుత్వంవారు వారికి సహాయం వచ్చినట్లుగానే కనబడ్డది వారు యిలాంటి వాదన లేవదీశారు

'భాషాప్రయుక్త రాష్ట్రాల పునర్విభజన సందర్భంలో కొన్ని మార్పులు జరిగాయి, అయితే 1951 లో జరిగిన ఒడంబడికలో మాకు న్యాయం జరుగ లేదు, కాబట్టి అది పరిష్కారమయ్యేవరకు ఏ ప్రాజెక్టు నిర్మాణమును కొనసాగించుటకు వీలులేదు, ముఖ్యంగా పోచంపాడు ప్రాజెక్టు' అని వారు తమ ఆక్షేపణను తెలుపడం చాలా విచారకరమైన విషయం తరువాత మంత్రిగారు కొన్ని ముఖ్యమైన విషయాలు తెలియజేశారు, వాటి వివరాలలోకి నేను పోదలచుకోవడం లేదు సామరస్యంగా యీ విషయాలు పరిష్కార మవుతాయని మంత్రిగారికి విశ్వాసం గలిగింది. అలాంటి విశ్వాసాన్నే మంత్రిగారు మాకు రీజినల్ కమిటీకి సంబంధించిన డెవలప్‌మెంటు కమిటీ సమావేశములో కూడ కలుగజేశారు. 'నేడో, రేపో యిది తేలిపోతుంది, యింక ఎటువంటి ఆటంకాలు వుండవు. ఇంక సులువుగా పనులన్నీ జరిగిపోతాయి' అనే విశ్వాసాన్ని వారు మాకు ఆనాడు కలుగజేశారు. ఇందుకు నేను మంత్రిగారి నేమీ అనడంలేదు, ఎందుకంటే అలాంటి విశ్వాసాన్ని మంత్రిగారు కూడా అక్కడ పొందడంచేత మాకు అలా చెప్పవలసి వచ్చింది, ఇలాంటి చిక్కు మరల వస్తుందని వారికికూడా తెలియదు అధ్యక్షా, తరువాత రీజనల్ కమిటీ తరఫున ఒక రాయబారవర్గంగా ఏడుగురు సభ్యులతో చెన్నారెడ్డిగారి అధ్యక్షతన మేము ప్లానింగ్ కమిషన్ వారితోను, ఢిల్లీ ప్రభుత్వముతోను విషయాలన్నీ చెప్పడానికి వెళ్ళాము. పోచంపాడుయొక్క ప్రాముఖ్యతను మేము నొక్కి చెప్పడానికి . యీ మధ్యనే— మూడు మాసాలక్రిందట —ఆ విధంగా వెళ్ళడం జరిగింది. ఇప్పుడు తృతీయ పంచవర్ష ప్రణాళికకు సంబంధించిన వివరాలు చర్చించబడుతున్నాయి; ఈ సమయములో పోచంపాడుయొక్క సంగతి ఏమిటి; దానికి బొంబాయి ప్రభుత్వంవారు ఎలాంటి అభ్యంతరాలు చెబుతున్నారు; ఎలాంటి సాకులు చూపుతున్నారు అనే ఆదుర్దా రీజియనల్ కమిటీక కలిగింది. ఆ ఆదుర్దాతోనే రిజియనల్ కమిటీవారు యీ విధంగా ఒక రాయబారవర్గం కమిటీ తరఫున వెళ్ళడం అవసరమని ఒక తీర్మానము చేసినది. దానిని అనుసరించి వెళ్ళడం జరిగింది. అందులో నేనుకూడ ఒకసభ్యుడను. అందుచేత యీ విషయములను చెప్పగలుగుతున్నాను. మేము అక్కడకు వెళ్ళి మాట్లాడిన సందర్భములో ప్లానింగ్ కమిషన్ సభ్యులు శ్రీ త్రివేదిగారుకూడ అక్కడ వున్నారు; కేంద్ర పబ్లిక్ వర్క్సుశాఖామంత్రిగారుకూడ అక్కడ వున్నారు. ఆ సమయంలో

వారు మహారాష్ట్ర ప్రభుత్వమునుండి అభ్యంతరాలు వున్నట్లు చెబుతూ, తమకు ఆ అభ్యంతరాలతో ఎట్టి సంబంధం లేదని, 1951 వ ఒడంబడిక ప్రకారం 25 సంవత్సరములవరకు దానినిగురించి మాట్లాడడానికి వీలులేదు గనుక దానిని తిరికి ఆలోచించవలసిన అవసరంలేదని చెప్పారు. అదే సందర్భంలో ప్లానింగ్ కమిషన్ యొక్క సభ్యులు శ్రీ త్రివేదిగారుకూడ స్పష్టంగా యీ విషయాలు మాతో మాట్లాడారు. 'మేము వారి వాదనలను ఒప్పుకోము, 25 సంవత్సరములవరకు యీ ఒడంబడిక గురించి ఆలోచించవలసిన అవసరంలేదు'అని వారు ఖచ్చితంగా చెప్పారు. కేంద్ర పబ్లిక్ వర్క్సు శాఖామంత్రిగారు కూడా అదే విషయాన్ని చెప్పారు. అక్కడవున్న ఇంజనీయర్సుకూడా అదేవిషయాన్ని చెప్పారు. ఈ విషయం తిరగతోడవలయునని వారు అన్నప్పుడు అందుకే నాకు ఎంతో ఆశ్చర్యం కలిగింది. వారు కలిగించిన విశ్వాసము మమ్ములను ఎంతో మోసము చేసింది. మంత్రిగారుకూడ ఆదేవిధముగ మోసపోయినారు. అసలు ఆనాడు నీటి పంపకము ఏ విధానము ననుసరించి చేయబడినది ? ప్రాజెక్టులను ఆధారము చేసుకొని చేయబడినది ఇంక అందులో యింకేమి సర్దుబాట్లు వుంటాయి ? ఆ కేటాయింపులను మార్చడానికి వీలులేదు; అందుకు మేము ఒప్పుకోము అని మేము చెప్పాము. ఈ వాదనను కూడ వారు మొదట ఒప్పుకున్నారు మార్చడానికి వీలులేదు అని కూడా అన్నారు. అప్పుడు చర్చించకుండా మిగిలిపోయిన విషయమొక్కటే వున్నది అది పోచంపాడువద్ద మనము ప్రాజెక్టు నిర్మించే సమీపములో నీటి పరిమాణము ఎంతవున్నది ? అనేదే ఆ విషయం. అది ఒక్కటి మాత్రమే చర్చించబడకుండా మిగిలిపోయినది. దానికి సంబంధించి కేంద్ర ఇంజనీయర్సు తీసిన లెక్కలు వున్నవి అన్నాము. వాటిని పరిశీలించవలసియున్నది అన్నారు. 'అందుకుఎంతకాలం పడుతుంది' అని అడిగాము. ఒక మాసంరోజుల్లో అన్నివిషయాలూ తెలిపేస్తాం అన్నారు. ఈ విషయములో మహారాష్ట్ర ప్రభుత్వము వారివాదనను మేము ఒప్పుకోము, త్వరలోనే యీ మూడుప్రభుత్వాల ఇంజనీయర్సుయొక్క సమావేశము నొకదానిని ఏర్పాటు చేయనున్నాము. అందులో యీ సమస్యలన్నీ పరిష్కరింపబడతాయని కూడా వారు అన్నారు. ఒకవేళ ఆంధ్ర, మహారాష్ట్ర, మైసూరు ఇంజనీయర్సు సమావేశములో - వారు గనుక పరస్పరం అంగీకరించకపోతే మేమే స్వయముగా ఒక నిర్ణయం తీసుకుంటాము అని వారన్నారు. అయితే ఆ తరువాత జరిగిన పరిస్థితిని మన మంత్రిగారు చెప్పారు. అది చాలా ఆశ్చర్యకరమైన విషయం. వారు ఎందుకు తిరగతోడవలయు నన్నారో నాకు అర్థంకావడంలేదు.

మాకు ఆనాడంత నమ్మకంగా చెప్పిన ప్లానింగు కమిషన్ మెంబరుగారు యిదంతా జరుగుతున్న సమయంలో ఒక్కమాటకూడ మాట్లాడకుండ, మౌనం

వహించారంటే అది చాల ఆశ్చర్యకరమైన, విచారకరమైన విషయం. ఇది ఒక దుర్వాసన గొట్టుతున్నదని చెప్పాలి తప్ప అంతకంటే యింకేమనాలో నాకు అర్థం కావడంలేదు. ఆ మెంబరుగారు ఎందుకు మిన్నకున్నారో తీవ్రంగా ఆలోచించవలసియున్నది వారా విధంగా మౌనం వహించడంవల్ల ఆ ప్రభుత్వాలకు ఎక్కువ ప్రోద్బలం దొరుకుతుందనుకోడానికి అవకాశం ఉన్నది ఈ సందర్భంలో కేంద్రప్రభుత్వం అవలంబించిన వైఖరికి అసమ్మతి తెలుపక తప్పదు. పోచంపాడు ప్రాజెక్టు నిర్మాణం కాకపోతే ముఖ్యంగా తెలంగాణా అభివృద్ధి ఆగిపోతుంది. తెలంగాణా యింకా ఎంతకాలం వెనుకబడి ఉండాలి? అసలు అభివృద్ధి అనేదే లేకుండాపోయి, బాధలుపడుతూ జీవనం గడపవలసి వుంటుంది. ఈ తగాదావల్ల తెలంగాణాకు ఎక్కువనష్టం కలుగుతుంది కేంద్ర ప్రభుత్వం వారు త్వరలోనే సరైన విధానాన్నవలంబించాలి. ఈ ఒడంబడికను తిరగదోడడానికి అవకాశం యివ్వకూడదు అదనంగా వుండేనీటి పంపకం విషయంలో కొద్దిపాటి సర్దుపాట్లు ఏమైనా చేయడానికి అవకాశంవుండి చేసినట్లయితే మరేమీ అభ్యంతరం లేదు కాని, తలపెట్టిన ప్రాజెక్టుల నిర్మాణం ఆపివేయకూడదని నా విజ్ఞాపన ఆనాటి సమావేశంలో శ్రీ గాడ్గిల్ గారుకూడ ఉన్నారు. మహారాష్ట్ర మంచికోసం శ్రీ గాడ్గిల్ గారికంటె పోరాడేఘనులు ఎవరో నాకు అర్థం కావడంలేదు. ఈనాడు మహారాష్ట్రకు నాయకత్వం వహించేవారు శ్రీ గాడ్గిల్ గారికంటె ఘనులుకారు. మహారాష్ట్రకు భాషారాష్ట్రం యివ్వకుండా ఉన్నప్పుడు పార్లమెంటులో శ్రీ గాడ్గిల్ గారు మాట్లాడినతీరు చూస్తే అర్థమయ్యేది ఆ సమయంలో నేనుకూడ పార్లమెంటు సభ్యునిగా ఉన్నాను. వారెంత గట్టిగా పోరాడారో యిక చెప్పడానికే వీలులేదు. అతి తీవ్రంగా పోరుసల్పారు అటువంటివారు మహారాష్ట్రకు అన్యాయం జరుగుతూవుంటే చూస్తూ కూర్చున్నారని చెప్పడం చాల విచారకరమైన విషయం. వారు అటువంటిపద్ధతి మానుకోవాలి. మానుకొని, మహారాష్ట్ర ప్రజలకు, తెలుగు ప్రజలకు మధ్య ఏ విధమైన పొరపొచ్చాలురాకుండా చేయాలి. ఈ తగాదా యింతటితో సమసిపోయేటట్లు చేయాలి. మిత్రభావం చెడకుండాచేయాలి. ఆ ప్రజలు తగాదాలుతెచ్చే భావాలకు లోనవుతారని నేననుకోను. పైనున్నవారు కొద్దిమంది తగాదాలు రెచ్చగొట్టడానికి ప్రయత్నం చేస్తున్నారుతప్ప అంతకంటె ఏమీలేదు. మన రాష్ట్రప్రజలు కూడ తగాదాలకు దిగకుండా యీ న్యాయమైన కోర్కెను సాధించుకోడానికి చూసుకోవాలని నేను విజ్ఞప్తి చేస్తూ, మంత్రిగారు తెచ్చిన తీర్మానాన్ని బలపరుస్తూ, యీఅవకాశం యిచ్చిన మీకు కృతజ్ఞత తెలియజేస్తూ నేనింతటితో విరమిస్తున్నాను.

**డిప్యూటీ స్పీకర్ :** రేపు ఉదయం 9-00 గంటలకు మళ్ళీ సమావేశమవుదాము.

***The House then adjourned.***